


సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
శనివారం 15-11-2025 పేజీలు: 24




3 లో

# ఏంటి స్వామీ.. మీ అరాచకాలు?




➪ అడుగడుగునా అధికార దుర్వినియోగం ➪ అడ్డగోలుగా సెటిల్మెంట్లు ➪ అక్రమ దందాతో కూడబెడుతున్న ఆస్తులు ➪ మాట వినని వారిపై బెదిరింపులు ➪ తప్పుడు కేసులు ➪ జనసేన పార్టీకి చెడ్డ పేరు తీసుకు వస్తున్న ఎమ్మెల్యే..! ➪ డిప్యూటీ సీఎం వార్నింగ్ ఇచ్చిన పట్టించుకోని వైనం ➪ ఇది ఎలమంచిలి జనసేన ఎమ్మెల్యే తీరు..? ➪ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్యే తీరు పై బాధితుల ఆవేదన

# ఏపీకి మహర్దశ...!








● విశాఖ వేదికగా రెండు రోజుల్లో భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకున్న ప్రభుత్వం ● తొలి రోజు భాగస్వామ్య సదస్సులో రూ. 8.26 లక్షల కోట్ల పెట్టుబడులు ● సీఎం సమక్షంలో 41 ఎంఓయూల ద్వారా రూ. 3.50 లక్షల కోట్ల పెట్టుబడులు రాక

2వ పేజీలో



## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు ఆత్మీయ వీడ్కోలు



**విశాఖసిటీ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖలో సీఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ –2025 కార్యక్రమం కు పాల్గొనేందుకు భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం విశాఖ కు చేరుకున్నారు. విశాఖ అధికారులు ఉపరాష్ట్రపతి కి విమానాశ్రయం లో ఘన స్వాగతం పలికారు. సీఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ – 2025 కార్యక్రమాలలో పాల్గొని విశాఖ లో జరిగిన సదస్సుపై ప్రసంగం చేశారు.

తరువాయి 2లో

## ఏపి అగ్రస్థానం దిశగా..

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



7వ పేజీలో

## వీ ఎం ఆర్డీ ఏ కమిషనర్ గా తేజ్ భరత్ బాధ్యతలు స్వీకరణ

7 లో



# ఏపీ కి మహర్దశ

**జాతీయ,అంతర్జాతీయ సంస్థలతో కీలక ఒప్పందాలు**
**అంచనాలకు మించి ఎంఓయూలు కుదుర్చుకునేందుకు తరలి వచ్చిన పరిశ్రమలు**
**400 ఎంఓయూల ద్వారా రూ. 11,91,972 కోట్ల పెట్టుబడులు,**
**మంత్రుల సమక్షంలో 324 ఒప్పందాలు ద్వారా రూ. 4,76,482 కోట్ల పెట్టుబడులు**

**విశాఖసిటీ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపి అభివృద్ధి కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరువలో ఉన్నారు. అహర్నిశలు తండ్రీ కొడుకులు శ్రమించి ప్రజల అంచనాలను సుసంపన్నం చేస్తున్నారు. చంద్రబాబు గత రెండు రోజులుగా విశాఖ నగరంలో ఉండి పిన్ టూ పిన్ పర్యవేక్షిస్తూ పెట్టుబడుల ఒప్పందాలను చకచకా జరిగిపోతుంది. ఇప్పటివరకు 75 కంపెనీలతో 7,14, 780కోట్ల రూపాయల పెట్టుబడుల ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందాలతో రాష్ట్రంలో 5,42,361 యువతకు ఉద్యోగాలు రానున్నట్లు వెల్లడైంది. తొలి రోజు సదస్సులో మొత్తంగా 40 కంపెనీలతో రూ. 3,49,476 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందాల ద్వారా 4,15,890 ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. గురువారం 35 కంపెనీలతో 3,65,304 కోట్ల పెట్టుబడులు ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందంతో రూ. 1,26,471 ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. విశాఖలో మాల్, రాయలసీమలో లాజిస్టిక్ ప్రొక్యూర్మెంట్ ఎక్స్‌పోర్ట్ కేంద్రం ఏర్పాటుకు అంగీకారం కుదిరింది. ఏపీ–రీ ఇమేజనింగ్ పబ్లిక్ ఫైనాన్సింగ్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సంస్కరణలను అందిపుచ్చుకుంటే అభివృద్ధి–సంక్షేమం జరుగుతుందని బలంగా నమ్ముతానన్నారు. ఆ నమ్మకంతోనే చాలా మంది పేద, మధ్య తరగతి ప్రజలకు లాభం జరిగింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విధానాలు,పాలసీలు రూపొందించుకోవాలి.సంస్కరణ 1999లో విద్యుత్ సంస్కరణల వల్ల ఇప్పుడు విద్యుత్ వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు రావడం లేదని బలంగా చెప్పగలను.విభజన తర్వాత తెలంగాణ కూడా విద్యుత్ సంస్కరణల లాభాలను ఎంజాయ్ చేస్తోంది.ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామని హామీ ఇచ్చాం... వాటిని నెరవేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు.

రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా... మా ఆర్థిక శాఖ అధికారులు ఇబ్బందులు పడుతున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలనే దిశగానే ఆలోచనలు చేస్తున్నాం.. చాలా వరకు అమలు చేశాం. కేంద్రం ఇస్తున్న సహకారంతో ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఆక్సిజన్ అందినట్టు అయింది. కేంద్రం నుంచి సాయం అందుతోన్నా... ఇంకా కొన్ని ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు.గత ఐదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతింది. ఏపీ ఇమేజ్ అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతింది. విభజన వల్ల అగ్రికల్చర్, ఎలైడ్ సెక్టార్ ఏపీకి వచ్చింది... సర్వీస్ సెక్టార్ తెలంగాణకు వెళ్లింది.దీంతో రాష్ట్రానికి వచ్చే ఆదాయం చాలా వరకు తగ్గిపోతోంది.అయినా ఈ సవాల్ తీసుకోవడానికి సిద్దంగా ఉన్నాం. రాష్ట్రంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం.సంక్షోభం నుంచి అవకాశాలు వెతుక్కుంటున్నాం. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేలా ప్రయత్నిస్తున్నాం.ప్రతికూల పరిస్థితుల్లోనూ 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టగలిగాం. ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక వేత్తలు నష్టపోయే పరిస్థితులు రాకూడదనే భావనతో పని చేస్తున్నాం.పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతా తెరుస్తున్నాం.సావనీర్ గ్యారెంటీ ఇఇస్తున్నట్లు తెలిపారు.

## వివిధ సంస్థలతో ఒప్పందాలు:

రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు సంబంధించి లులూ ఇంటర్నేషనల్ గ్రూప్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లులూ గ్రూప్ చైర్మన్, ఎండీ యుసుఫ్ అలీ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ సంస్థ ప్రతినిధులు అంగీకార పత్రాలు మార్చుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ గత పాలకులు నిలిపేసిన ఈ ప్రాజెక్టును ఎట్టకేలకు రాష్ట్రానికి తిరిగి తీసుకువచ్చామని అన్నారు. గూగుల్, ఆర్సెల్లార్ వంటి సంస్థలు విశాఖ రావడం లులూ సంస్థకు సానుకూల అంశమని సీఎం చెప్పారు. మూడేళ్లలోగా మాల్ నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లులూ మాల్ కేవలం షాపింగ్ మాల్ మాత్రమే కాదని, విశాఖ పర్యాటకానికి దోహదపడుతుందని చెప్పారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా 300కి పైగా మాల్స్ నిర్వహిస్తున్న లులూ సంస్థ ఇందుకు అవసరమ్యే వ్యవసాయ ఉత్పత్తులను రాష్ట్రంలోని రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా లులూ చైర్మన్‌ను కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోనూ లులూ సంస్థ ఒప్పందాలు చేసింది. మామిడి, జామ పల్ప్‌తో పాటు మసాలా దినుసులు రాష్ట్రం నుంచి సేకరించి ఎగుమతి చేస్తామని లులూ సంస్థ వెల్లడించింది. వచ్చే జనవరి నుంచి ఏపీ నుంచి ఎగుమతులు ప్రారంభిస్తామని స్పష్టం చేసింది. త్వరలోనే లాజిస్టిక్ ప్రొక్యూర్మెంట్ ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయనున్నట్టు లులూ గ్రూప్ చైర్మన్, ఎండీ యుసుఫ్ అలీ ప్రకటించారు. విశాఖ నగరంలో లులూ సంస్థ 13.83 ఎకరాలు, 13.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.1,066 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ వరల్డ్ క్లాస్ మాల్‌తో 5 వేల మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. ప్రస్తుతం విశాఖ లో నిర్మించనున్న మాల్ భారత్ లో 9వ దని రాష్ట్రంలో మొట్టమొదటిదని లులూ సంస్థ వెల్లడించింది.ఆర్సెల్లార్ మిట్టల్ వంటి భారీ ప్రాజెక్టు అనకాపల్లికి వస్తోంది.భారీ పెట్టుబడులు తేనుంది.గూగుల్ డేటా సెంటర్ వస్తోంది... 15 బిలియన్ల డాలర్ల పెట్టుబడి ఆ సంస్థ నుంచి రాబోతోంది.

## సీఐఐ సదస్సులో రిలయెన్స్ ప్రతినిధులతో సిఎం భేటీ:

రిలయెన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావులతో సీఎం చంద్రబాబు సమావేశమైయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. అనంతరం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ సంస్థ అంగీకారం తెలిపింది.

ఎ ఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటేడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని రిలయెన్స్ ప్రకటించింది. 1 గిగా వాట్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థముందుకు వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన జీపియులు, టిపీయులు, ఎ ఐ ప్రాసెసర్‌లను హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నది. నమ్మకం ఉంచి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టినందుకు సీఎం ముఖేష్ అంబానీకి ధన్యవాదాలు తెలిపారు.కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి ముందుకు రిలయన్స్ వచ్చింది. రిలయెన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలకు అవకాశాలు.

# సింహాచల దేవస్థానం మాజీ ధర్మకర్త డా. పి.వి.జి. రాజుకు నివాళి

**● రాచరికంలో పుట్టి సామ్యవాదాన్ని అనుసరించిన మహాదాత**

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

సింహాచలం దేవస్థానం, మాజీ అనువంశిక ధర్మకర్త, డాక్టర్ పూసపాటి విజయరామ గజపతి రాజు పి.వి.జి. రాజు 30వ వర్ధంతి సందర్భంగా గోశాల ఆవరణలో శుక్రవారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు,దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, డాక్టర్ పి.వి.జి. రాజు చిత్రపటం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఏఈఓ తిరుమలేశ్వరరావు మాట్లాడుతూ, రాజు వంశంలో జన్మించినప్పటికీ, డాక్టర్ పి.వి.జి. రాజు సామాన్య ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా విద్యారంగం కోసం పాటుపడ్డారని తెలిపారు. ఆయన సామ్యవాదాన్ని అనుసరించిన మహాదాత, విద్యా ప్రదాత అని కొనియాడారు. సింహాచల దేవస్థానం పూర్వ వైభవానికి, ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు, ఆయనకున్న అచంచలమైన భక్తిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు(హరి), పర్యవేక్షణ అధికారులు సునీలు, జి.వి.ఎస్.కె. ప్రసాద్, గోశాల, సీనియర్ సహాయకులు వాసు, మాజీ బోర్డు మెంబర్ నరసింహ నాయుడు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు ఆత్మీయ వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మధ్యాహ్నం 12–30 గంటలకు తిరుగు పయనంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఉప రాష్ట్రపతికి విశాఖ విమానాశ్రయం లో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి, హోంమంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు ఎం శ్రీ భరత్, శాసనసభ్యులు విష్ణు కుమార్ రాజు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఇతర అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలిక్షారు.దీనితో ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ కి బయలుదేరి వెళ్లారు.

# ఘనంగా నరెడ్కో ప్రోపర్టీ ఫెస్ట్ 2025 ప్రారంభం



**విశాఖపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నగరంలోని నరెడ్కో ప్రోపర్టీ ఫెస్ట్ 2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. బీచ్ రోడ్ లోని గాదిరాజు పేలస్ లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసన సభస్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీభరత్, ఎమ్మెల్యేలు రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, గౌతు శిరీష, ఎమ్మెల్సీ చిరంజీవి, వి.యం.ఆర్.డి.ఏ. చైర్మన్ ప్రణవ్ గేపాల్, జి.సి.సి. చైర్మన్ కిలాడి శ్రవణ్ కుమార్, వి.యం.ఆర్.డి.ఏ. మెట్రోపాలిటన్ కమీషనర్ తేజ్ భరత్ నరెడ్కో జాతీయ అధ్యక్షులు హరిబాబు, నరెడ్కో రాష్ట్ర అధ్యక్షులు గద్దే చక్రధర్, నరెడ్కో ఉత్తరాంధ్ర అధ్యక్షులు రమేష్ బాబు, నరెడ్కో విశాఖ అధ్యక్షులు రాజశేఖర్, నరెడ్కో ప్రతినిధులు సుబ్బారావు, వెంకన్నచౌదరి పాల్గొని ప్రసంగించారు.నరెడ్కో జాతీయ అధ్యక్షులు హరిబాబు మాట్లాడుతూ నరెడ్కో ఇటువంటి ప్రోపర్టీ షోలు ఇప్పటి వరకు ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్రలలో నిర్వహిస్తున్నామని భవిష్యత్లో దేశమంతా నిర్వహించే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని వచ్చిన కంపెనీలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. మళ్లీ రాష్ట్రంలో కొత్త పెట్టుబడులు రాకకు మూల కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ కారణమన్నారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ చంద్రబాబు కృషితో అనేకమంది పారిశ్రామిక వేత్తలు ముందుకొచ్చి పెట్టుబడులు పెడుతున్నారని ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖలో వాణిజ్య సముదాయాలు, ఆఫీసు బిల్డింగులు, హెూటళ్ళు రావలసిన అవసరం ఉందని, అందుకు బిల్డర్లు ముందుకు రావాలని వస్తే తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రారంభోపన్యాసం చేసిన చక్రధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎన్నో జి.ఓ.లు రియల్ ఎస్టేట్ అభివృద్ధికి తీసుకురాగలిగామని, విశాఖ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఫలితంగా ఇప్పటి వరకు దాదాపు 5 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేశ్ కృషితో విశాఖ నగరం మరియు ఉత్తరాంధ్రకు మహర్దశ రానుందని వివరించారు. ఎమ్మెల్యే రామకృష్ణబాబు మాట్లాడుతూ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తూర్పుగోదావరి జిల్లాలతో కేపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అధారిటీ గా ప్రకటించారని అందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు..వి.యం.ఆర్.డి.ఏ. చైర్మన్ ప్రణవ్ గోపాల్, జి.సి.సి. చైర్మన్ కిలాడి శ్రవణ్ కుమార్, వి.యం.ఆర్.డి.ఏ. మెట్రోపాలిటన్ కమీషనర్ తేజ్ భరత్ తదితరులు మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతూ, పెట్టుబడులు ఆకర్షిస్తున్న విశాఖలో స్థిరాస్తుల కొనుగోలుకు ఇదే మంచి తరుణమని ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు.

# ఏంటి స్వామి మీ అరాచకాలు..?

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)



ఆ ఎమ్మెల్యే పేరు చెబితేనే నియోజకవర్గంలో చాలామంది హడలిపోతున్నారట. అలాగని ఆయనేమన్నా అసాంఘిక శక్తుల్ని ఉక్కుపాదంతో అణిచివేస్తున్నారా.. అవినీతిపరుల భరతం పడుతున్నారా అంటే అబ్బే.. అలాంటిదేం లేదు. అసలు ఎమ్మెల్యే తీరే తేడాగా ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయట లోకల్‌గా. టీడీపీ, బీజేపీతో పొత్తు ఉన్నా అది రాజకీయం వరకేగానీ మిగతా వ్యవహారాల్లో మన రూటే సపరేటు అంటున్నారట ఈ జనసేన శాసనసభ్యుడు. ప్రతి పనికి పర్సంటేజ్ కామన్ అయిపోయిందన్నది లోకల్ టాక్. ఎమ్మెల్యే భారీగా బలవంతపు విరాళాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇక నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పని కాంట్రాక్ట్ దక్కాలన్నా ముందు డీల్ కుదుర్చుకోవాల్సిందేనట. స్థానిక టీడీపీ, బీజేపీ నాయకులు శంకుస్థాపన రోజు శిలాఫలకాల దగ్గర ఫోటోలకు ఫోజులివ్వడానికి పరిమితమైతే. ఆ తర్వాతి వ్యవహారాలు మొత్తాన్ని ఎమ్మెల్యే చక్కబెడుతున్నట్టు స్థానికులు చెప్పుకుంటున్నారు. ఆ ఎమ్మెల్యే మరెవరో కాదు ఎలమంచిలి నియోజకవర్గంలో అధికార జనసేన పార్టీకి చెందిన శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్.?



## పార్టీ అధినేత ఆశించిందొకటి..?

ఈ ఎమ్మెల్యే చేస్తున్నదొకటి అన్నట్టుగా తయారైందట పరిస్థితి. ఇక్కడి నుంచి తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఈ జనసేన నేతమళ్ళీ అవకాశం వస్తుందో లేదో భవిష్యత్తు సంగతి మనకెందుకు, దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుందామన్నట్టు ఆత్రంగా వ్యవహరిస్తున్నారట. గీత దాటుతూ ఇప్పుడు కాకుంటే ఇంకెపుడు అన్నట్టుగా చేస్తున్న పనులు చూసి జనసేన నేతలే అవాక్కవుతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఏ కాంట్రాక్ట్ దక్కించుకోవాలన్నా, మద్యం వ్యాపారం చేయాలన్నా షాడోలుగా మారిన ఎమ్మెల్యేల అనుచరగణానికి భారీగా ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. ఇందులో ఎమ్మెల్యే ప్రధాన అనుచరుగణం రంగంలోకి దిగి మంచా చెడా అన్నదాంతో సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## పని ఏదైనా సరే..?

ఫిక్స్ చేసిన పర్సంటేజ్ ముట్టజెపితే చాలు.. పూర్తి స్థాయిలో సహకరిస్తారట. ఇది ఓపెన్ టాక్ అంటున్నారు. ఈ ఎమ్మెల్యే తో సహా ఆయన సోదరుడు సహా మరికొంత మంది నేతలు ప్రతి పనికీ ఓ రేటు ఫిక్స్ చేస్తున్నారన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఇటీవల సివిల్ తగాదాల్లో సైతం ఎమ్మెల్యే మనుషులు తలదూర్చి సెటిల్మెంట్స్ చేయడం వివాదాస్పదమవుతున్నట్టు చెబుతున్నారు. నియోజకవర్గంలో ఏ వ్యాపారం మొదలుపెట్టాలన్నా ముందు ఎమ్మెల్యే సోదరుడిని లేకపోతే ఆయన అనుచరవర్గాన్ని కలిస్తేనే పనవుతుందని, వాళ్ళకు సమర్పించుకోకుంటే ఏ పనీ చేయలేరన్న ప్రచారం జోరుగా ఉంది. ఈ జనసేన ఎమ్మెల్యే ఆగడాలపై మిత్రపక్షం టీడీపీ నాయకులే ఫిర్యాదు చేసేవరకు వెళ్ళిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నది లోకల్ వాయిస్. ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు, తమ సామాజికవర్గానికి చెందిన వారితో సెటిల్మెంట్స్‌లాంటి ఆరోపణలు పెరుగుతున్నాయి. తొలిసారి ఎమ్మెల్యే అయిన అతని సలహాదారులు, సెటిల్మెంట్ చేసే బ్యాచ్‌తో పెద్ద కోటరీనే ఏర్పాటు చేసుకున్నారని జనసేన నేతలే గుసగుసలాడుకుంటున్నారట. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన చుట్టూ చేరిన ఆయన సొంత సామాజికవర్గ నేతలు పోలీసులు, ఇతర అధికార యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకుని అక్రమ దందాలు నిర్వహిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అటు జనసేన పార్టీకి గానీ ఇటు కూటమి ప్రభుత్వానికి గాని డ్యామేజ్ జరిగిపోతున్నా నాయకులు సీరియస్ యాక్షన్ తీసుకోకపోవడానికి కారణాలు అనేకం ఉన్నట్టు తెలుస్తోంది. తాము పట్టుకోల్పోతే ఆ స్థానంలో టిడిపి నేతలు ఎక్కడ అజమాయిషీ చెలాయిస్తారోనన్న భయం ఉందని, అందుకే ఏదైతేనేం నడిచేదేదో నడవనీ మనది మనకి వస్తోంది కదా అనుకుంటున్నట్టు సమాచారం. కానీ ఆ ఉదాసీనతవల్ల పార్టీకి చెడ్డపేరు వస్తున్నట్టు ఫీలవుతోంది కేడర్. ఈ డ్యామేజ్ కంట్రోల్‌కి హైకమాండ్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి మరి. అయితే ఇటీవల ఒక తగాదా విషయంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్ సెటిల్మెంట్ చేయడానికి సుమారు 20 కోట్లు లంచం అరిగినట్లు ప్రచారం జరుగుతుంది. అతి ఇరు వర్గాల రాజకీయ రావడంతో ఆ వ్యవహారం సద్దుమణిగింది. విషయం తమ దగ్గర తీసుకువచ్చి ఇప్పుడు మీరు మీరు కూర్చుని రాజీ పడితే తనకు ఇవ్వాల్సిన అమౌంట్ ఎవరిస్తారు అంటూ సదరు ఎమ్మెల్యే ఆగ్రహించినట్లు సమాచారం. తనకు ఇస్తానన్న నగదును ఇవ్వాల్సిందేనని మొండి పట్టు పట్టడం జరిగింది. దానికి ఆ ఇరు వర్గాలు కాదనడంతో ఎమ్మెల్యే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. పోలీసుల కేసులు పెట్టించారు. రెవెన్యూ సిబ్బందితో వేధింపులకు గురి చేశారు. ఎమ్మెల్యే వేధింపులు తాళలేక చివరి ఆ ఇరు వర్గాలు జనసేన పార్టీ అధినేత అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆశ్రయించి తమ గోడు వినిపించుకున్నారు. వారు చెప్పింది అంతా విన్న పవన్ కళ్యాణ్ ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ తీరుపై మండిపడ్డారు. ఇటువంటి వ్యవహారాలలో తలదూర్చి అటు పార్టీకి ఇటు కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దు అంటూ హెచ్చరించడం కూడా జరిగింది. స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినప్పటికి కూడా ఆ ఎమ్మెల్యే తీరులో ఎటువంటి మార్పు రాలేదని స్థానికులు చెబుతున్నారు.

అధికార పార్టీ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అండదండలతో ఎం జగన్నాథపురం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కరెడ్ల ప్రకాష్ ఆధ్వర్యంలో పట్టపగలే అటవీ శాఖకు చెందిన చెట్లను నరికి కొండను ఛిద్రం చేసి జెసిబి లతో కొండను తవ్వి ఎన్నో సంవత్సరాలుగా కొండపై ఉన్న చెట్లను అక్రమంగా నరికివేసి గ్రావెల్ అక్రమ రవాణాకు అనుకూలంగా రహదారి నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక రెవెన్యూ అధికారులకు మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చిన వారు మామూళ్ల మత్తులో చూసి చూడనట్లుగా అధికార పార్టీ నాయకులకు సంపూర్ణ అండదండలు అందజేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సాక్షి మీడియా వారు స్థానిక తహసీల్దార్ ను వివరణ అడగగా చాలా నిర్లక్ష్యంగా గ్రామస్తులు ఏకస్తులై రహదారి నిర్మిస్తున్నారని తెలియజేశారు. అనుమతులు ఏమైనా ఇచ్చారా అని అడగ్గా సమాధానం దాటవేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎం జగన్నాథపురం గ్రామంలో పర్యావరణాన్ని, కాపాడి అక్రమ గ్రావెల్ రవాణా చేస్తున్న మాఫియాకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. మీడియాకు సమాచారం తెలియడంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి విధి నిర్వహణలో భాగంగా ఫోటోలు,వీడియోలు తీసుకుని వచ్చేసిన మీడియా వాళ్లకు ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. అలాగే అచ్యుతాపురం మండలంలో మదుతురు గ్రామంలో బోడికొండ అనే కొండపై దేవాలయం కలదు దేవాలయం కిందన ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల, రైతు భరోసా కేంద్రం ఆరోగ్య సేవా కేంద్రం వంటి అనేక ప్రభుత్వ కార్యాలయాల మధ్యలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావల్ తవ్వి మదుతూరు నుండి సెజ్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రైవేటు పరిశ్రమకు, అక్రమ లేఔట్లకు రోడ్డు పక్కన గల విలువైన చెట్లను జెసిబి లతో పడగొట్టి నరికివేసి అక్రమంగా 40 అడుగుల అనధికారిక రహదారిని ఏర్పాటుచేసిన మదుతూరు గ్రామానికి చెందిన జనసేన వీర మహిళ, జనసైనికులు ప్రైవేటు పరిశ్రమకు, అక్రమ లేఅవుట్లకు రహదారి వేసేందుకు పరిశ్రమ, అక్రమాలు లేఅవుట్ల యాజమాన్యంతో కుమ్మక్కై వారి వద్ద నుండి బేరం కుదుర్చుకొని అక్రమ రహదారిని సుమారు రెండు కిలోమీటర్లు నిర్మించారని అచ్చుతాపురం మండలం సిపిఎం పార్టీ కన్వీనర్ రొంగలి రాము తెలిపారు. అంతేకాకుండా ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ అండదండలతో నియోజకవర్గం అంతా గ్రావెల్, మట్టి, ఇసుక వంటి సహజ వనరులు దోపిడీ చేస్తున్నారన్నారు. ఎలమంచిలి నియోజకవర్గాన్ని జనసేన ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ నుండి రక్షించి ప్రభుత్వానికి చెందిన సహజ వనరులు, కొండలు, చెట్లు, తీర ప్రాంతం వంటి సహజ వనరులని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# "బాలల దినోత్సవ వేడుకలు"




(విశాఖ కల్చరల్ - మేజర్ న్యూస్)

విశాఖ పట్టణం లో నేడు , రేపు జరుపుకుంటున్న సి.ఐ.ఐ సమ్మిట్ హడావిడి వున్నప్పటికి ప్రభుత్వ నిర్వహణలో విశాఖపట్నం విఎంఆర్డిఏ బాలల ప్రాంగణ ఏరియాలో ఈరోజు ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటలకు వరకు బాలల దినోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మెర్లిన్ అవార్డు గ్రహీత, భారత ప్రఖ్యాత మెజీషియన్, విశాఖ వాసి, 35 సంవత్సరాల అనుభవం ఉన్న శ్రీ బి.ఎస్. రెడ్డి గారు తన అద్భుతమైన మ్యాజిక్ ప్రదర్శనతో పిల్లలందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ శ్రీ అన్వేష్ వర్మ గారు కూడా పాల్గొన్నారు. భారతీయ న్యాయ సేవా ఫౌండేషన్ వారి సహకారంతో విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజినల్ డెవలప్మెంట్ అథారిటీ వారు ఈ కార్యక్రమ నిర్వహణ భాగంగా చిల్డ్రన్ ఎరీనా ఆడిటోరియం లో వందలాది పిల్లలతో పాటు ఆహుతులకు స్నాక్ అందించారు, వివిధ పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు, సర్టిఫికేటులు అందించి ప్రోత్సాహించారు. ఈరోజే వి.యం.ఆర్డీ.ఏ చైర్మన్ గా చేరిన శ్రీ సి.యన్. తేజ్ భరత్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన కావించారు. దేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజున జరుపుకుంటున్న బాలల దినోత్సవ వేడుకలతో తన హాజరు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈరోజు విశిష్టతను పిల్లలందరూ తెలుసుకొని నడుచుకోవాలని, పెద్దల ఎడ ల వినయ విధేయత లను నేర్చుకోవాలని, పిల్లలందరినీ కోరారు. చక్కని విజ్ఞానాన్ని పొంది పెద్దలను గౌరవించి విద్యాబుద్ధులు పొంది అభివృద్ధి చెందాలని చెప్పారు. బి.ఎస్. రెడ్డి గారి మ్యాజిక్ ఇంట్రాక్టివ్ షో తో బాటు స్కూల్ విద్యార్ధులకు డ్రగ్ అవేర్నెస్ ప్రాముఖ్యత గురించి కూడా వివరించారు.

# 7వవార్డ్ టీడీపీ అధ్యక్షులు
# కానూరి అచ్చుత్ రావు ప్రమాణ స్వీకారం

### శుభాకాంక్షలు తెలిపిన వాణిజ్య విభాగ కార్యదర్శి పిళ్ళా వెంకటరావు



మధురవాడ, నవంబర్ 14, మేజర్‌న్యూస్: టీడీపీ విశాఖ జిల్లా వార్డుల అధ్యక్షులను ఇటీవల ప్రకటించారు. వార్డు అధ్యక్షులు గా నియామకం అయ్యిన వారు సింహాచలం వద్ద కే కన్వెన్షన్ హాల్ లో గురువారం ప్రమాణ స్వీకారం చేసారు. అందులో భాగంగా మధురవాడ 7వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు గా కానూరి అచ్చుతరావు నియామకం అయ్యారు. 7వ వార్డ్ అధ్యక్షులుగా కానూరి అచ్చుతరావు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఘనంగా ప్రమాణం స్వీకారం చేసారు. వార్డ్ అధ్యక్షులు గా నియామకం అయ్యి వార్డ్ టీడీపీ బలోపేతానికి భాద్యతలు తీసుకున్న అచ్చుతరావుని రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి 7వార్డ్ టీడీపీ సీనియర్ నాయకులు పిళ్ళా వెంకటరావు ఆధ్వర్యంలో 7వవార్డ్ మహిళా అధ్యక్షురాలు నోడగల భవాని, మహిళా కార్యకర్త సిరిపురపు సంతోషి దుష్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసారు.

# పద్మనాభస్వామి దీపోత్సవం కు
# గంటాకు అధికారిక ఆహ్వానం



పద్మనాభం, నవంబర్ 14, మేజర్‌న్యూస్: విశాఖ జిల్లా పద్మనాభంలో కొలువైన అనంత పద్మనాభస్వామి దీపోత్సవానికి హాజరు కావాలని కోరుతూ కార్యనిర్వాహణాధికారి రాజు భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కు శుక్రవారం ఆహ్వాన పత్రికను ఆయన నివాసంలో అందజేశారు. ఈనెల 19 వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు దీపోత్సవం ప్రారంభమవుతుందని తెలిపారు. గతం కంటే ఎక్కువ మంది ఈసారి దీపోత్సవానికి వచ్చే అవకాశమున్న నేపథ్యంలో దేవస్థానంలో జరుగుతున్న ఏర్పాట్ల గురించి గంటా ఆరా తీశారు. భక్తుల తాకిడి ఏడాది ఎక్కువ వుండడం తో ముందస్తు పోలీసు బందోబస్తు పై నగర పోలీసు కమిషనర్ కు తెలియజేసారు. దీనితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పోలీసులు చేయనున్నారు.




## ఘనంగా జాతీయ బాలల దినోత్సవం



**నెల్లిమర్ల, నవంబరు 14, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల శ్రీ ఆదిత్య పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు బూర్లె శ్రీధర్, జిల్లా సతీమణి సేవా భారతి డైరెక్టర్ శైలజ కుమారి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యతని వెలికి తీయాలని చెప్పారు. విద్యార్థులు యోగా మెడిటేషన్ విధిగా చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు రామాయణం, భగవద్గీత గురించి తెలుసుకోవాలని చెప్పారు. విద్యార్థులను భావి పౌరులుగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. స్వదేశీ వస్తువులను వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

## కోనూరులో అగ్నిప్రమాదం

### నాలుగు పూరిళ్లు దగ్ధం.... లక్షల్లో ఆస్తినష్టం



**చీపురుపల్లి నవంబర్ 14 మేజర్ న్యూస్ :** గరివిడి మండలం కోనూరు గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.ఐదు లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. నంబూరి గోపి ఇంట్లో ఉన్న రూ.లక్ష నగదు తోపాటు వంటపాత్రలు, వస్త్రాలు, ధాన్యం, గృహోపకరణాలు కాలిపోయాయని బాధితుడు బోరుమన్నాడు. రెడ్డి సాంబ, కొక్కెర మహాలక్ష్మి, నంబూరి గోపి, మహంతి లక్ష్మీ ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. సమాచారం తెలుసుకున్న చీపురుపల్లి అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఇంటి ఆవరణలో వెలిగించిన కార్తీక దీపం ఒత్తు పక్షి గూడు వైపు తీసుకెళ్లడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించి ప్రమాదానికి దారితీసినట్లు స్థానికులు తెలిపారు. మంటలు చెలరేగిన సమయంలో నివాసితులు బయటపడినప్పటికీ, విలువైన వస్తువులు రక్షించుకునే అవకాశం లేకుండా పోయింది. ప్రమాదాన్ని చూసి గ్రామ ప్రజలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు సహాయం చేశారు. కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు, మాజీ సర్పంచ్ వెంపడాపు రమణమూర్తి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. అనంతరం గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు, ఆర్ఐ కె అచ్చుతరావు నష్టం అంచనా వేసి, ప్రభుత్వ తరపున సహాయ చర్యలు త్వరితగతిన చేపడతామని తెలిపారు.

**బాధితులకు అండగా రెడ్ క్రాస్ :** ప్రమాద ఘటనలో రెడ్ క్రాస్ ప్రతినిధి బల్ల వెంకట గోవింద రాజులు బాధితులకు వంట సామగ్రి, దుప్పట్లు, అవసర మైన వస్త్రాలు అందజేశారు. గ్రామస్థులు బాధిత కుటుం బాల పునరావాసానికి సహకారం అందిస్తున్నారు.



## కొట్యాడలో ఘనంగా చిల్డ్రన్స్ డే ఉత్సవాలు



**లక్క వరపు కోట, నవంబర్ (మేజర్ న్యూస్) :** మండలం లోని కొట్యాడ వున్నత పాఠశాల లో ఎచ్ ఏం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో స్వతంత్ర భారత దేశం మొదటి ప్రధాన మంత్రి చాచా నెహ్రూ పుట్టిన రోజు సంద ర్భంగా నిర్వహించే చిల్డ్రన్స్ డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఎచ్ ఏం ఇతర ఉపాధ్యాయులు నివాళులు అర్పించి నెహ్రూ యొక్క గొప్ప దానాన్ని తెలిపారు అలాగే నెహ్రూ కీ పిల్లలు అంటే ఎంత ఇష్టమో వివరించారు అందుకే ఈ రోజు చిల్డ్రన్స్ డే జరుపుకుంటారు అని ఎచ్ ఏం తెలిపారు బాగా చదువు కొని వున్నత పదవులు చేపట్టాలని సూచించారు 2026 మార్చిలో జరిగే పరీక్షలలో మంచి రిజల్ట్స్ తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో మళ్లీ "రియల్" భూమ్




- భోగాపురంలో ఊపందుకుంటున్న రియల్ ఎస్టేట్
- భోగాపురం ఎయిర్ పోర్టు, టూరిజం, హెూటల్స్ తో కొత్త కళ
- డేటా సెంటర్లు, ఐటీ సంస్థలు, ఎనర్జీ కంపెనీల స్థల సేకరణ





**భోగాపురం, నవంబర్ 14: మేజర్ న్యూస్ :** గత కొద్దిరోజులుగా పడకేసిన రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం ఎట్టకేలకు కదలిక వచ్చింది. సుదీర్ఘకాలంలో నీరసించిన రియల్టీ రంగం ఇప్పుడు కాస్త ఊపందుకొంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రఖ్యాత సంస్థలు రూ.లక్షల రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో వచ్చేందుకు ఆసక్తి కనబరుస్తుండటంతో రియల్టర్లు నోట్ల కట్టలను సర్దుతున్నారు. ప్రపంచ మేటి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ నోట వైజాగ్ బ్యూటిఫుల్ కోస్టల్ టౌన్ అనే మాట వచ్చిన దగ్గర నుంచి దేశ, విదేశాల నుంచి ఇన్వెస్టర్ల చూపు ఇటువైపుగా మల్లడంతో రియల్టీ రంగం మళ్లీ కళకళలాడేందుకు ముస్తాబవుతోంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కనస్ట్రక్షన్ మెటీరియల్ పై జిఎస్టీని 18 శాతానికి తగ్గించడంతో నిర్మాణ వ్యయం కూడా బాగా తగ్గడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కూడా పెట్టుబడి ప్రాతిపదికనే కాకుండా నివాసయోగ్య ఇల్లు నిర్మించుకోవాలనే ఆలోచనతో ఇటీవల చర్చలు కూడా బహిరంగంగా జరుగుతున్నాయి. ఇలా వరుసగా పరిణామాలన్నీ కలసి వస్తుండటంతో ఇటు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మొదలుకుని విశాఖ, విజయనగరం జిల్లా మీదుగా, శ్రీకాకుళం జిల్లా వరకు రియల్ ఎస్టేట్ మూడు పువ్వులు ఆరు కాయలుగా మారనుందనే నిపుణులు చెబుతున్నారు. దీంతో రియల్ భూమ్ ధరలు కూడా పెరుగుతుండటం, రాబోయే రోజుల్లో ఏ స్థాయికి చేరుతా యోనన్న అనుమానంతో ఇప్పుడే చక్కబెట్టుకోవాలనే ఆలోచన కూడా చాలమందిలో మొదలవుతోందని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యాఖ్యానించారు. అంటే కదలిక కాస్త పరుగులు తీయడం ఖాయమనే వాదన వినిపిస్తోంది.

**ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ :** భోగాపురం ఎయిర్ పోర్టు, ఏరో సిటీ, మెట్రో రైలు, ఫ్లైఓవర్లు, కోస్టల్ హైవే, కేబుల్ బ్రిడ్జి,

టూరిజం ప్రాజెక్టులు

వస్తున్న డేటా సెంటర్లు ఇవే:

గూగుల్, రైడెన్, మెటా, సిఫీ, టీసీఎస్, అదాని

ఐటీ డవలప్మెంట్ సెంటర్స్:

టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, ఇన్ఫోసిస్

## పడకేసిన స్వచ్ఛ సంకల్ప యంత్రాలు



**తెర్లాం నవంబరు 14, మేజర్ న్యూస్ :** గత వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు స్వచ్ఛతగా పరిశుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన స్వచ్ఛ సంకల్పం పారిశుద్ధ్య నివారణ తొట్టెలు పడకేసిన వైనిమిది. ఇక వివరాలకు వెళితే మండలంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛ సంకల్పంగా పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేసి తొక్కుడు రిక్షాలు ఆటో రిక్షాలు ఏర్పాటు చేసి పల్లెలు పరిశుభ్రంగా ఉండాలని ఎంతో ఆశతో ఏర్పాటు చేసిన ఆటో తొట్టెలు చిన నందబలగలో మూలకు చేరాయి.

పారిశుద్ధ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం మరమ్మత్తులు గురైన వాహనాలను మరమ్మతులు చేయించ క పోవడం వలన ఎక్కడ చెత్త అక్కడే పేరుకు ఉంటున్నాయని పలు గ్రామాల్లో ప్రజలు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం గ్రామాల్లో సీజనల్ వ్యాధులు సంభవించే క్రమంలో పారిశుద్ధ కార్మికులు పనిచేయకపోవడం వల్ల గ్రామాల్లో చెత్తాచెదరుల పేరుకుపోయి జ్వరాల బారిన పడుతున్నారని పలు గ్రామాల్లో ప్రజలు ఆరోపణలు కూడా లేకపోలేదు. మరి ఇ ప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి మూలకు చేరిన స్వచ్ఛ యంత్రాలు మరమ్మతులు చేయించి యధాతథంగా కొనసాగించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలి



**రామభద్రపురం, నవం బరు 14 (మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయతీ లలో సమస్యల పరిష్కారానికి అధికా రులు చిత్తశుద్ధితో పని చేయాలని మండల స్పెషలా ఫీసర్ వి.ప్రసాంత్ కుమార్ సూచించారు. మండల పరిధిలోని కొండ కెంగువ, తారాపురం సచివాలయాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యలు వెంటవెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైనవారందరికి అందే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం కొండకెంగువ పాఠశాలలో ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పిల్లలకు వేడి ఆహారం అం దివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, హెచ్ఎటి గిరిధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొర్లాం బూత్ లెవెల్ ప్రెసిడెంట్‌గా "బొండా"



**మెరకముడిదాం నవంబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలో కొర్లాం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. బూత్ లెవెల్ కమిటీ ప్రెసిడెంట్‌గా కొర్లాం గ్రామానికి చెందిన బోండా సుందర్రావు, వైస్ ప్రెసిడెంట్‌గా బూర్లె శ్రీనివాసరావుని ఎన్నుకున్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్ కమిటీ ఎన్నికలు జరపడం తెలుగు తమ్ముళ్లో జోష్ మొదలైంది. కొర్లాం బూత్ లెవెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శిగా బూర్లె. బుచ్చం నాయుడు ఎన్నికయ్యారు. ఈయన గతంలో కొర్లాం సర్పంచ్‌గా పనిచేసి ఉన్నారు. అదేవిధంగా కార్యదర్శులుగా మన్నెల అప్పన్న, సిరియాల దుర్గాప్రసాద్, పొదిలాపు జనార్దన్ రావు, జనరల్ సెక్రటరీగా ఉత్తరావల్లి ధనుంజయ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గొర్లె తవిటి నాయుడు ఎన్నికయ్యారు. బూత్ లెవెల్ కమిటీలు ఎన్నిక కావడం పట్ల తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, మండల పార్టీ కార్యదర్శి కెంగువ ధనంజయ తదితరులు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కడ?

**- రైతన్నల్ని ముంచేస్తున్న ప్రభుత్వం పై ధర్మాన కృష్ణచైతన్య ఆగ్రహం**



**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడం రైతులకు తీవ్రమైన నష్టాన్ని తెస్తోందని యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ప్రభుత్వంపై మండిపడ్డారు. రెండు వారాల క్రితమే ధాన్యం నూర్పులు పూర్తయ్యినా, ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క కొనుగోలు కేంద్రాన్నీ తెరవకపోవడం సిగ్గుచేటు చర్యగా ఆయన పేర్కొన్నారు. శుక్రవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మొంథా తుఫాన్ తో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని రైతు ఇంట్లో పెట్టుకోలేక రోడ్లపై టార్పాలిన్లతో దాచుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, పౌర సరఫరాల శాఖ మంత్రి గత నెలలో జిల్లాకి వచ్చి కొనుగోలు కేంద్రాలు తిరిగి తెరవాలని హామీ ఇచ్చారనే మాట నెల రోజులుగా నిలబెట్టుకోకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తున్నదని కృష్ణచైతన్య ఆరోపించారు. జిల్లాలో 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగితాలపైనే ఉండిపోయిందనీ, చేతికి వచ్చిన పంటను కాపాడుకోలేకున్న రైతు, ఎకరాకు రూ.30 వేలు వెచ్చించి పండించిన పంటకు క్వింటాకు రూ.500 నష్టమవడతో ప్రైవేట్ వ్యాపారులవారికి అప్పగించవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాకే చెందినవారైనా రైతుల పట్ల శాఖ చూపిన ప్రయోజనం చాలా దారుణంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయి.., 48 గంటల్లో డబ్బులు ఇస్తున్నారు అనే మంత్రుల ప్రకటనలు ప్రచారానికి మాత్రమే పరిమితమని అభిప్రాయపడ్డారు. సబ్సిడీలు లేకపోవడం, ఎరువుల కొరత, పంట నష్టపరిహారం సమస్యలు, పంటల బీమా చిక్కులు తదితర కారణాలతో ప్రభుత్వం రైతులను దారుణంగా వంచిస్తున్నారని ప్రశ్నించారు. రైతుల కోసం ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రాలు నిర్వీర్యంగా మారిపోయాయని, మిగిలిన పంటలకు మద్దతు ధరను కూడా ఇవ్వడం లేదంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తుఫాన్లతో కొంత పంట పోగొట్టుకుని మిగతా ధాన్యాన్ని అమ్ముకోలేని పరిస్థితిలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలకు ప్రభుత్వం దిక్కు చూపకపోవడం దారుణమని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతు ఉద్యమాలకు దిగుతామని ధర్మాన కృష్ణచైతన్య అన్నారు . ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ చింతు రామారావు,రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న , జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్ , మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు , మండల విప్ వైశ్యరాజు కేశవరాజు, జిల్లా కార్యదర్శిలు కోటిపల్లి శ్రీనివాస్, పాగోటి గోవింద,కనపల అరవింద్ , సర్పంచ్ గొల్లంగి ఆసిరితాత , మండల యూత్ సభ్యులు తోట భార్గవ్, చిట్టి రవి , బాబు , బాన్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరులను కాపాడుకోవడానికి రక్తాన్ని కూడా ధారబోయడానికి సిద్ధమే

**పాతపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ప్రజల జీవనాధారానికి అవసరమైన అనంత కోటి జీవరాశులకు దాహాన్ని తీరుస్తూ ఆక్రమణదారుల కబంధహస్తాల తో ఆక్రమణలకు గురై అన్యాక్రాంతమవుతున్న నీటి వనరులలోని ప్రతి నీటి బిందువుని కూడా కాపాడడం కోసం ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి తమ రక్తాన్ని ధారబోసి రక్షించుకోవడానికి సామాజిక బాధ్యతతో అవిశ్రాంత పోరాటం చేస్తుంది అని ప్రభుత్వాస్తులను నీటి వనరులను ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడాలని పోరాడుతున్న సమాజ సేవకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఉత్తరాంధ్రతో పాటు ఉత్తరాంధ్రలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లాలో కూడా అనేక నదులతో పాటు అనేక వనరులు ఉన్నప్పటికీ కూడా ఈ ప్రాంతము ఇప్పటివరకు కూడా వెనుకబడిన ప్రాంతంగా ఉండిపోవడానికి ఆ వనరులను సరియైన విధముగా వినియోగించకపోవడమే ఒక కారణంగా భావించవచ్చును ఈ ప్రాంతంలో ఎన్నో నదులు ప్రవహిస్తున్నప్పటికీ కూడా ఆ నదుల జలాలను సరియైన విధముగా వినియోగించుకోకపోవడం వలన ఆ జలాలు వృధా అయిపోతున్నవి అని దీనికి సరియైన అవగాహన లేని ప్రజాప్రతినిధులతోపాటు బాధ్యతారాహిత్యం కలిగిన అధికారులు ఒక కారణంగా భావించవచ్చును ఈ ప్రాంతంలో ఎన్నో చెరువులు జలాశయాలు జల వనరులు కూడా ఉన్నందున వాటితో ఆ నదులను అనుసంధానం చేసినట్లుగా అయితే ప్రజల జీవనాధారానికి అవసరమైన నీటితో పాటు వ్యవసాయానికి కూడా నీరు అందడం వలన ఈ ప్రాంతమంతా సస్యశ్యామలము అయి అన్నదాత ఆర్థికముగా అభివృద్ధి చెందేవాడు అని అన్నారు ఈ విధమైన చర్యలు తీసుకోకపోవడం వలన మరియు వాటిపై సరియైన విధముగా అధికారులు పర్యవేక్షణ లేనందున ఈ ప్రాంత అభివృద్ధి నిరోధక శక్తులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి మరియు ప్రజల జీవనాధారానికి అత్యంత అవసరమైన ఈ నీటి వనరులను ఆక్రమించుకొని అక్రమ మార్గాల ద్వారా హక్కులు పొంది వాటిని అన్యాక్రాంతం చేస్తూ ప్రకృతిని పర్యావరణాన్ని మరియు ప్రజల భవిష్యత్తును కూడా విధ్వంసం సృష్టిస్తూ ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజా ప్రతినిధుల ముసుగులో ఉన్న ఈ ప్రాంత అభివృద్ధి నిరోధక శక్తులు పరిస్థితులకు అనుగుణంగా రంగులు మార్చుకునే ఈ రాజకీయ ఊసరవెల్లులు చేస్తున్న ఈ ప్రాంత అభివృద్ధి వ్యతిరేక కార్యక్రమాల వలన ప్రకృతి ప్రసాదించిన ఈ నీటి వనరులు అ న్యాక్రాంతం అవుతున్నందున ఈ ప్రాంతమంతా ఎడారిగా మారిపోయి వ్యవసాయానికి సాగునీరు అందక అన్నదాత ఆర్థికంగా నష్టపోయి వలసలు వెళ్లే పరిస్థితులు వస్తున్నవి మరియు ప్రజలకు మరియు జీవరాశులకు వినియోగానికి నీరు అందక ఆహాకారాలు ఆర్తనాదాలు వినిపించే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ వీటిని కాపాడవలసిన అధికారులు స్వార్థపరులతో కలిసి విక్రయిస్తూ ఉన్నారు అని అది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తూ దీన్ని స్వార్థ ప్రయోజనాల కోసం కుమారులు తమ కన్నతల్లిని నడి బజారులో విక్రయించినట్లుగా భావించవలసి వస్తుంది అని ఇది అత్యంత దౌర్భాగ్యమైన విషయం అని అన్నారు చట్టాలలోని కొన్ని లోపాల వలన అవి పూర్తిస్థాయిలో అమలు కానందున వీరందరూ కూడా సంఘసంస్కర్తలుగా చలామణి అవుతూ ఉన్నప్పటికీ కూడా ఈ సమాజం వీరిని గమనిస్తూనే ఉంది అని అన్నారు రాజకీయాలకు అతీతంగా సామాజిక బాధ్యత కలిగిన పౌరులు మరియు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి లాంటి సంస్థలు ఈ వనరులను కాపాడుకోవడం కోసం పోరాడుతున్నప్పటికీ న్యాయస్థానాలు కూడా ఈ విధ్వంసం పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు మరియు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణమైన విషయమని అన్నారు ప్రస్తుతం ప్రజల ఆలోచనలలో మార్పులు వస్తున్నందున ఈ నీటి వనరులను కాపాడి వాటి పూర్వ వైభవం కోసం ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రజలతో కలిసి ప్రజాక్షేత్రము నుండి అవిశ్రాంత పోరాటం చేస్తుందని బి నారాయణమూర్తి అన్నారు.



## 17న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆమదాలవలస, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరాం సబ్ స్టేషన్ లో ఆర్డిఎస్ఎస్ పనుల్లో భాగంగా నూతన వీసీబీ ఏర్పాటు వలన ఈనెల 17వ తేదీన సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల్లో భాగంగా సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొగరాం, దూసి పేట, కొర్లకోట, జీకే వలస,నిమ్మతొర్లాడ, పాతూరు, కొరపం, హనుమంతుపురం, చీమలవలస, పీర్ సాహెబ్ పేట, కలివరం, తమ్మయ్యపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని చెప్పారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.




## బాల్యంలో బంగారు భవితకు బాట

**- ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు.**



**శ్రీకాకుళం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ప్రతి మనిషి భవిష్యత్తుకు బాల్యంలోనే బాటలు పడతాయని ఇస్కఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాకుళం పట్టణం లోని పి.ఎస్.ఎన్. ఎం. పాఠశాలలో ఇస్కఫ్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి హక్కులు, సంక్షేమం, విద్య సంబంధించిన విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు గాను ప్రతియేటా ఈ బాలల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవదత్త మాట్లాడుతూ మన దేశ మొట్ట మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి నాడు ఈ బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు. బాలలంటే నెహ్రూకు చాలా ఇష్టంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇస్కఫ్ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు, గురువుల సూచనలు పాటించాలన్నారు. ఆసంఘం మరో గౌరవ అధ్యక్షులు ఇందిరాప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులు చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇస్కఫ్ రాష్ట్ర సంఘం సభ్యులు ఎం.వి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. సంఘం జిల్లా సెక్రటరీ నాగభూషణరావు మాట్లాడుతూ పిల్లలు సమతుల ఆహారం తీసుకుని, ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరావు, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

## గిరిజన వికలాంగురాలికి పింఛను పునరుద్ధరించాలి

**: "గిరిజన సంఘ నాయకులు"**



**హిరమండలం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** హిరమండలం లోని భగీరథపురం గ్రామానికి చెందిన గిరిజన మహిళ హరిపురం ఆదిలక్ష్మి 32 సంవత్సరాలు పుట్టుకతో వికలాంగురాలు కావడంతో గత 20 సంవత్సరాలుగా వికలాంగు పింఛెను పొందుతుండగా గత ప్రభుత్వం లబ్ధిదారుని వేలిముద్రలు ఆధారంగా పింఛను సరఫరా చేస్తుండడంతో ఆదిలక్ష్మి నడవలేని స్థితిలో ఉండడంతో ఆమె తండ్రి వేలిముద్రలు సహాయంతో పించెను పొందుతుండగా.. ఆమె తండ్రి అనారోగ్య కారణంగా రెండు సంవత్సరాలు క్రితం మరణించడంతో పింఛను ఐ.డి లో ఆమె తండ్రి వేలిముద్రలు నమోదు కావడంతో ఆదిలక్ష్మి వేలిముద్రలు స్కాన్ కాకపోవడంతో గత రెండు సంవత్సరాలుగా పింఛను అందుకోలేకపోతున్నారని, ఆమె తల్లి కూడా వృద్ధురాలు కావడంతో పింఛను మీదే ఆధారపడి జీవిస్తుండడంతో బ్రతుకు భారమైందని, గిరిజన సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం స్పందించి ఈ వికలాంగురాలకి పింఛను పునరుద్ధరించి ఆమెను ఆదుకోవాలని వారు కోరారు.

## "జాతీయ గ్రంధాలయం వారోత్సోవాలు"




(విశాఖ కల్చరల్ : మేజర్ న్యూస్)

నవంబర్ 14 నుండి 20 జాతీయ గ్రంధాలయం వారోత్సవాలలో భాగంగా నేడు ద్వారకా నగర్ లో విశాఖ పౌర గ్రంధాలయం లో ఉదయం 11 గంటల నుండి "బాల బాట మాస పత్రిక" శ్రీమతి కె.వి.రమణమ్మ గారి నిర్వహణలో గ్రంధాలయం కార్యదర్శి, డా!!డి.వి.సూర్యారావు గారి ముఖ్య అధ్యక్షతన, రచయత, ఉపాన్యాసకులు శ్రీ చల్లా రాంబాబు అతిధి గా సభలో పాల్గొన్నారు. శ్రీ డి.వి.సూర్యారావు గారు మాట్లాడుతూ నేడు బాలసాహిత్యం బొత్తిగా తగ్గిపోయిందని పిల్లలందరూ సెల్ఫోన్ల అలవాటుతో సాహిత్యానికి దూరమవుతున్నారని ఆటలు పాటలు కూడా లేకుండా పెరుగుతున్నారని, ఒకప్పుడు చందమామ, బాలమిత్ర, బుజ్జాయి లాంటి ప్రపంచ స్థాయి తెలుగు బాలసాహిత్యం మనకున్నప్పటికీ నేడు వాటి వాడకం తగ్గిపోయిందని, వాటిని తిరిగి పిల్లలందరూ పొంది సామాజిక స్పృహతో చక్కని ఆలోచనతో విద్యాబుద్ధులను నేర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత చల్లా రాంబాబు గారు మాట్లాడుతూ బాలసాహిత్య ఆవశ్యకత చిన్ని కథలు, జంతువుల కథలు మొదలైనవి మళ్లీ ప్రభుత్వ సహకారంతో ప్రింటు అవ్వాలని, పుస్తకాలు విరివిగా పిల్లలకు అందించాలని కోరారు. అలానే మరో వ్యక్త శ్రీమతి డి. విశాలాక్షి గారు మాట్లాడుతూ పిల్లల పెంపకంలో పిల్లలకు విద్యాబుద్ధులను నేర్పించే విషయంలో తల్లుల పాత్ర చాలా అవసరమనీ, కుటుంబంలో పెద్దల పాత్ర తగ్గిపోతుంది అని, దీన్ని తిరిగి పెంపొందించుకునే అవకాశాలు చూడాలని సభికులను కోరారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా లైబ్రరీ నిర్వహణలో జరిగిన వివిధమైన పోటీలలో బహుమతి పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు.

## ప్రపంచం చూపు విశాఖ వైపు



**విశాఖపట్నం, నవంబర్ 14, మేజర్న్యూస్:** సీఐఐ భాగస్వామ్య సదస్సు తో ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తుందని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. సదస్సు కి దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు తరలివచ్చారన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో 410 ఒప్పందాలతో సుమారు 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. తద్వారా పెద్ద ఎత్తున యువత కి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. సదస్సుకి ముందు రోజు విశాఖలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 5 రంగాల్లో 35 సంస్థ లతో 3.65 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకి ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. అలానే పలు సాఫ్ట్ వేర్ సంస్థలకు, కార్పోరేట్ కంపెనీల శంకుస్థాపన కూడా చేశారని చెప్పారు. పెట్టుబడిదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారారని, అందువల్లే రాష్ట్రంలో పట్టుబడిదారులు రాష్టానికి తరలి వస్తున్నాయని చెప్పారు.. భవిష్యత్తులో ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని జోస్యం చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అనేక కంపెనీలు మన రాష్ట్రం నుంచి తరలిపోయాయని తెలిపారు.

# ఏపి అగ్రస్థానం దిశగా..

**విశాఖ సిటీ, నవంబర్ 14, మేజర్న్యూస్:** ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడుల సారథ్యంలో ఆంధ్రా మళ్ళీ దేశంలో అగ్రస్థానం దిశగా దూసుకుపోతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. శుక్రవారం విశాఖపట్నం ఏయూ గ్రౌండ్స్ లో జరుగుతున్న 30వ సిఐఐ పాట్నర్షిప్ సమ్మిట్ లో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు.గడచిన కొద్ది సంవత్సరాల క్రితం వరకు ఆంధ్రప్రదేశ్ సరైన విజన్ లేక, మార్గనిర్దేశం లేక వెలవెలబోయిందనీ, నేడు దేశంలోనే కాదు ప్రపంచంలోనే మిన్నగా రాష్ట్రం ఎదుగుతూ అగ్ర స్థానాన్ని ఆంధ్రా చేస్తోందని తెలిపారు. చంద్రబాబు అమలు చేసిన విజన్ కారణంగా ఒకప్పుడు సైబరాబాద్ గురించి మాట్లాడుకునేవారు. ఇప్పుడు అమరావతి, రాయలసీమా, ఉత్తరాంధ్ర ఇలా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రా గురించి చర్చించుకుంటున్నారనీ రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రభుత్వం ఇలా ప్రజలతో మమేకం అవ్వడంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. వికసిత్ భారత్ 2047 తో అపరిమిత అవకాశాలు రానున్నాయని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో పెట్టుబడులకు ఇది సరైన సమయం అన్నారు. విమానయానంలో కూడా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద డొమెస్టిక్ వ్యవస్థ గా మన దేశ ఏవియేషన్ రంగం నిలిచిందని తెలిపారు. ప్రస్తుతం ప్రతీ ఏభై రోజులకు ఒక ఎయిర్ పోర్ట్ చొప్పున ప్రారంభిస్తున్నామని, ఏడు ఎయిర్పోర్ట్ లు ఇప్పటికే రాష్ట్రంలో ఉండగా మరో ఏడు అతి త్వరలో సేవలు అందివ్వనున్నాయని తెలిపారు. రాష్ట్రంలో లాజిస్టింగ్ హబ్, ఏవియేషన్ హబ్ లను ఏర్పాటు చేయడం తో పాటు, 4 ఏవియేషన్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లు కూడా రానున్నాయని భవిష్యత్ ప్రణాళికను స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర పరిధిలో ఎమ్.ఆర్.ఓ వ్యవస్థ, ఏవియేషన్ స్కిల్లింగ్ యూనివర్సిటీ, డ్రోన్ సెక్టార్, ఏరో సిటీ లను అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో విమానయాన రంగం అభివృద్ధి విషయంలో చేతుల నిండా పనితో తాము ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఇంకా సంతృప్తి లేదని ఇంకా లేటెస్ట్ టెక్నాలజీ తో అభివృద్ధి కావాలని ఆయన అడుగుతూ ఉంటారని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ఇలాంటి విజనరీ లీడర్షిప్ లో గేట్ వే ఆఫ్ ఇండియాగా ఆంధ్రా మారుతుండగా సన్ రైజ్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ గా విశాఖపట్నం మారుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కితాబిచ్చారు.

## జాతీయ యూత్ పార్లమెంట్ నిర్వహణ




**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 14, మేజర్న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మరియు ఇనిస్టిట్యూట్ ఫర్ డెమొక్రటిక్ ఎంగేజ్మెంట్ అండ్ ఎకౌంటబిలిటీ ఫౌండేషన్ (ఐడియా) ఆధ్వర్యంలో జాతీయ యూత్ పార్లమెంట్ నిర్వహించారు. ప్రారంభోత్సవ సభకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ నరసింహారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సల ర్ ప్రొఫెసర్ డి సూర్య ప్రకాష్ రావు, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.వీ.ఆర్.రాజు, విభాగాధిపతి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం పాల్గుని జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫె సర్ ఏ. నరసింహారావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు వలన యువత రాజకీయాల్లో పాల్గొని దేశానికి మంచి సేవ చేసే అవకాశాలు లభిస్తాయని, ఆనాడు దేశ నాయకులు విలువలతో కూడిన రాజకీయాలు చేసేవారని ,ఇప్పటి నాయకులలో అటువంటి విజ్ఞత కొరవడిందని పేర్కొ న్నారు. లా యూనివర్సిటీ వి సి ప్రొఫెసర్ డి.సూర్య ప్రకాషరావు మాట్లా డుతూ ప్రపంచంలో భారతదేశం అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమని , ఎన్ని ఉపద్రవాలు, అవంతరాలు వచ్చినా సజీవంగా పార్లమెంటు కొనసాగుతు న్నదన్నారు. దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని తెలియజేశారు. పొలిటికల్ సైన్స్ విభాగం హెడ్ ఆచార్య పేటేటి ప్రేమా నందం మాట్లాడుతూ పార్లమెంటరీ విలువలను, ఆనాడు నాయకుల త్యాగా లను వివరించారు. ఈ యంగ్ పార్లమెంట్ కార్యక్రమంలో స్పీకర్ గా పూజిత రెడ్డి, డిప్యూటీ స్పీకర్ గా అన్నెపు ఆదిత్య సాయి, పీ.ఎం.గా ఏనుగు ముఖేష్ సాయి, కె.లావణ్య, నీలపు లలిత, మోదుగుల దివ్య జ్యోతి, రాయపూడి తేజశ్రీ, జి.హర్షవర్ధన్, ఎన్.వికాస్ రెడ్డి, తదితరులు ప్రసంగిచ్చారు.మహిళలు పట్ల పెరుగుతున్న హింస,పర్యావరణం ,సైబర్ క్రైమ్స్,ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్,నిరుద్యోగ భృతి వంటి అంశాలు పై విద్యార్థులు మాట్లాడారు. ముగింపు సమావేశంలో రెక్టర్ ప్రొఫెసర్ పులి పాటి కింగ్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ నరసింహారావు, ప్రొఫెసర్ పేటేటి ప్రేమా నందం లు స్టూడెంట్స్ కి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా.కె.సత్యనారాయణ, డా.హరీష్, డా.రత్న రాజు, డా.పివీ రామ్. డా.దంతేశ్వర్రావు, డా.రంగనాథ్ రాయ్, డా.ప్రియాంక, స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్టానికి పెట్టుబడులు వర్షం

**– నిరుద్యోగలకు ఉద్యోగ భవిత : వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్**



**విశాఖపట్నం, నవంబర్ 14, మేజర్న్యూస్:** విశాఖలో రెండు రోజులపాటు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సిఐఐ సదస్సులో జాతరలా వస్తున్న పెట్టుబడులతో భవిష్యత్తులో నిరుద్యోగ సమస్య దూరం కానుందని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఐఐ భాగస్వామ్య సదస్సుతో ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికీ లేనంత పొడవైన సముద్ర తీరప్రాంతం మన రాష్ట్రానికి ఉందని, అలానే పరిశ్రమలు స్థాపనకు తగిన వనరులు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకునేందుకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమించి పెట్టుబడులు తెస్తున్నారన్నారు. దీనికి ప్రస్తుతం జరుగుతున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకి దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలు, పెట్టుబడి దారులు తరలి రావడమే నిదర్శన మన్నారు. ఈ రెండు రోజుల సదస్సులో మొత్తం 410 ఒప్పందాలతో సుమారు రూ.10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయన్నారు. తద్వారా పెద్ద ఎత్తున యువత కి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. సదస్సుకి ముందు రోజు విశాఖలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 5 రంగాల్లో 35 సంస్థ లతో రూ. 3.65 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకి ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. అలానే పలు సాఫ్ట్వేర్ సంస్థలకు, కార్పోరేట్ కంపెనీల కోసం శంకుస్థాపన కూడా చేశారన్నారు. పెట్టుబడిదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలకులు రాష్ట్రంలో రాజకీయ కక్ష్య సాధింపులతో అనేక సంస్థలను తరిమికొట్టారని, దీంతో రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడులకు సానుకూల వాతావరణం సృష్టించారని కొనియాడారు.

## వీఎంఆర్డీఏ కమిషనర్ గా తేజ్ భరత్ బాధ్యతలు స్వీకరణ



**విశాఖపట్నం, నవంబర్ 14, మేజర్న్యూస్:** వి ఎం ఆర్ డి ఏ మెట్రోపాలిటన్ కమిషనర్ గా ఎన్. తేజ్ భరత్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం ఎన్ తేజ్ భరత్ ను మె ట్రోపాలిటన్ కమిషనర్ గా నియమించింది. ఈ నేపద్యంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఆయన కు వి ఎం ఆర్ డి ఏ లోని వివిధ విభాగపతులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే విఎం ఆర్ డి ఏ ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ను తేజ్ భరత్ మర్యాద పూర్వకముగా కలిశారు. ప్రస్తుతం వి ఎన్ ఆర్ డి ఏ చేపడుతున్న పలు అభివృద్ధి పనులు, వాటి పురోగతి అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు.

## డిగ్రీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రెక్టార్



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 14, మేజర్న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రా లను శుక్రవారం ఏయు రెక్టార్ ఆచార్య పి.కింగ్, యూజ్ పరీక్షల విభాగం డీన్ ఆచార్య నానాజీరావులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని ఏవిఎన్ కళా శాల, పైడా కళాశాల, బివికె కళా శాలలను వీరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పటిష్టంగా నిర్వహించాలని సంబ ంధిత కళాశాలల నిర్వహకులకు సూచించారు. పరీక్షలలో విద్యా ర్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీస్కి పాల్పడినా విశ్వవిద్యాలయ పరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




నరేంద్రపురం గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటు కారణ కాకుండా మద్దతుగా సంతకాల సేకరణ

అచ్యుతాపురం నవంబర్ 14 మేజర్ న్యూస్..వైయస్సార్ పార్టీ మల్లవరం పంచాయతీ నరేంద్రపురం గ్రామంలో శుక్రవారం శుక్రవారం నాయకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు కారణ వ్యతిరేకిస్తూ గ్రామంలో సంతకాలు సేకరణ



చేశారు ఈ కార్యక్రమంలో ఎం ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు కారణ వ్యతిరేకిస్తూ గ్రామంలో సంతకాలు సేకరణ చేశారు ఈ కార్యక్రమంలో జగన్నాధపురం ఎంపీటీసీ రావి శోభన్ బాబు గ్రామ కమిటీ వైఎస్ఆర్ పార్టీ యూత్ అధ్యక్షులు భోజ లోకేష్ యాదవ్ కమిటీ సభ్యులు రావి రాజు రావి బాబురావు రావి నానాజీ రావి సిల్క్ నాయుడు కలిగేట్లు నాగేశ్వరరావు ధూళి బాలకృష్ణ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ గ్రామంలో సంతకాలు సేకరణ చేయటంలో తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి అవసరాల కోసం మంచినీటి బోరునకు శంకుస్థాపన



**పరవాడ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** 79 వ వార్డు పరిధి లంకల పాలెం శివారు గొడ్డుపేట లో 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ త్రాగునీటి అవసరాల కోసం మంచినీటి బోరునకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకులు మంచినీటి సరఫరా అధికారులు, మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## బీహార్లో కమలం ఘనవిజయం

**– అచ్చుతాపురంలో కమల్నాదులు సంబరాలు**



**అచ్చుతాపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** బీహార్ లో ఎన్నికల్లో కమలనాథులు అఖండ విజయం సాధించడంతో అచ్యుతాపురం బీజేపీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాజాన సన్యాసినాయుడు, కూంద్రపు నాయుడు బాబు, అగ్గాల హనుమంతరావు, జేవీఎస్ రాజు, పల్లి రాజాబాబు, వెంకటస్వామి నాయుడు,జోగి నాయుడు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మరాజుపేటలో విషాదం...

● ప్రైవేట్ స్కూల్ నిర్లక్ష్యంతో మొదటి తరగతి విద్యార్థి మోక్షిత్ మృతి

● తల్లిదండ్రుల్లో ఆవేదన...

● యాజమాన్యం తప్పించుకునే ప్రయత్నం...



**అచ్చుతాపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మునగపాక మండలంలోని తిమ్మరాజుపేట గ్రామం ఆదివారం విషాదంలో మునిగిపోయింది. స్థానిక చదువుతున్న ఎలమంచిలి గ్రామానికి చెందిన ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్న మొదటి తరగతి చదువుతున్న ఎలమంచిలి గ్రామానికి చెందిన విద్యార్థి జనపరెడ్డి మోక్షిత్ (6) స్కూల్ ప్రాంగణంలోని స్విమ్మింగ్ పూల్‌లో పడి దుర్మరణం చెందాడు. చిన్నారిని కాపాడే అవకాశం ఉన్నప్పటికీ స్కూల్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణమై ప్రమాదం చోటుచేసుకున్నట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలుఈ ఘటన జరిగిన తర్వాత కూడా తల్లిదండ్రులకు వెంటనే సమాచార ఇవ్వకపోవడంపోలీసులకు తెలియజేయకపోవడం మృతదేహాన్ని బయటపడేసి అక్కడి నుంచి వెళ్లిపోవడం వంటి యాజమాన్యం వ్యవహారం స్థానిక ప్రజల్లో ఆగ్రహం రేకెత్తించింది. “చిన్నారి ప్రాణం పోయింది కానీ స్కూల్ యాజమాన్యం బాధ్యత లేకుండా ప్రవర్తించింది” అంటూ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.డి.ఎస్.పి స్థలానికి చేరుకున్న పోలీసులు –విచారణ ప్రారంభం సమాచారం అందుకున్న వెంటనే పరవాడ డి.ఎస్.పి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు.



మృతదేహాన్ని పంచనామా చేసి ఆసుపత్రికి తరలించారు. స్కూల్ యాజమాన్యం పారిపోయిన ఘటనపై విచారణను వేగవంతం చేశారు వైఎస్ఆర్ పార్టీ

**– బాధిత కుటుంబానికి అండగా వైఎస్ఆర్ పార్టీనేతలు**

ఘటన తెలిసిన వెంటనే యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ గ పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. చిన్నారి మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. “నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులతో మాట్లాడతాం. మోక్షిత్‌కు న్యాయం జరగాల్సిందే” అని వారు తెలిపారు.

**: స్థానికుల డిమాండ్ - స్కూల్‌పై కఠిన చర్యలు**

స్విమ్మింగ్ పూల్ వంటి ప్రమాదకర ప్రాంతాలపై పర్యవేక్షణ లేకపోవడం, సురక్షా చర్యలు చేపట్టకపోవడం స్కూల్ నిర్వాహకుల అసమర్థతకు నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ఘటనలో పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**– నర్సీపట్నంలో ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు**

**– ముఖ్య అతిథులుగా స్పీకర్ సతీమణి కౌన్సిలర్ పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



**నర్సీపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గ్రంథాలయ అధికారి దమయంతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి 25వ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదటగా, పద్మావతి పతాకావిష్కరణ చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను



ప్రారంభించారు. ప్రారంభోత్సవ సమావేశంలో భాగంగా, జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పద్మావతి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ, విద్యాపరంగా నర్సీపట్నంను అభివృద్ధి చేసింది అయ్యన్నపాత్రుడు గారేనని తెలియజేశారు. పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని, అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వీరుల కథలను విద్యార్థులు చదవాలని కోరారు. గ్రంథాలయాన్ని ఇంత చక్కగా అభివృద్ధి చేసిన పి. దమయంతి ను, ఆమె భర్త ప్రభాకర్ ను ఆభినందించారు. తన పేరు మీదగా గ్రంథాలయానికి 100 పుస్తకములను అందిస్తానని ప్రకటించారు. పర్సనాలిటీ డెవలప్మెంట్‌కు గ్రంథాలయాలు చాలా చక్కగా ఉపయోగపడతాయని, అందువల్లే విద్యార్థి దశ నుండే విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 తలుపులు , ఎంఈఓ-2 నాగేంద్ర , విశ్రాంత గ్రంథాలయ అధికారి కే. త్రిమూర్తులు రెడ్డి , వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బీడీసీ ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## వాట్సప్ గవర్నన్స్ ప్రతిఒక్కరు ఉపయోగించుకోవాలి

**: ఎండిఓ మహేష్**

**రావికమతం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** అరచేతిలో ప్రభుత్వ సేవల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన వాట్సప్ గవర్నన్స్ ను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఎండిఓ మహేష్ కోరారు. శుక్రవారం మండల కేంద్రం తో పాటు వివిధ సచివాలయల పరిధిలో డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు . 36 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 738 ప్రభుత్వ సేవలు కోసం వాట్సప్ గవర్నెన్స్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.






## ఇప్పలవలసలో ఉపాధి హామీపథకం గ్రామసభ



**సీతానగరం, నవంబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలో ఇప్పలవలస గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ చింతల లక్ష్మణరావు అధ్యక్షతన ప్లానింగ్ ప్రాసెస్ లో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేయడం అయినది. ఈగ్రామ సభలో సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, వేతనదారులు వార్డు మెంబర్లు, పెద్దలంతా హాజరై గ్రామానికి కావలసిన పనులు గూర్చి చర్చించి ఆమోదం తెలిపినట్లు ఏపీఓ బాలకృష్ణ జెఈ సోమేశ్వరరావులు తెలిపారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రను అభివృద్ధి, పెట్టుబడులకు ఐకాన్ గా తీర్చిదిద్దుతున్న సీఎం నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పని చేయడం గర్వంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెలవిజయ్ చంద్ర పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా విశాఖపట్నం వేదికగా ఈరోజు ప్రారంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025లో సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొన్నారు. వివిధ దేశాలు, పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు తమ ఉత్పత్తులు, పెట్టుబడులకు సంబంధించిన స్టాల్‌లను పరిశీలించాను. అత్యధిక పెట్టుబడులతో ఈ సదస్సు.. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్ సారథ్యంలో ఏపీకి పెట్టుబడుల వరద పారుతోందని, వచ్చే నాలుగేళ్లలో రాష్ట్ర స్వరూపం పూర్తిగా మారిపోతుందని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు యువతకు భారీగా ఉద్యోగులు రానున్నాయని తెలిపారు.

## ఐటిడిఏ గ్రీవెన్స్‌కు 25 వినతులు..



**సీతంపేట నవంబర్ 14మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 25 మంది గిరిజన ప్రజలు హాజరై తమ వ్యక్తిగత సమస్యలపై వినతులు సమర్పించారు. సీతంపేట మండలం కొత్త పనుకువలస గ్రామానికి చెందిన రేవల్ల యమున మినీ అంగన్వాడి సెంటర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కొత్తూరు మండలం ఇరపాడుగూడ గ్రామానికి చెందిన సవర బుద్ధుడు అధిక విద్యుత్ చార్జీలను తగ్గించాలని వినతిపత్రం సమర్పించారు.

రాజన్నగూడ గ్రామానికి చెందిన సవర నరేష్ ఆటో లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొత్తూరు మండలం భూతలగూడ గ్రామానికి చెందిన సవర జమ్మయ్య రచ్చబండకు రేకులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. మెలియాపుట్టి మండలం ఆంపురం గ్రామానికి చెందిన దండాసి బ్యాటరీ స్ప్రేయర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. సీతంపేట మండలం జొనగ గ్రామానికి చెందిన సవర లక్ష్మణరావు గిరి వైద్య మిత్రల యొక్క వేతనాలు పెంచాలని వినతిపత్రం సమర్పించారు.

జమ్మడుగూడ గ్రామానికి చెందిన సవర సుశీల దోనుబాయి మెయిన్ రోడ్డు జంక్షన్ నుండి బంబడుగూడ గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సీతంపేట గ్రామానికి చెందిన నిహారిక కుట్టు మిషన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఆడలి గ్రామానికి చెందిన లవకుమార్ ఇల్లు కట్టు కొనుటకు గ్రామకంఠం స్థలం ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు. మందస మండలం బుడార్సింగి గ్రామానికి చెందిన సవర జ్యోతి కాలిపోయిన నాలుగు ఇళ్లకు నష్టపరిహారం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. మెలియాపుట్టి మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన లక్ష్మీ హౌసింగ్ బిల్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో ఎస్.వి. గణేష్, ఈఈ రమాదేవి, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, డీఈ నాగభూషన్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**పార్వతీపురం, నవంబర్ 14: మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి బెలగాం కలెక్టరేట్ దగ్గరలో ఉన్న అన్న క్యాంటిన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. అక్కడ భోజనం చేస్తున్న వారితో మాట్లాడి భోజనం ఎలా ఉంది, కూరలు బాగున్నాయా, లేవా అన్నం సరిపోతుందా లేదాని అడిగి తెలుసుకున్నారు. చాలా దూరం నుండి పనుల నిమిత్తం వచ్చామని బైట హొటల్లో భోజనం చేస్తే రూ.80 తీసుకుంటున్నారని, ఇక్కడ అన్న క్యాంటీన్ లో రూ. 5 కే భోజనం లభిస్తోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేసారు. క్యాంటీన్ నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎంతమంది వస్తారో ఆరా తీశారు. ప్రతీ ఒక్కరికీ నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. నాణ్యమైన విషయంలో రాజీ పడొద్దని అన్నారు. క్యాంటిన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## వ్యాదుల నియంత్రణకు పరిశుభ్రత ముఖ్యం

### ప్రతీ ఒక్కరూ డ్రైడే పాటించాలి : డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు





**గరుగుబిల్లి, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** వ్యాదుల నియంత్రణకు పరిశుభ్రత ముఖ్యమని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని సన్యాసిరాజు పేట గ్రామాన్ని ఆర్.బిఎస్.కె పిఓ డాక్టర్ తెర్లి జగన్మోహనరావుతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈసంద ర్భంగా చేపడుతున్న ఫ్రైడే డ్రైడే జరుగుతున్న తీరుపై గ్రామంలో పరిశీలించారు. లార్వా ఉనికి కోసం నీటి నిల్వలు,ఇంటి పరిసరాల్లో నీటి తొట్టెలు పరిశీలించారు.వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ లో నమోదు చేసిన దోమల లార్వా ప్రదేశాలు మరియు నివారణ చర్యలపై సిబ్బం దిని ఆరా తీశారు. ఎప్పటికపుడు ఫీవర్ సర్వే జరపాలని, సకాలంలో జ్వర నిర్ధారణ జరగాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.స్థానికులకు వ్యాదులు, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాల్లో దోమలు పెరుగుదలకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని, వాడకపు నీటి తొట్టెలని ప్రతీ మూడవ రోజు ఖాళీ చేసి మళ్లీ తాజాగా నింపుకోవాలన్నారు.ఓవర్ హెడ్ ట్యాంకులు, డ్రమ్ములపై మూత లు పూర్తిగా ఉంచాలన్నారు.అనంత రం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య అవగాహన కరపత్రాలను అందజేసి వ్యాదులు,పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను ప్రతీ వారం క్రమం తప్పకుండా విద్యార్థులకు వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్.బిఎస్.కె అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహన రావు,గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ ,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ హాస్టల్‌ను సందర్శించిన వైద్యాధికారి



**బలిజిపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలో కేజీబీవీ హాస్టల్‌ని బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారినిడాక్టర్ క్రాంతి కిరణ్మయి శుక్రవారం సందర్శించారు. పిల్లలకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించి అనంతరం వంట గది స్టోర్ రూమ్ పిల్లలు రూమ్ లని పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ఆరోగ్య విద్య ని అందించాలని. ప్రపంచ డయాబెటిక్ డే సందర్భంగా ప్రతి ఒక్కరు వ్యాయామం చేయాలనీ కల్తీ నిల్వ ఫాస్ట్ ఫుడ్ ఆహార పదార్థాలు తినకూడదు అని పిల్లలుకి సూచనలు ఇస్తూ అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ హాస్టల్ సిబ్బంది తోపాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలలే దేశ సంపద..



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** బాలలే దేశ సంపదని నాయుడువలస సర్పంచ్ నిడగంటి లక్ష్మీ అన్నారు. నాయుడు వలస పాఠశాలలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని హెచ్ ఎమ్ వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అధితిగా పాల్గొన్న సర్పంచ్ లక్ష్మీ, కారుణ్య చైర్మన్ జెసి రాజు, ఉపాధ్యాయులు నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతర ఇంగ్లీష్ భాష పాఠశాల సహాయకులు, కారుణ్య, రోటరీ సంస్థల చైర్మన్ జెసి రాజు ఆర్థిక సహకారంతో పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు 20 వేల రూపాయలు విలువగల స్కూల్ బాగ్స్ ను సర్పంచ్ లక్ష్మీ, జెసి రాజు ,ఉపాధ్యాయుల చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతు క్రమశిక్షణ కలిగిన బాల్యం దేశానికి అమూల్యమైన వారన్నారు. దేశ మొట్టమొదటి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, పంచశీల కర్త ,పడిట్ జవహర్ లాల్ నెహ్రూ కి పిల్లలంటే ఇష్టమని, పిల్లలు నెహ్రూని చచా అని పిలిచేవారనిన్నారు. మొదటి ప్రధానిగా నెహ్రూదేశనికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. విద్యార్థులు బెలూన్లతో, నృత్యాలతో సందడి చేశారు సమావేశంలో పెద్దలు నిడగంటి సత్యం పంచాయితీ కార్యదర్శి రామ రాజు, ఉపాధ్యాయులు రాజమ్మ, జగదీశ్వరి, ఎన్‌వి రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం



**బాడంగి, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్, కమిటీ సభ్యుడు వై. రవి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ కండి రమేష్, విద్యా శాఖాధికారి లక్ష్మణ దొర, బాడంగి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలప్రిన్సిపల్ విజయ కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. చిన్నారులతో కేక్ కటింగ్ నిర్వహించారు. వారోత్సవాల పోస్టర్లు, గోడపత్రికలను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# విజయవంతంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం





**తెర్లాం నవంబరు 14 మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా విచ్చేశారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌ఎం రమేష్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ముందుగా పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. పిల్లలు చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు.దేశ మాజీ ప్రధాని జవహర్లాలకు చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని ఆ పిల్లలు కల్మషం లేని వారిని అందుకే అతను అమితంగా పిల్లలంటే ఇష్టపడే వారిని ఆయన జీవిత చరిత్రను పిల్లలకు వివరించారు. అలాగే ప్రధానోపాధ్యాయులు ఎస్ఎం. రమేష్ నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు .అనంతరం గ్రంధాల గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి పిల్లలకు పలు రకాల వ్యాసరచన పోటీలు నిర్వహించిన అనంతరం ధన్యవాదాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వారితోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ..!

**– ఉపాధి అధికారులు “వర్సెస్” ఎఫ్ఏలు! – పనులు ఆపండి అంటూ ఎఫ్ఏలు ఎంపీడీఓకు వినతి పత్రం**

**– ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ఉపాధి అధికారులు**



**మెరకముడిదాం నవంబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలో ఉపాధి హామీ పనుల నిర్వహణ ఉపాధి అధికారులు వర్సెస్ ఫీల్డ్ అసిస్టెంట్లుగా మారింది. మండలంలోని ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులకు, ఆపథకమును నడిపించే అధికారులకు “బిగ్ ఫైట్” మొదలైందని చెప్పాలి. పెద్ద ఎత్తున ఉపాధి పనులు చేపట్టి, కూలీలకు పని కల్పించాలన్న జిల్లా కలెక్టరు వారి ఆదేశాలకు విరుద్ధంగా మెరక ముడిదాం మండల క్షేత్ర సహాయకులు ఉపాధి హామీ పథకం ద్వారా ఈ సీజన్ లో చెపట్టే అన్ని రకాల పనులను ఆపేయాలని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు ఉపాధి హామీ పథకం ప్రోగ్రామింగ్ అధికారి గా ఉన్న గొర్లె. భాస్కర రావుకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టరు వారు ప్రతీ మండలానికి రోజుకు కనీసం 1000 మంది వేతనదారులు కు పని కల్పించాలని ఇచ్చిన ఆదేశాలును పాటించకుండా, గ్రామాల్లో ఏవిధమైన పనులు చేపట్టకుండా, నిరసన బాట పట్టారు. 29 పంచాయతీలలో కనీసం100 మందికి కూడా పని కల్పించకుండా కలెక్టరు వారు ఇచ్చిన మార్గదర్శకాలను పక్కన పెట్టి పనులు ఆపండని ఉపాధి పనుల ప్రోగ్రామింగ్ అధికారి అయిన ఎంపీడీఓ కు వినతి పత్రం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. క్షేత్ర సహాయకులకు నేరుగా వేతన దారులు తో సంబంధం ఉన్నందున, వారి అండతో వీరు అధికారులు ఆదేశాలను కూడా పక్కన పెడుతున్నారన్న విమర్శలూ వస్తున్నాయి. ప్రస్తుతం పనులు చేపట్టడం లో వారు చేస్తున్న సహాయ నిరాకరణ అధికారులకు పట్టడం లేదు. జిల్లా కలెక్టరు వారి ఆదేశాలతో ఎపిడి చంద్ర కుమారి ఈ నెల 6 వ తేదీన మండల స్థాయి అధికారులుతో సమావేశం పెట్టి క్షేత్ర సహాయకులు కు , సాంకేతిక సహాయకులు కు టార్గెట్ లు ఇచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. కానీ పనులు క్షేత్ర స్థాయిలో జరిపించటంలో అధికారులు విఫలమయ్యారు. ఉన్నత అధికారుల ఆదేశాలు పాటించని వారిపై మండల ఉపాధి అధికారులు కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోడంలో అధికార్లు అలసత్వం వహిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అధికారులు వర్సెస్ ఫీల్డ్ అసిస్టెంట్లుఎపిసోడ్‌లో ఎవరిదిపై చేయి అవుతుందో వేచి చూడాలి .

**ఉపాధి అధికారులు గ్రామాల్లో. ఎఫ్ ఏ లు ఆఫీసుల్లో.! :**

ఇదిలా ఉండగా, ఉపాధి హామీ పనులు చేపట్టుటకు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యవసాయ పనులును సాకు చూపిస్తున్నారు. నిజానికి కారణం అది కాదని, ఈ సీజన్ లో పనులకు ఎక్కువ మంది వేతనదారులు హాజరు కాకపోతే, శ్రమకు తగ్గ ఫలితం ఉండదనే వ్యవసాయ పనులు సీజన్ లో ఉపాధి పనులు చేపట్టలేమంటూ, క్షేత్ర సహాయకులు సహాయ నిరాకరణ చేస్తున్నారన్న ఆరోపణలూ వస్తున్నాయి. ఒక పక్క పనులు చేయలేమంటూ మండల క్షేత్ర సహాయకులు బృందం వినతి పత్రాలు పట్టుకొని మండల ఉపాధి కార్యాలయాలకు తిరుగుతుంటే, మరోపక్క ఉపాధి హామీ పథకం పీ ఓ, ఏపీఓ,ఈ సీలు మాత్రం గ్రామాల భాట పట్టి పనులు పర్యవేక్షణ చేయడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చును.

## భారత్ ఆర్థిక శక్తివంతం దిశగా ఏపీ- ఏపీకి గ్రోత్ ఇంజిన్‌గా విశాఖ : కొల్లి అప్పలనాయుడు



**బాడంగి, నవంబర్ 14 మేజర్ న్యూస్ :** దేశ ఆర్థిక ప్రగతికి ఆంధ్రప్రదేశ్ గ్రోత్ ఇంజన్‌గా మారిందని మండలంలోని కోడూరు గ్రామానికి చెందినరాష్ట్రకొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పల నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన ఓ సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో భారత్ సుసంపన్న దేశంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. విశాఖను ఏపీకి గ్రోత్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం కారణంగా పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని తెలిపారు. రెండు రోజుల భాగస్వామ్య సదస్సుకు 72 దేశాల నుంచి 522 మంది విదేశీ ప్రతినిధులు, 2,500 మంది పారిశ్రామికవేత్తలు రావడం రాష్ట్రంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇప్పటికే మొదటి రోజే రూ.3.65 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు కుదిరాయని, మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇ–గవర్నెన్స్, డిజిటల్ ఇన్‌ఫ్రా, సుపరిపాలనతో ఏపీ దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా నిలుస్తోందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు రాష్ట్రం అడుగులు వేసిందని చెప్పారు. డ్రోన్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, స్పేస్, సెమీ కండక్టర్స్, డిఫెన్స్ వంటి ఆధునిక రంగాల్లో కారిడార్లు ఏర్పాటు చేసి పరిశ్రమలను ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయడం కూడా సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టికి నిదర్శనమన్నారు. గత 17 నెలల్లోనే 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. సమీప భవిష్యత్తులో 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పర్యాటకం, లాజిస్టిక్స్, పోర్టులు, డ్రైపోర్టులు, జల రవాణా, హెల్త్‌కేర్, ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకానమీ వంటి అనేక రంగాల్లో పెట్టుబడులకు విశేష అవకాశాలు ఉన్నాయని అప్పలనాయుడు చెప్పారు.

## బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ వసుంధర



**బొబ్బిలి, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం, కమ్మవలస పంచాయతీ పరిధిలోని కమ్మవలస, ముత్తావలస గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ పిల్లా వసుంధర పిల్లలతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. ఈ స్పెషల్ డే స్వతంత్ర భారతదేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. పిల్లల మనస్తత్వాన్ని గౌరవిస్తూ పిల్లల హక్కులైన విద్య, శ్రేయస్సు గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా దీనిని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఒక దేశ పురోగతి పిల్లల చేతుల్లోనే ఉందని వారి విద్య, శ్రేయస్సు చాలా ముఖ్యమని జవహర్‌లాల్ నెహ్రూ నమ్మకాన్ని నిలపాలని తెలియచేశారు. నేటి పిల్లలే రేపటి పౌరులు గా ఎదగాలని ఆకాంక్షిస్తూ, పిల్లలు అందరికీ బిస్కెట్లు, చాక్లెట్ రూ ను పంపిణీ చేశారు.

# సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలి

**– సిఐఐ శిఖరాగ్ర సమావేశంలో లోకం నాగమధవి వెల్లడి**



**పూసపాటిరేగ, నవంబరు 14, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సంయుక్తంగా విశాఖపట్నంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక సిఐఐ సమ్మిట్ కార్యక్రమంలో లోకం నాగ మాధవి శుక్రవారం పాల్గొన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత&వస్త్రాల శాఖ మంత్రి ఎస్. సవితలతో కలిసి ఎమ్మెల్యే మాధవి ఎగ్జిబిషన్ హాల్‌ను సందర్శించారు. ఎగ్జిబిషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సంప్రదాయాలు, కళలు, చేనేత మరియు గిరిజన ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న విభాగాలను లోకం నాగ మాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ, సిఐఐ సమ్మిట్‌ను పెట్టుబడుల ఆకర్షణకు వేదికగా మార్చడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం మన చారిత్రక సంస్కృతిని, అపురూపమైన కళాఖండాలను ప్రపంచ వేదికపై ప్రదర్శిస్తున్న తీరును అద్భుతమని కొనియాడారు. మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, ఎస్. సవిత కూడా రాష్ట్ర సంస్కృతి, కళలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ప్రదర్శించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఇటువంటి ప్రదర్శనల ద్వారా మన స్థానిక కళాకారులు, చేనేత కార్మికులు, గిరిజన సోదరుల ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చినబంటుపల్లి యూపిలో ఘనంగా బాలల దినోత్సవం




మెరకముడిదాం నవంబర్ 14 మేజర్ న్యూస్. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా చినబంటుపల్లి యూపీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్తి. రాంబాబు మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1989 నవంబర్ 14న జన్మించారని ఆయన భారత దేశపు మొట్టమొదటి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారని గుర్తు చేశారు. ఆయన కుటుంబం తో పాటు నెహ్రూ కూడా భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారిచేత నిర్బంధించబడి అనేక పర్యాయాలు జైలు జీవితం గడిపారని అన్నారు.

అంతే కాకుండా తాము తమ పూర్వీకులు సంపాదించిన ఆస్తులను భారతదేశ ప్రజల కోసం వినియోగించారని నెహ్రూ గారికి బాలలంటే చాలా ఇష్టమని, బాలలు గులాబీ రెమ్మలు వంటి వారని నేటి బాలలే రేపటి పౌరులని నెహ్రూ భావించేవారని నాటి జ్ఞాపకాలను పిల్లలుకు తెలియపర చారు. బాలలు కూడా ఆయనను ఇష్టపూర్వకంగా చాచా నెహ్రూ అని పిలుచుకునేవారని ప్రధానోపాధ్యాయులు రాంబాబు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీలలో వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రఘునాథరాజు, అప్పలనాయుడు, ప్రసన్న కుమారి, శ్రీదేవి, సూర్యకుమారి, గౌరీశ్వర రావు పాల్గొన్నారు



## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయండి

**భోగాపురం, నవంబర్ 14: మేజర్ న్యూస్ :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని మండలానికి చెందిన పలువురు రైతులు ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజును కలిసి విన్నవించుకున్నారు. పోలిపల్లి గ్రామంలో బంగార్రాజు ఇంటివద్ద ప్రజా దర్బార్ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిలో భూసమస్యలు, ఎయిర్పోర్ట్ నిర్వాసితుల ఫిర్యాదులు, సిసి రోడ్లు, కాలువలు, విద్యుత్, గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్క రించే ఎలా చొరవ తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కోరాడ తాతారావు, శీరపు శ్రీనివాసరావు,ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్తకు పరామర్శ



**చీపురుపల్లి నవంబర్ 14 మేజర్ న్యూస్ :** వైసీపీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ వ్యతిరేక నిరసన ర్యాలీలో ప్రమాదవ సాత్తు కాలు విరిగి స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్త పర్ల గ్రామానికి చెందిన శిరేల పాపినాయుడుని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాలనాయుడు తో కలిసి ఆసుపత్రిలో శుక్రవారం పరామర్శించారు. వైద్యుడితో మాట్లాడి అతని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించి తొందరగా కోలుకునే విదంగా చూడాలని కోరారు. అతను కోలుకుని ఇంటికి తిరిగి వెళ్లే వరకు స్థానిక వైసీపీ నాయకులు అతనికి సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. ఆయనతో పాటు పతివాడ రాజారావు, రేవల్ల సత్తిబాబు, గవిడి సురేష్, వలిరెడ్డి లక్ష్మణ రావు, కోరుకొండ దాలయ్య, ముజకీర్, కర్రోతు ప్రసాద్, వెంకీ, రాంకీ పాల్గొన్నారు.

## బుదరాయవలసలో గ్రామ సంఘం మీటింగ్



**మెరక ముడిదాం నవంబర్ 14 మేజర్ న్యూస్ :** బుదరాయవలసలో గ్రామైక్య సంఘం అధ్యక్షులు బాలి. లక్ష్మీ అధ్యక్షతన సమావేశం నిర్వహించి మన డబ్బు–మన లెక్కలు కార్యక్రమంపై ఎస్‌హెచ్‌జీ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశం లో వివోఏ, సిసి శాంతా రావు, ఏపిఎం ఎం.వి.రాజ శేఖర రావు, మరియు గ్రూప్ సభ్యులు హాజరయ్యారు. ఇందులో ప్రతీ చిన్న సంఘం యొక్క ఆర్థిక లావీదేవాలు మొబైల్ యాప్ ద్వారా మన డబ్బు బి మన లెక్కలు తెలుసుకొనే అవకాశాన్ని సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది.

## కూనాయవలస అంగనవాడి కేంద్రం-2లో చిల్డ్రన్స్ డే వేడుకలు



**తెర్లాం నవంబర్ 14, మేజర్ న్యూస్ :** నెహ్రూ బాలల దినోత్సవ సందర్భంగా కూనా య వలస అంగన్వాడి కేంద్రం –2 లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్ర మంలో తొలుత జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు . అంగనవాడి కార్యకర్త వి. సింహాచలం పిల్లలకు తెల్లని టోపీలు ధరించి మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా పిల్లల చేత పలు రకాల ఆటలు పాటలు డాన్సులు చేయించారు. అనంతరం పిల్లలకు తీపి మిఠాయినందించి పల్లె పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందించారు కార్యక్రమంలో ఆమెతో పాటు ఆయా లక్ష్మి గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## దేశ పురోభివృద్ధికి చిన్నారులే మూలం

**– పాఠశాల కరస్పాండెంట్ అరుణ**



**భోగాపురం, నవంబర్ 14: మేజర్ న్యూస్ :** మన దేశ పురోభివృద్ధి నేటి చిన్నారుల చేతుల్లోనే ఉందని, నేటి బాలలే రేపటి పౌరులని మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆశయమని శ్రీ సాయి నారాయణ హైస్కూల్ కరస్పాండెంట్ తిరుమ రెడ్డి అరుణ అన్నారు. ప్రతి ఏడాది నవంబర్ 14న నెహ్రూ జన్మదిన వేడుకలను బాలల దినోత్సవం గా చేపట్టడం అభినందనీయ మన్నారు. నెహ్రూకు పిల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటారని, చిన్నారుల జీవితాల్లో వెలుగులు నిండిన వేళగా ప్రతి విద్యా సంస్థల్లో ఈ కార్యక్రమం చేయాలన్న నిబంధన ఉందని గుర్తు చేశారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు నెహ్రూ వేషధారణలో ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో పీఈటీ శివ ప్రసాద్, ఉపాధ్యాయులు కుసుమ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, స్వచ్ఛాంధ్రపై సిబ్బందికి శిక్షణ





**బొబ్బిలి, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ విజయనగరం జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు మున్సిపల్ రిసోర్స్ పర్సన్స్ (మెప్మా విభాగము) వారికి సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ బొబ్బిలి పురపాలక సంఘ చైర్ పర్సన్ ఆర్.శరత్ బాబు, కమిషనర్ ఎల్.రామలక్ష్మి, మేనేజర్, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

- అనధికార భవనాలను క్రమబద్ధీకరించుకోండి
- నగర ప్రజలకు కమిషనర్ నల్లనయ్య విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 14, మేజర్ న్యూస్ :** నగరంలో అనుమతులు లేని అనధికార భవనాలను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన బిల్డింగ్ ఫీనలైజేషన్ స్కీం (బీపీఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కోరారు. మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా 1985 జనవరి ఒకటి నుంచి 2025 ఆగస్టు 31 మధ్య కాలంలో నిర్మించిన అనధికార భవనాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం బీపీఎస్ ద్వారా వెసులుబాటు కల్పించిందని చెప్పారు. దీనికి సంబంధించిన దరఖాస్తులను లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్ టిపి) ద్వారా 120 రోజుల్లో ఆన్లైన్ లో అఫ్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. ప్రాథమిక రుసుం పదివేల రూపాయలు తోపాటు ఇతర ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు ఇతర వివరాల కోసం వార్డు సచివాలయాలను సంప్రదించాలని నల్లనయ్య కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం



**పూసపాటిరేగ, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** మండలంలోని పేరాపురం జాతీయ రహదారి సర్వీస్ రోడ్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ తాలాడ శివ శుక్రవారం రాత్రి దుర్మరణం చెందారు. సర్వీస్ రోడ్ లో వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పడంతో డ్రైవర్ శివ వాహనం మీద నుంచి కిందకు పడడంతో శివ అక్కడకు అక్కడే దుర్మార్గం చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలల దినోత్సవం వేడుకలలో సిరమ్మ



**విజయనగరం టౌన్ నవంబరు 14 మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా ధర్మపురి ప్రాంతంలోని సిరిసహస్ర రైజింగ్ ప్యాలెస్‌లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తో నేడు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ధర్మపురి పరిసర గ్రామాల నుండి సుమారు రెండు వందల మంది బాలబాలికలు వచ్చి పాల్గొన్నారు. అనంతరం కేకు కటింగ్ చేసి చిన్నారులకు స్వయంగా కేకు అందించారు. పిల్లలతో సందడి నిండిన ఈ వేడుకల్లో వినోద కార్యక్రమాలు, ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పాల్గొన్న ప్రతి పిల్లవాడికి పుస్తకంలు , పెన్సిల్స్, కామ్పెస్ బాక్స్లు, స్కేల్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, క్రమ శిక్షణ తో పెరిగే నేటి బాలలే రేపటి సమాజానికి మంచి పౌరులు అవుతారన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం బాలల పాత్ర ఎంతో కీలకం అన్నారు. బాలల హక్కులు, వారి భవిష్యత్తు నిర్మాణంలో విద్య ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం చివరిలో బాలబాలికలకు ఫలహారం స్వయంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లను ఫ్రీ స్కూల్ పిల్లలతో బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

### అంగన్వాడి సెంటర్లు ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే విలీనం ఆపాలి: సిఐటియు



**బొబ్బిలి, నవంబర్ 14: మేజర్ న్యూస్ :** అంగన్వాడి కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారని ఈ కారణం చూపి అంగన్వాడి సెంటర్ ను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. అంగన్వాడి సెంటర్లో ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలంటే 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలను రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదయ్యే విధంగా చూడాలని అంగన్వాడీ సెంట్రల్ లోనే ఉండే విధంగా ప్రైవేట్ కాన్వెంట్లకు కూడా జీవో ఇవ్వాలని ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని మెనూ క్వాంటిటీ పెంచాలని ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫారం, టై, బెల్టు బూట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పూల్ బాగ్, మల్లంపేట, పాత బొబ్బిలి సచివాలయాలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జె కామేశ్వరి ఉమాగౌరీ అనురాధ మాట్లాడుతూ ప్రీస్కూల్ పిల్లలను బలోపేతం చేయాలి 3 నుండి 6 సంవత్సరాల పిల్లలు అంగన్వాడి సెంటర్ జీవో ఇవ్వాలి ఫ్రీ స్కూల్ తల్లికి వందనం అమలు చేయాలి ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలి, మెనూ క్వాంటిటీ పెంచాలి ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫారాలు ఇవ్వాలి అంగన్వాడీలకు అదనపు పనులు అప్పగించరాదు ఆన్లైన్ వరకు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## గ్రంథాలయాల్లో పుస్తక పఠనం వివేకవంతులవుతారు



**గుర్ల,నవంబర్14, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాల్లో పుస్తక పఠనం చేయడం ద్వారా ఎంతోమంది వివేకవంతులుగా తయారు కాబడ్డారని వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు తెలిపారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,కాంపిటీషన్ వెళ్లే వారంతా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ లక్ష్యాలను చేరుకోవచ్చునని అన్నారు. పిల్లలు చిన్నతనం నుండే చెడు అలవాట్లకు దూరంగా ఉండి నిరంతరం తమ లక్ష్యాలను చేరుకోవడానికి ప్రయత్నించాలన్నారు.

గుర్ల ఏఎస్ఐ బెల్లాన కామేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ వదిలి పుస్తకం పట్టాలి అని సూచించారు. గ్రంథాలయ అధికారి రామారావు మాట్లాడుతూ 14వ తేదీ నుండి 20 వరకు వారోత్సవాలు జరుగుతాయని ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు,ఎం ఇ ఓ లు భాను ప్రకాష్ 2 శ్రీనివాస రావు, హై స్కూల్ హెచ్ ఎం.ఉమామహేశ్వర రావు, కేజీబీవీ ఎస్ఓ పి.జానకి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస,గ్రామ సర్పంచ్ ఇజ్జిరోతూ ప్రసాద్, గోశాడ సర్పంచ్ సత్యనారాయణ,స్కూల్ చైర్మన్ బెవర కూర్మా రావు,మంత్రి వెంకట రమణ,పద్మ లత,జిల్లా గ్రంథాలయ సేవా సమితి సభ్యులు లండ ఈశ్వరరావు,లైబ్రరీ యూనియన్ సభ్యులు పిల్లలు పాల్గొన్నారు.

## డాక్టర్ సత్యవతికి జయంతి రామలక్ష్మణమూర్తి స్మారక పురస్కారం



**విజయనగరం టౌన్, నవంబరు 14, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలకు అమూల్యమైన సేవలు అందించి చిరస్మరణీయుడిగా నిలిచిన జయంతి రామలక్ష్మ మూర్తి స్మారక పురస్కారాన్ని సీతం కాలేజ్ చీఫ్ లైబ్రేరియన్ డాక్టర్ ఎల్ సత్యవతికి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షుడు సముద్రాల గురు ప్రసాద్ తో కలిసి మాజీ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ ప్రదానం చేశారు. ఏపీ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో సీతం కాలేజీలో జరిగిన గ్రంథాలయ వారోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలుగా నిలిచాయని, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థానాలకు చేరిన వ్యక్తులను తీర్చిదిద్దినవి పుస్తకాలేనని అన్నారు. గురు ప్రసాద్ మాట్లాడుతూ పుస్తకాలు అంటే కేవలం కాగితాల గుచ్ఛాలు కాదు. పుస్తకాలు చీకటి కవాటాలు తెరిచి వెలుతురు వాకిళ్ళ ఎదుట నిలబెడతాయి అని,పుస్తకాలు మస్తిష్క వికాస సాధనాలని, పుస్తకం చదివితే మస్తకం వికసిస్తుందన్నారు. కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సంఘం ఉపాధ్యక్షులు పిన్నింటి కళావతి,ప్రధాన కార్యదర్శి ఎం.సుభద్ర దేవి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డివి రామ్మూర్తి పాల్గొన్నారు.

## బాడంగి హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**బాడంగి, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** స్థానిక పిఎంశ్రీ జెడ్‌పి హైస్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని సందడి, ఉత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తదుపరి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాటలు, నృత్యాలు, నాటికలు, స్పెషల్ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. చిన్నారుల ప్రతిభకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ మాట్లాడుతూ, "విద్యార్థుల సమగ్రాభివృద్ధే మా లక్ష్యం. నెహ్రూ పిల్లలను దేశ భవిష్యత్తుగా భావించారు. వారి ఆదర్శాలను అనుసరిస్తూ విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలు, క్విజ్, డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ తదితర విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బీహార్‌లో బీజేపీ ఘనవిజయం.. గరివిడిలో సంబరాలు..



**చీపురుపల్లి నవంబర్ 14 మేజర్ న్యూస్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి 200కి పైగా స్థానాల్లో మెజార్టీ సాధించిన సందర్భంగా గరివిడి మండలంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీగా సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా చీపురుపల్లి అసెంబ్లీ కో-కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి కార్యక్రమాలకు బీహార్ ప్రజలు విశేష మద్దతు తెలిపారన్నారు. ఈ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు దేశ అభివృద్ధి దిశగా మోదీ నాయకత్వం పట్ల ప్రజలలో ఉన్న నమ్మకాన్ని మరింతగా బలపరుస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే బీజేపీ మండలం అధ్యక్షుడు గుంటబోయిన త్రినాధ్ రామ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశ నాయకుడు సాధించని స్థాయిలో నరేంద్ర మోదీ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. బీహార్ ఫలితాలు మోదీ ప్రజా హిత పాలనకు ప్రజలు ఇచ్చిన అత్యున్నత గౌరవమని అన్నారు.

## రాకెట్ సైన్స్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి ఎమ్మెల్యే విజయచంద్ర అభినందనలు



**పార్వతీపురం, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రోహిత్ ను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర గురువారం టిడిపి కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. రాకెట్ సైన్స్, ఏరో నాటికల్ విభాగం లోని కొన్ని అంశాలును తెలుసుకునేందుకు ఈనెల ఐదున ఢిల్లీ వెళ్లిన రోహిత్ ఈ రంగాల్లో తన ప్రతిభ కనపర్చి అక్కడ అందరిని ఆకట్టుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాకెట్ సైన్స్ విభాగంలో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి మన జిల్లా ఖ్యాతిని దశ దిశల వ్యాపించేటట్టు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఢిల్లీ పర్యటనలో తన అనుభవాలను ఈ విద్యార్థి ఎమ్మెల్యేకు వివరించారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు



**గరుగుబిల్లి, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈమేరకు గ్రంథాలయ వారోత్సవాలను మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు ప్రారంభించారు. అదే విధంగా తొలుత బాలల దినోత్సవం సందర్భంగా పండితు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పేర్కొన్నారు. ఈమేరకు నిరుద్యోగులు గ్రంధాల యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఎన్నో రకాలు పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని వీటిని చదువుకుని అనుకున్న లక్ష్యంను సాధించాలని తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడ్ల శ్రీనివాసరావు, నల్ల శ్రీరాములు నాయుడు, పెదిరెడ్డి శ్రీనివాసరావు నాయుడు, కోట్ల స్వామినాయుడు, శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూధనరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబ ఆలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమం

**– సాయంత్రం పవిత్ర గోఖీనదికి నది హారతి కార్యక్రమం**



**మక్కువ, నవంబర్ 14,( మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్రల ఇలవేల్పు శ్రీ పోల మాంబ అమ్మవారి చదురు గుడిలో శనివారం సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. కార్తీక బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శని వారం రాత్రి ఆరు గంటలకు సహస్ర దీపాలంకరణ జరుపనున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి పవిత్ర గోముఖినది నందు నదీహారతులు కార్యక్రమం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా జరుపనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులు యావన్మంది ఈ బృహత్తర దీపారాధన కార్యక్రమంలో పాల్గొని శ్రీ పోలమాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందవలసినదిగా వివో బి.శ్రీనివాసరావు కోరుతున్నారు.

## భక్తి మొక్కుబడి కాకూడదు జీవితంతో అనుసంధానమై ఉండాలి

**– ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామ్మోహనరావు మాస్టారు – కంచుమోజు రామ్మోహనరావు మాస్టారుకు ఘన సన్మానం**



**గరుగుబిల్లి, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** సంపదలు ఎన్ని ఉన్నా... పదవులు ఎన్ని వరించినా అవి మనిషి మానసిక అశాంతిని తొల గించలేవని...అదే విధంగా మనో వ్యాధిని పోగొట్టలేవని, ఆత్మ జ్ఞానం ఒక్కటే దీనికి పరమావధి అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు భక్తులకు ఉద్బోధించారు. మండల పరిధిలోని చిలకాం గ్రామం లోని రామమందిరం వద్ద కార్తీక మాసం సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సత్సంగ ప్రవచన కార్య క్రమంలో పాల్గొన్న బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాస్టారు భక్తులను ఉద్దేశించి ప్రవచిస్తూ ప్రాపంచిక సౌఖ్యాలు, పదవులు, భోగాలు సంపాదించడం కోసం అతిగా తాపత్రయ పడకూడ దని వాటికోసం వెంపర్లాడటం అవి వేకమని భక్తులకు తెలియజేశారు. బుద్బుద ప్రాయమైన ఈజీవితాన్ని ఆకృత్యాలకు అంకితం చేయడం తగదని ఆత్మజ్ఞానం పొందే ప్రయత్నం చేయాలన్నారు. ఇందుకోసం దైవంను ఆశ్రయించాలని అలాగే భక్తి భావం పెంపొందించుకోవాలని, అయితే ఆభక్తి మొక్కుబడి కాకూడదని బ్రహ్మశ్రీ కంచు మోజు రామ్మోహన రావు మాస్టారు తెలిపారు. దైవ చింతన మహత్తరమైనదని అంత ర్యామిని స్మరించడం, పూజించడం, ఉత్సవాలు చేయడం...అన్ని ఆధ్యాత్మిక సంబంధిత అద్భుతాలే అని భక్తులకు వివరించారు. అలా గని మన ఆధ్యాత్మిక చింతన అక్కడి వరకే పరిమితం కాకూడదని,త్రికరణ శుద్ధిగా భగవంతుడి అభీష్టానికి అనుగుణంగా నడుచుకోవాలని తెలియజేశారు. ఉన్నతమైన జీవితాన్ని గడపడం పూజ పురస్కారాల ఉద్దేశం అని ధార్మిక చింతన లేకుండా పూజలు చేయడం వ్యర్థమని దీనికి హృదయ సంస్కా రం ఉండాలన్నారు. కేవలం దేవాల యానికి వెళ్ళడం పూజలు చేయ డంతో సరిపోదని భక్తి చింతనను ఇహలోక వ్యవహారాల్లోనూ కనబరచాలని, కరుణరస భావన తొనికస లాడాలని కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు భక్తులకు ప్రవచించారు. సత్సంగం కార్యక్రమం అనంతరం యేగిరెడ్డి నారాయణ రావు తదితరులు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహన రావు మాస్టారును ఘనంగా సన్మా నించారు. ఈసందర్భంగా రామ్మోహ నరావు మాస్టారును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## రావివలసలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం




గరుగుబిల్లి, నవంబర్ 14, మేజర్ న్యూస్:మండల పరిధిలోని రావివలస గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ను నిర్వహించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సందర్భంగా నిర్వహించి న ర్యాలీలో ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్), గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించా రు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు మాట్లాడుతూ పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించ డంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతుందని తెలి పారు. పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామపంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేం దుకు చర్యలు చేపట్టామని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు, గ్రామ రెవెన్యూ అధికారి మండంగి గౌరీ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పణుకుపేటలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



**సీతానగరం, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పణుకుపేట గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ఉపాధి హామీ ఏపీవో బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏపీవో బాలకృష్ణ మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు మాట్లాడుతూ పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించ డంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతుందని తెలిపారు. పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామపంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది తో పాటు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.బి.రామ్మోహనరావుకు ఘన సన్మానం

**శాలువ కప్పి సన్మానించిన ఏపీ ఎం అప్పలనాయుడు,తిరు పతిరావు రామినాయుడు, లక్ష్మణరావు, చంద్రమోహన్**



**గరుగుబిల్లి, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ(డి ఆర్ డి ఏ) సంస్థా గత నిర్మాణం ఐబి చింతాడ రామ్మోహనరావును మండల వెలుగు కార్యాలయం సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఈనారీలు మరియు వివోఏలకు మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంపై నిర్వ హిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఐబి రామ్మోహనరావును వెలుగు సిబ్బంది ఘనంగా సన్మా నించారు. ఈసందర్భంగా ఐబి రామ్మోహన రావుకు మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సి సి లు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్‌లు ముందుగా పుష్ప గుచ్ఛాలను అందజేసిన అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ సిబ్బంది కొప్పర రమేష్, ఉడుమల శాంతికుమారి, వివోఏలు ఇజ్జురోతు గౌరీ,వావిలపల్లి స్వాతి, అల్లు ఉషారాణి, కైంకర్యం కిరణ్మయి,చదురు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు అవగాహన కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** నవంబర్ 14 బాలల దినోత్సవం మరియు బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం జన చేతన సంస్థ ఆధ్వర్యంలో పాలకొండ మండలం తంపటాపల్లి ప్రాథమిక పాఠశాలలో మరియు పాలకొండ టౌన్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో బాలల హక్కులు వారోత్సవాలు అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ముందుగా ఛాచా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జరిగిన సదస్సులో ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ మరియు క్రాఫ్ వారు బాలల హక్కులు,బాల్య వివాహాలు, బాలకర్మిక వ్యవస్థ నిర్మూళన పై రూపొందించిన గోడ పత్రిక ఆవిష్కరించడం జరిగింది. అనంతరం నిర్వాహకులు, జన చేతన సంస్థ కార్యదర్శి బగాది శశి భూషణ చౌదరి మాట్లాడుతూ నెహ్రూ పుట్టినరోజున జాతీయ బాలల దినోత్సవం(నవంబర్ 14)నుండి ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల ఒడంబడిక-యూఎన్సి ఆర్సి (నవంబర్ 20) వరకూ అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు జరుపుతున్నామని చెప్తూ బాలల హక్కులైన జీవించే, రక్షణ, అభివృద్ధి మరియు భాగస్వామ్య హక్కులు గూర్చి మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లల పట్ల వివక్షత చూపకుండా - పిల్లల అవసరాల కోణంలో చూస్తూ - పిల్లల హక్కులైన జీవించే, రక్షణ, అభివృద్ధి మరియు భాగస్వామ్య హక్కులు - పిల్లలు అభిప్రాయాలను గౌరవించడం పట్ల మనందరం బాధ్యత వహించాలని కోరారు. పిల్లల హక్కుల సంరక్షణకు ప్రభుత్వం రూపొందించిన జువినైల్ చట్టాలపై అవగాహన కల్పించారు. తంపటాపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లి ఆనప మరియు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువ్వారి నిర్మల మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుకునేందుకు కావాల్సిన భోజన, వసతి, బట్టలు, మందులతో పాటు ఇతర ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తల్లికి వందనం లాంటి పథకాలతో తల్లిదండ్రులకు ఆర్ధిక భారం లేకుండా చూస్తుంది, కావున పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధరోహించాలని కోరారు. కార్యక్రమంలో జన చేతన కోఆర్డినేటర్ మామిడి సరస్వతి, ఉపాధ్యాయులు వై.రమణమ్మ, కృష్ణవేణి, వి.చిన్నమ్మడు, సుమతి, ఏ.పార్వతీశ్వరి, సీహెచ్.అనురాధ,ఎస్.వి.రమాకుమారి, రాధిక, సుమలత, ఉషా మరియు పాఠశాలల పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడాన్ని ఆపే వరకు

# ప్రజా ఉద్యమం కొనసాగుతుంది : మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**పార్వతీపురం, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పురపాలక సంఘం, కొత్తవలస ప్రధాన రహదారి ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం చేపట్టి ప్రజల మద్దతు స్వీకరణ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం నేడు పార్వతీపురం పురపాలక సంఘం, కొత్తవలస ప్రధాన రహదారి ప్రక్కన ఓపెన్ స్టాల్ ద్వారా మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారథ్యంలో వైసిపి శ్రేణుల సమక్షంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ప్రజల మద్దతుతో కోటి సంతకాలు సేకరణ చేసి రాష్ట్ర గవర్నర్ కి తెలియచేసి ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చేయమని కోరుతూ రాష్ట్ర వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఈనెల 26వ తేదీన రాష్ట్ర గవర్నర్ వద్దకు వెళ్లి ప్రజల అభీష్టాన్ని తెలియపరచి ప్రైవేతేకరణను అడ్డుకోవడం జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ పరిశీలకులు మావుడి శ్రీనివాసరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్వీశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్టీఏ విభాగం ప్రధాన కార్యదర్శి దేవుపల్లి నాగరాజు, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు పాత గౌరీశంకరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోల సుధాకర్, కౌన్సిలర్ సభ్యులు వండాన నేతాజీ, సీనియర్ నాయకులు వోలేటి గోవింద, బొండపల్లి బాబూరావు, కోరాడ చిట్టి, పళ్ళెం జనార్ధనరావు, బోడ్డూరు గంగరాజు, పతిగుళ్ళ రాము, కండాపు స్వామి బాబు, రెడ్డి, బోనం హరి కృష్ణ, చింతాడ రాజేష్, వెలగాడ గోపి, రాగాలు శంకరరావు, బొండపల్లి చంటి, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు సాధనకై

# నవంబర్ 20న కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాని జయప్రదం చేయండి



**సీతానగరం నవంబర్ 14 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయకుండా,సుమారు సంవత్సరం నర కాలయాపన చేసిందని. భవన నిర్మాణ కార్మికల జిల్లా కార్య దర్శి రాయపల్లి రాము అన్నారు ఈ మేరకు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,వెల్ఫేర్ బోర్డులో డబ్బులు ఉన్నప్పటికి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని కార్మికుల సంక్షేమ పథకాలు ఆపివేయడం సమర్ధానీయ మైన చర్య కాదని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులందరికీ సంక్షేమ పథకాలను ప్రారంభిస్తామని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. తమ ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టో కూటమి పార్టీలు యామిని పొందుపరిచారు.

సంవత్సరం నర కాలం పూర్తయినప్పటికీ నేటికీ సంక్షేమ పథకాలు అమలు గురించి ఎత్తడం లేదు సంక్షేమ పథకాలు ప్రారంభించాలని కార్మిక శాఖ మంత్రిని కలిసిన ప్రతిసారే మీరు లేకపోతే మా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని కార్మికుల సంక్షేమ పథకాలు ఆపివేయడం సమర్ధానీయమైన చర్య కాదని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులందరికీ సంక్షేమ పథకాలను ప్రారంభిస్తామని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. తమ ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి పార్టీలు ఈ హామీని పొందుపరిచారు, సంవత్సరం న్నర కాలం పూర్తయినప్పటికీ నేటికీ సంక్షేమ పథకాలు అమలు గురించి ఊసే ఎత్తడం లేదు, సంక్షేమ పథకాలు ప్రారంభించాలని కార్మిక శాఖ మంత్రిని కలిసిన ప్రతిసారి మీరు లేకపోతే మా కూటమి ప్రభుత్వమే లేదని మీరు ఓట్లు వేశారు కాబట్టే కూటమి పార్టీ గెలిచి అధికారంలో ఉన్నాయని వెంటనే సంక్షేమ పథకాలను ప్రారంభిస్తూ ఫైల్ పై సంతకం చేస్తామని మాటలు చెబుతున్నారే తప్ప అమలు చేయడం లేదు, చనిపోయిన భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా లేదా సహజ మరణం, వివాహము, ప్రసవము తదితర సందర్భాల్లో భవన నిర్మాణ కార్మికులకు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా గత అనేక సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలు అమలు జరుగుతున్నట్లుగానే మన రాష్ట్రంలో కూడా అమలు అయ్యాయి, గత ప్రభుత్వం అధికారంలో ఉన్న రోజుల్లో సంక్షేమ పథకాలు ఆపివేస్తూ మేము ఇచ్చింది సంక్షేమ పథకాల అమలు చేయడానికి తగిన నిధులు వెల్ఫేర్ బోర్డులో ములుగుతున్న ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వము సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న హామీని అమలు చేయడం లేదు,

ప్రభుత్వానికి ఈ సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల మంచి పేరు తప్ప ఆర్థిక భారం లేదు అయినా ప్రభుత్వము సంక్షేమ పథకాల అమలకు సిద్ధపడటం లేదు తక్షణమే ఎన్నికలకు ముందు తెలుగుదేశం జనసేన పార్టీలు భవన కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని భవన కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా అవగాహన సదస్సులు

**- డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్**

**- జీవనశైలిలో మార్పుతో మధు మేహాన్ని నియంత్రించవచ్చు**



**గరుగుబిల్లి, నవంబర్14, మేజర్ న్యూస్ :** జీవన శైలిలో మార్పుతో మధుమేహాన్ని నియంత్రించవచ్చని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ అన్నారు.వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లోని ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ స్థానిక విలేకరులతో మాట్లాడారు.దీర్ఘకాలిక వ్యాదుల్లో మధుమేహం ప్రధాన సమస్యగా ఉందని రక్తంలో షుగర్ లెవెల్స్ సాదారణ స్థాయి మించితే డయాబెటిస్ వస్తుందని ఇందుకు అనేక కారణాలున్నాయన్నారు. ఇన్సులిన్ పనితీరులో లోపంవల్ల, వంశపారపర్యంగా,శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం,మానసిక వత్తిడి, మద్యపానం, ధూమపానం ప్రధాన కారణాలని తెలిపారు.అధిక దాహం, ఆకలి, విపరీతమైన అలసట, తరచూ మూత్ర విసర్జన,గాయం త్వరగా మానకపోవడం,చెమటలు పట్టడం లక్షణాలు మధుమేహవ్యాధి గ్రస్తుల్లో గుర్తించవచ్చన్నారు.గ్రామీణ స్థాయిలోనే ఆరోగ్యకేంద్రాలు,సంచార చికిత్స ద్వారా షుగరు పరీక్షలు, నెలకు సరిపడా మందులు అంద జేయడం జరుగుతుందన్నారు. డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల జీవన శైలి,ఆహార నియమావళితదితర అంశాలపై అవగాహన పెంపొందిం చడం జరుగుతోందని డాక్టర్ తిరుమలప్రసాద్ వెల్లడించారు.

## బాలకృష్ణయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సహాయం



**గరుగుబిల్లి, నవంబర్ 14, మేజర్ న్యూస్ :** ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఆర్ధికంగా వెనుక బడిన విద్యార్థులకు బట్టు బాలకృష్ణయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్ధిక సహాయం అందజేయడం జరుగుతుందని బట్టు బాలకృష్ణయ్య మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బట్టు వెంకటేశ్వర రావు అన్నారు.మండల పరిధిలోని తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని జ్ఞాన జ్యోతి ఆధ్యాత్మిక గ్రంథాలయంలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఆర్ధికంగా వెనుకబడిన ఆరుగురు విద్యార్థులకు బట్టు బాల కృష్ణయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయమును శుక్రవారం అందజేశారు. ఈమేరకు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బోన్ అరుణ్ కుమార్, పట్నాన వివేక్, చింతాడ శేషు, మూటిక మేరీ, పిరిడి గీతాంజలి, జలుమూరు దీవెనలకు పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహా యమును అందజేశారు. ఈకార్య క్రమంలో తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ డొల్లు పారినాయుడు, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కోశాధికారి పిట్టల గోపాలరావు, తామాడ దుర్గారావు, మార్కొండ వాసుదేవ రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రాలపై రైతులకు అవగాహన కల్పించండి



**సీతంపేట నవంబర్ 14మేజర్ న్యూస్ :** సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు. ఐటీడీఏకు అనుబంధంగా ఉన్న హార్టికల్చర్ ఉద్యానవన శాఖ ద్వారా ఇస్తున్న ఎంఐడిహెచ్ 50% యంత్రాలు మరియు 90 శాతం రాయితీతో ఇస్తున్న యంత్రాలుపై పూర్తిస్థాయిలో ఆదివాసి రైతులకు అవగాహన కల్పించాలని సద్వినియోపరుచుకునే విధంగా ఐటిడిఏ హార్టికల్చర్ అధికారులు చర్యలు తీసుకోవాలని పార్వతిపురం మన్యం జిల్లా సిపిఐ కార్యదర్శి కూరంగి మన్మథరావు శుక్రవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఐటీడీఏ పిఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌కు వినతి పత్రం అందించారు.

## అన్ని పాఠశాలల్లో ఘనంగా జరిగిన బాలల దినోత్సవం



**సీతానగరం నవంబర్ 14, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారంనాడు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినట్లు ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణలు తెలిపారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలకు బాలల దినోత్సవ ప్రాధాన్యతను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలుపుతూ పలు కార్యక్రమాలను నిర్వహించారన్నారు. జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందేనన్నారు.

## మండలంలోని ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలు నిర్వహణ



**సీతానగరం నవంబర్ 14, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామ పంచాయతీలలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించామని ఎంపీడీవో వెంకట్రావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి ఉషారాణిలు తెలిపారు. పంచాయతీల కార్యదర్శిలు, వైద్య సిబ్బంది దగ్గరుండి కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఇదిలా ఉండగా మండలంలోఫ్రైడే డ్రైడేలో భాగంగా పనుకుపేట గ్రామపంచాయతీలో ఇంటింటికి వెళ్లి మురుగనీరు మరియు నీటి నిల్వల వచ్చే వ్యాధులు అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే స్వచ్ఛతపై కూడా అవగాహన కల్పించడం జరిగిందని పంచాయతీ స్పెషలాఫీసర్ ఏపిఓ బాలకృష్ణ తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమానికి పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది హాజరయ్యారన్నారు.

## మోదీ ప్రజాహిత పాలనకు బీహార్ ప్రజలు ఘన విజయాన్ని అందించారు

– జిల్లా పార్టీ అధ్యక్షులు రాజేష్ వర్మ



**గుర్ల, నవంబర్,14 మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోధీ ప్రజాహిత పాలనకు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ%–%ఎన్డీఏ ఘన విజయం సాధించి 200 కి పైగా స్థానాల్లో మెజార్టీ సాధించిన నేపథ్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి కార్యక్రమాలకు బీహార్ ప్రజలు విశేష మద్దతు తెలిపాయన్నారు. ఈ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు దేశ అభివృద్ధి దిశగా మోదీ నాయకత్వం పట్ల ప్రజలలో ఉన్న నమ్మకాన్ని మరింతగా బలపరుస్తున్నాయి అని పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ దేశ నాయకుడు చేయని విధంగా నరేంద్ర మోదీ భారతదేశాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో శర వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారనీ బీహార్ ఫలితాలు మోదీ ప్రజా హిత పాలనకు ప్రజలు ఇచ్చిన అత్యున్నత గౌరవమని అభివర్ణించారు. అలాగే మండల పార్టీ అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు, జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావులు బీహార్ ఎన్నికల ఫలితాలు పై హర్షం వ్యక్తం చేశారు.

# వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా అవగాహన సదస్సు, నిర్ధారణ పరీక్షలు

### – జీవనశైలిలో మార్పుతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు : డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు





**పార్వతీపురం,నవంబర్14:మేజర్ న్యూస్ :** జీవన శైలిలో మార్పుతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు అని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా జిల్లా ఆరోగ్య కార్యాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసి,ఎన్.సి.డి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాదుల్లో మధుమేహం ప్రధాన సమస్యగా ఉందని రక్తంలో షుగర్ లెవెల్స్ సాదారణ స్థాయి మించితే డయాబెటిస్ వస్తుందని ఇందుకు అనేకకారణాలున్నాయని, ఇన్సులిన్ పనితీరులో లోపం వల్ల, వంశపారపర్యంగా, శారీరక శ్రమ లేకపోవడం,ఊబకాయం,మానసిక వత్తిడి, మద్యపానం, ధూమపానం ప్రధాన కారణాలని తెలిపారు. అధికదాహం, ఆకలి, విపరీతమైన అలసట,తరచూ మూత్ర విసర్జన,గాయం త్వరగా మానకపోవడం, చెమటలు పట్టడం లక్షణాలు మధుమేహవ్యాధి గ్రస్తుల్లో గుర్తించవచ్చున్నారు. గ్రామీణ స్థాయిలోనే ఆరోగ్యకేంద్రాలు,సంచార చికిత్స ద్వారా షుగరు పరీక్షలు,నెలకు సరిపడా మందులు అందజేస్తున్నామన్నారు. వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం మెరుగు పడేందుకు అవసరమైన పర్యవేక్షణ ఉండాలని, జీవనశైలి, ఆహార నియమావళి అంశాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు కార్యక్రమంలో మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల్లో ఒకటైన డయాబెటిస్ గుర్తించేందుకు ఎన్.సి.డి సర్వే లో వైద్య సిబ్బంది గృహ సందర్శనలు చేసి 18 ఏళ్ల పైబడిన వారికి షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఎన్.సి.డి3.0 సర్వే నివేదిక ప్రకారం జిల్లాలో నలభై వేలకు పైగా డయాబెటిస్ తో ఉన్నారని తెలిపారు. అనంతరం డి.ఎమ్.హెచ్, ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బందికి వైద్య సిబ్బంది షుగరు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ వై. విజయ్ మోహన్,ప్రోగ్రాం అధికారులు టి. జగన్మోహన్, పి.ఎల్.రఘు, ఎం.వినోద్, కె.ఎస్.సూర్య కౌశిక్,వైద్యాధికారి రవిచంద్ర,నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి, సూపరింటెండెంట్ కామేశ్వరరావు, డెమోలు గిరి బాబు, ప్రసాద్, కార్యాలయ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు ప్రత్యేక ఏఐ ఆధారిత యాప్ : జిల్లా డిఆర్‌డిఏ ఐబి రామ్మోహనరావు



**గరుగుబిల్లి , నవంబర్ 14, మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళలకు సంబం ధించిన ఆర్థిక కార్యకలాపాలన్నీ ఇకనుంచి పక్కాగా జరగనున్నాయని ఈమేరకు ప్రభుత్వం మన డబ్బులు మన లెక్కలు పేరిట ప్రత్యేక యాప్ ను రూపొందించడం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) ఐబి చింతాడ రామ్మోహనరావు అన్నారు.

మండల కేంద్రంలోని వెలుగు కార్యా లయంలో రుణాల చెల్లింపుల్లో అవక తవకలకు అడ్డుకట్ట వేయడానికి మొబైల్ బుక్ కీపింగ్ యాప్ (మన డబ్బులు–మన లెక్కలు) పేరిట ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ పై ఈనారీలు, వివోఏలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఐబి రామ్మోహనరావు మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు సంబంధించిన కార్యకలాపాలు ఇకపై పక్కాగా ఉండనున్నాయన్నారు. మహిళా సంఘాల సభ్యులు పొదు పులో చేరినప్పటినుంచి పుస్తకాల్లో నమోదైన వివరాలను ఇందులో నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ యాప్ లో నమోదైన అనంతరం స్వయం సహా యక సంఘాల సభ్యు లకు కేటాయించిన ప్రత్యేక ఐడీల ద్వారా ఆర్థిక లావాదేవీలను సులు వుగా చేసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి (శాంతి), వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరికతోట జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



రామభద్రపురం, మేజర్ న్యూస్ : ఆరికతోట జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి నెహ్రు అందించిన సేవలను కొనియాడుతూ విద్యార్థులు గేయాలు పాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గ ఎలిపల్లి కృష్ణవేణి, ఉపాధ్యాయులు బొత్స రత్నకిశోర్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ సత్యవాణి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించి నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## అట్టాహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు




**నెల్లిమర్ల, నవంబరు 14, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలం కొండవెలగాడలో శుక్రవారం 12వ రాష్ట్ర స్థాయి మెన్ అండ్ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు అట్టాహాసంగా ప్రారంభమయ్యాయి. వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటోలను టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, నాయకులు దంతులూరి అజేయ్ బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ అట్టాడ లక్ష్మ నాయుడు, కార్యదర్శి చల్లా రాము, అంతర్జాతీయ క్రీడాకారుడు వల్లూరు శ్రీనువాసరావు, నాయకులు తాడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బా పూలే బిసి బాలికల పాఠశాల సందర్శన



**లక్కవరపు కోట, నవంబర్ 14 (మేజర్ న్యూస్) :** మండలంలోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రంగా నడప బడుతున్న మహాత్మా జ్యోతి బా పూలే బి సి బాలికల పాఠశాలను శుక్రవారం బిసి సంక్షేమ శాఖ ఎక్స్ఆఫీస్ యో సెక్రెటరీ ఎస్ సత్యనారాయణ ఐఏఎస్ సందర్శించి చిల్డ్రన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా చాచాజీ నెహ్రు చిత్రపటంకీ పూలతో నివాళులు అరిపించారు చిల్డ్రన్స్ డే ప్రాముఖ్యతను ఉద్దేశించి విద్యార్థినిలకు పలు విషయాలు తెలియజేశారు పాఠశాలలో విద్యార్థినీలు 10 పరీక్షలల్లో సాధించిన రిజల్ట్స్ అలాగే పలు పోటీ ల్లో సాధించిన బహుమతులను పరిశీలించి ఇంత చక్కగా బోదిస్తున్న ఉపాధ్యాయునీలను అందరిని పర్యవేక్షణ చేస్తూ మంచి విజయాలు సాధించేందుకు కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో ని అభినందించారు ఈ పాఠశాలను జూనియర్ కాలేజీ అప్ గ్రేడే సన్‌కీ చర్యలు తీసుకుంటాను అని తెలిపారు అలాగే 7 ఐ ఎఫ్ పి ప్యానల్స్ జిల్లా అధికారులు ద్వారా సరఫరా చేయించి తద్వారా విద్యార్థులకు సాంకేతిక బోధన అందించేలా చర్యలు తీసుకుంటాను అని అయన తెలిపారు పాఠశాల వాతావరణం సైన్స్ ల్యాబ్ ను క్లాస్ రూమ్స్ వాష్ రూమ్స్ పరి సీలించి సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు 2025–26 లో కూడా ఉత్తమ ఫలితాలు సాదించాలి అని ఐఐటీలో అధిక సీట్లు సాదించాలి అని విద్యార్థినిలకు సిబ్బంది కీ సూచించారు.

# ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో డబుల్ గోల్డ్‌తో భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన

### – కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ పూర్వ విద్యార్థిని

**విశాఖపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ధాకాలో నిర్వహించిన ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ 2025లో రెండు బంగారు పతకాలు సాధించిన తమ ప్రతిభావంతమైన పూర్వ విద్యార్థిని మరియు అర్జున అవార్డు గ్రహీత వి. జ్యోతి సురేఖ వెన్నం గారికి కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తోంది. అత్యద్భుతమైన నైపుణ్యం మరియు పోటీ పటిమను ప్రదర్శించిన జ్యోతి, మహిళల వ్యక్తిగత విభాగంలో గోల్డ్ మెడల్‌తో పాటు, మహిళల జట్టు విభాగంలో కూడా స్వర్ణ పతకాన్ని సాధించి, భారత్ సాధించిన నాలుగు పతకాలలో మూడు గోల్డ్ మెడల్స్‌కు కీలక పాత్ర పోషించారు. మహిళల వ్యక్తిగత విభాగంలో జ్యోతి అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. సెమీఫైనల్లో తైపీ ఆటగాళ్లైన చెన్ సి-యూ పై 149-143 తేడాతో విజయం సాధించిన ఆమె, ఫైనల్లో భారత యువ ప్రతిభ ప్రితికా ప్రదీప్‌పై 147-145 తేడాతో గెలిచి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. అంతకుముందు, ప్రితికా మరియు దీప్షిఖాతో కలిసి జ్యోతి మహిళల జట్టు టైటిల్‌ను భారత్‌కు అందించారు. దక్షిణ కొరియాపై 236-234 తేడాతో గెలిచిన ఈ జట్టు, నాలుగు ఎండ్స్‌లోనూ 59 పాయింట్లతో అద్భుతమైన స్థిరత్వం చూపింది. ఈ విజయాలతో, జ్యోతి తన అంతర్జాతీయ పతకాల సంఖ్య 90కి చేరుకున్నారు. ఇందులో 33 గోల్డ్, 33 సిల్వర్, 24 బ్రాంజ్ పతకాలు ఉన్నాయి. ఆసియాలో అత్యంత విజయవంతమైన విలువిద్యాకారిణిలలో




ఒకరిగా ఆమె స్థానం మరింత బలపడింది. 2011 నుండి 2025 వరకు జరిగిన ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లలో మొత్తం ఎనిమిది టైటిల్స్‌తో పాటు, 2015, 2021 మరియు 2025 సంవత్సరాల్లో మూడు వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లు ఆమె ఖాతాలో ఉన్నాయి. ఈ సందర్భంలో కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ గౌరవ ఛాన్సలర్ ఈఆర్. కోనేరు సత్యనారాయణ గారు మాట్లాడుతూ, "మా బి.టెక్ మరియు ఎంబీఏ పూర్వ విద్యార్థిని అయిన జ్యోతి సురేఖ వెన్నం గారి విజయాలు మాకు అపార గర్వకారణం.

# దేశం లో ఎన్నికలు ఎక్కడ జరిగినా విజయం బిజెపిదే

### – భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం

**కొత్తూరు, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** దేశంలో ఎక్కడ ఏ ఎన్నికలు జరిగినా విజయం భారతీయ జనతా పార్టీ దేనని, ఈ విషయాన్ని బీహార్ ఎన్నికలు స్పష్టం చేశాయని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. బీహార్ ఎన్నికల విజయం పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం సూర్య తో మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పనితీరు



ప్రపంచం యావత్తు హర్షిస్తుందని, అందువల్ల దేశం లో ఏ ఎన్నిక జరిగినా విజయం బిజెపి దేనని సిరిపురం అన్నారు. బీహార్ లో యన్ డి ఏ ప్రభుత్వం అధికారంలో ఉండగా మళ్ళీ నరేంద్ర మోడీ నాయకత్వం మీద నమ్మకం తో గతం కంటే మళ్ళీ ఊహించని అత్యధిక మెజార్టీ తో ప్రజలు యన్ డి ఏ కు పట్టం కట్టారని అన్నారు. యన్ డి ఏ పక్షాలు ఊహించని విధంగా అధికారం ఇచ్చారని అన్నారు. ఈ విజయం పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలో విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు.

# మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ...



**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (PMRKVY) పథకం లో భాగంగా, జిల్లా వనరుల కేంద్రం, శ్రీకాకుళం వారు ఆధ్వర్యంలో రబీ 2025- 26 సీజన్ లో వివిధ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలు గురించి, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందించే సేవల గురించి నరసన్నపేట సబ్ డివిజన్ కింద ఉన్న నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల రైతు సేవా కేంద్రాల ఇంచార్జిలుకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రబీ పంటలైన అపరాలు, వేరుసెనగ, నువ్వులు & మొక్కజొన్న పంటలలోని ఎరువుల యాజమాన్యం, పురుగు, తెగులు యాజమాన్యం గురించి వివరముగా తెలియ పరిచారు. ఈ కార్యక్రమం లో నరసన్నపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్. వెంకట మధు, వ్యవసాయ పరిశోధన స్థానం, ఆముదాలవలస ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి. చిట్టి బాబు , శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వై సురేష్ , పోలాకి మండల వ్యవసాయాధికారి పి. చిరంజీవి పాల్గొన్నారు.

# గీతాంజలి స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం



**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట గీతాంజలి పాఠశాలలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకుని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాల కరస్పాండెంట్ ఆర్ . శ్రీనివాస రావు ప్రారంభించి, బాలల దినోత్సవ ప్రత్యేకతను చాచా నెహ్రూ జీవిత విశేషాలను ఉపన్యసించారు. విద్యార్థులు ఆటపాటలతో బాలల దినోత్సవ వేడుకలలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాఠశాల గౌరవ అధ్యక్షులు కె.వి. శివప్రసాద్, ప్రిన్సిపాల్ కె. కోటి బాబు మేనేజ్మెంట్ సభ్యులు ఎ. మల్లికార్జున శాస్త్రి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ లో చెత్త నిలువలు తొలగింపు..



**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ డంపింగ్ యార్డ్ లో చెత్త నిలువలు పెరిగిపోవడం కారణంగా జెసిబి సహకారంతో శుక్రవారం పనులు నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు డంపింగ్ యార్డ్ లోని రహదారి బురదమయంగా మారడంతో చెత్త సేకరించే ట్రాక్టర్లు డంపింగ్ యార్డ్ లోపలకి వెళ్లేందుకు సాధ్యపడనందున మార్గమధ్యంలోనే సంబంధంత చెత్త నిలువలు వేయడం వల్ల చెత్త బాగా పేరుకు పోయింది. ముందు భాగం మొత్తం చెత్త నిల్వలుతో నిండు పోవడంతో జెసిబి సహకారంతో చెత్తను డంపింగ్ యార్డ్ చివరి వరకు తోసి వేసే కార్యక్రమాన్ని, లోపలికి వెళ్ళేందుకు అడ్డంగా ఉన్న చెత్త నిలువలు తొలగించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ పనులను మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, ఉప సర్పంచ్ కృష్ణ బాబు, కార్యనిర్వహణ అధికారి ద్రాక్షాయిని పర్యవేక్షించారు.

# విద్యార్థులకు చిల్డ్రన్స్ డే కానుకగా క్రీడా దుస్తులు...




**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎంపీపీ ఎస్ బోర్డు పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ జీవిత విశేషాలను బాలల దినోత్సవ విశిష్టతను ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ ఏ ఎస్ నాయుడు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు.విద్యార్థులంతా స్పోర్ట్స్ డ్రస్సులు ధరించి ధరించి బాలల దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడలలో పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయులు దుస్తులు పంపిణీ పట్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆత్మ నిర్భర్ భారత్ ప్రతి ఇంట స్వదేశీ – ఇంటింటా స్వదేశీ



**టెక్కలి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ టెక్కలి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ ఆధ్వర్యంలో స్థానిక ఒక ప్రైవేట్ కళాశాలలో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంట స్వదేశీ... ఇంటింటా స్వదేశీ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ స్థానిక వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉద్యమంలో భాగస్వాములు అయ్యేవిధంగా ఆలోచన చేయాలి. అదేవిధంగా స్థానిక ఉత్పత్తులను వినియోగించి నట్లయితే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతాయి. స్థానిక అంకురాలను ప్రోత్సహిస్తూ యువత ముందుకు అడుగులు వేయాలని భారతీయ జనతా పార్టీ ఈ స్వదేశీ ఉద్యమాన్ని మరల ప్రారంభించడం జరిగిందని, ఈ ఉద్యమంలో యువత మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాలుపంచుకొని ముందుకు సాగాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వదేశీ కార్యక్రమం కో ఇన్చార్జ్ బైబిల్ రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరి లక్ష్మీనారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీ బూరె నరేంద్ర చక్రవర్తి, పెద్ద లక్షిపురం సర్పంచ్ అభ్యర్థి అన్నేపు ఉమామహేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, రాజారావు, జగన్నాథం, శ్రీను, చిరంజీవి, కిషోర్, నాగేంద్ర, శ్రీను, వంశీ, లక్కీ, తదితరులు పాల్గొన్నారు .

# ఇల్లు లేని నిరుపేదలకు కాలనీ ఇల్లు..

**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరాలని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారి స్థలాల్లోనే కాలనీ కేటాయించడం, ఇల్లుస్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి స్థలాన్ని



మంజూరు చేస్తూ కాలనీ ఇల్లు మంజూరు చేసే కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ప్రవేశ పెట్టిన పేద వాడి సొంత ఇంటి కళ ఆకాంక్ష లో భాగంగ గృహ నిర్మాణ సర్వే సమీక్షా లో భాగంగా శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు నరసన్నపేట పట్టణం దేశవానిపేట సచివాలయం పరిధిలో గల లబ్ధిదారులకు కలిసి నమోదు చేపట్టిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి రావు , సభ్యులు మొయ్యి హరి క్రిష్ణ , దుప్పల పూడి లక్ష్మణ్, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– పి డి ఎస్ ఓ..నందర్పు భాస్కర్**

**అచ్చుతాపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మునగపాక మండలం తిమ్మరాజుపేట లోని డావిన్సీ స్కూల్ లో చదువుతున్న ఒకటవ తరగతి విద్యార్థి జనపరెడ్డి సందీప్ మోక్షిత్ మరణానికి కారణమైన వ్యక్తులను అలాగే స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని కారకులను శిక్షించాలని పిడిఎస్ఓగా డిమాండ్ చేస్తున్నాం. ఏసి రూములు, అద్దాల మేడలు ఉన్నాయని, స్విమ్మింగ్ పూల్, ఆట స్థలాలు ఇలా రకరకాల పేర్లతో విద్యార్థులను ఆకర్షించడానికి లక్షల కోట్ల విద్యా వ్యాపార పాపమే నేడు సందీప్ మృతికి కారణమైంది. ఎన్నో హంగులు, ఆర్భాటాలతో నేషనల్, ఇంటర్నేషనల్ స్కూల్స్ అనే పేరుతో ఎటువంటి జాగ్రత్తలు, రక్షణ చర్యలు తీసుకోకుండా స్కూల్స్ నడుపుతున్నారు. ఒక విద్యార్థి స్విమ్మింగ్ పూల్ లో ఈత కొడుతున్నాడని గమనించకపోవడం ఒక తప్పు, క్లాస్ విద్యార్థులు బస్సు ఎక్కారా లేదా అని గమనించకపోవడం రెండో తప్పు, బస్ వెళ్తుండగా మా తమ్ముడు బస్సులో రావట్లేదని అన్నయ్య గమనించి డ్రైవర్ కి చెప్పిన అతను వెంటనే స్పందించకపోవడం మూడో తప్పు, మా అబ్బాయి స్కూల్ నుండి



రాలేదని స్కూల్ యాజమాన్యానికి, టీచర్స్ కు ఫోన్ చేసిన స్పందించకపోవడం మరో తప్పు, ఇంతటి బాధ్యత రాహిత్యం, పట్టింపు లేనితనం, నిర్లక్ష్యానికి కారణమైన స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు పాటించాలని పిడిఎస్ఓ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థి స్విమ్మింగ్ పూల్ లో చనిపోయాడు కాబట్టి అక్కడి పరిరక్షకుడిదే బాధ్యత అని చెప్పి విషయాన్ని పక్కదారి పట్టించడానికి చూస్తారు ఇది అన్యాయమైనది మొత్తం ఈ సంఘటనకి బాధ్యులుగా స్కూల్ యాజమాన్యంపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలి. విద్యాసంస్థలు నడుపుతున్న తీరు, పాటించాల్సిన జాగ్రత్తలు, కల్పించాల్సిన సౌకర్యాలు అన్ని ఉన్నాయో లేవో విద్యాధికారులు విచారణ చేపట్టాలని, నియమ నిబంధనలతో నడపని విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వమే ఫీజుల నియంత్రణ మండలి ఏర్పాటు చేసి విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతున్నాం. నందారపు భాస్కర్ పిడిఎస్ఓ అధ్యక్షులు డిమాండ్ చేశారు

## శాఖ గ్రంధాలయంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం



**అచ్చుతాపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో ఉన్న గ్రంథాలయంలో58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని అచ్యుతాపురం శాఖా గ్రంధాలయంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ కే కుసుమ కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు బాలల దినోత్సవం సందర్భంగా భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి శ్రీమతి శైలజారాణి పూలమాల వేశారు ఈ సందర్భముగా కుసుమ కుమారి గారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని పాఠశాలలో నేర్చుకున్న విద్యతో పాటు గ్రంథాలయంలో జ్ఞానాన్ని స్ఫూర్తిని కలిగించే పుస్తకాలు ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను గ్రంథాలయ అధికారి ఎల్వి రమణ వివరించారు ఈ కార్యక్రమంలో తిమ్మరాజుపేట గ్రంథాలయ అధికారి డి. కోటేశ్వరరావు అచ్యుత విద్యాసంస్థల ఏవో వై బంగారు రాజు పాఠకులు శివకృష్ణ నరేంద్ర రాజేష్ మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకులు



**దేవరాపల్లి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా సమ్మెద స్కూల్ కమిటీ చైర్మన్ కొమ్ము శివ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు.విద్యార్థులు చాచా నెహ్రూ వేషధారణలో వస్త్రాలు ధరించి ఆకర్షించారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిట్టి పొట్టి చిన్నారులకు స్వాతంత్ర భారత తొలి ప్రధాని, స్వతంత్ర సమరయోధుడు, రచయిత పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని ఆయన మరణానంతరం 1964లో భారత్ ప్రభుత్వం బాలల దినోత్సవం గా ప్రకటించిందని నెహ్రూకి పిల్లలంటే అమితమైన ప్రేమని, పిల్లలు కూడా వారిని చాచా నెహ్రూ అని ముద్దుగా పిలిచేవారని నెహ్రూ చరిత్రను ఉపాధ్యాయులు చిన్నారులకు వివరించారు. చిన్నారులను నెహ్రూ విశేషంగా ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అప్పలనాయుడు, ఉపాధ్యాయురాలు ఎం. బి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఇలో పెట్టుబడిదారుల ఖాతాలు24 కోట్ల (240 మిలియన్) మైలురాయిని దాటాయి

**విశాఖపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా( NSE) మరో మైలురాయిని చేరుకుంది. నవంబర్ 2025 నాటికి ప్రత్యేకమైన ట్రేడింగ్ ఖాతాల సంఖ్య24 కోట్లు (240 మిలియన్లు) దాటింది. ఇది, గత ఏడాది అక్టోబర్‌లో 20 కోట్ల (200 మిలియన్లు)మార్క్‌ను అధిగమించిన తర్వాత కేవలం ఒక సంవత్సరంలో సాధించిన మైలురాయి. ప్రత్యేకంగా రిజిస్టర్డ్పెట్టుబడిదారుల సంఖ్య 12.2 కోట్లకు (అక్టోబర్ 31,2025 నాటికి) చేరింది, సెప్టెంబర్22, 2025 నాటికి 12 కోట్ల (120 మిలియన్లు) ప్రత్యేక రిజిస్టర్డ్ పెట్టుబడిదారుల మైలురాయినిఅధిగమించింది. పెట్టుబడిదారులు వేర్వేరు బ్రోకర్లవద్ద ఖాతాలను కలిగి ఉండవచ్చు, ఇది ఒకే వ్యక్తికి బహుళ క్లయింట్ కోడ్‌లకు దారితీస్తుంది.మహారాష్ట్ర 4 కోట్లకు పైగా ఖాతాలతో (17% వాటా) అగ్రస్థానంలో ఉంది, దీని తరువాత ఉత్తరప్రదేశ్ (2.7 కోట్లు, 11%), గుజరాత్ (2.1 కోట్లు, 9%), పశ్చిమ బెంగాల్ (1.4 కోట్లు,6%) మరియు రాజస్థాన్ (1.4 కోట్లు, 6%) ఉన్నాయి. ముఖ్యంగా, మొదటి ఐదు రాష్ట్రాలు మొత్తంపెట్టుబడిదారుల ఖాతాలలో సుమారు 49% వాటాను కలిగి ఉండగా, మొదటి 10 రాష్ట్రాలు 73% పైగావాటాను కలిగి ఉన్నాయి.

## భవాని విద్యానికేతన్ స్కూల్లో ఘనంగా చిన్నపిల్లల దినోత్సవ కార్యక్రమం



**అచ్చుతాపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో గలశ్రీ భవాని సి బి ఎస్ ఇ స్కూల్ క్యాంపస్‌లో శుక్రవారం చిన్నపిల్లల దినోత్సవం సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడాయి.విద్యార్థులు నృత్యాలు, ఫ్యాన్సీ డ్రస్ ప్రదర్శనలు, మరియు ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించిన కాంతార డాన్స్ కార్యక్రమాలను ఎంతో ఆనందంగా ఆస్వాదించారు.ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు కె మూర్తి ప్రసాద్ , కె. లత ప్రిన్సిపాల్ , శ్రీనివాస్ సుశ్మ విద్యార్థుల ప్రతిభను అభినందించి, వారి ఉత్తమ భవిష్యత్తు కోసం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ భవాని సి బి ఎస్ ఇ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు

## వైఎస్ఆర్సిపి నూతన అధ్యక్షుడు అభినందనలు తెలిపిన కార్యకర్తలు



**రావికమతం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మండల వైఎస్ఆర్సిపి నూతన అధ్యక్షుడిగా నియమించబడిన కంచి పాటి జగన్నాథరావుకు ఈ కార్యకర్తలు శుక్రవారం పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభినందనలు తెలియజేశారు. మండల పరిషత్ వైస్ ఎంపీపీతో పాటు కార్యకర్తలు మండల కేంద్రంలో ఉన్న జగన్నాథరావు ఆఫీసుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా రానున్న కాలంలో పార్టీ పటిష్టతకు వ్యూహ ప్రతి వ్యూహాలు పన్నాలని, ప్రతి కార్యకర్తకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. అధికార పక్షం నుంచి దాడులు ఎదుర్కొంటున్న పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని ఆశభావం వ్యక్తం చేశారు.

## సీఎం సహాయనిది చెక్కును పంపిణీ చేసిన పప్పుల చలపతిరావు



**అచ్చుతాపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం ఖజీపాలెం గ్రామానికి చెందిన అప్పికొండ నాయుడు కుమారుడుకు ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. అందుకుగాను రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపి సీఎం సహాయ నిధి నుండి 10 లక్షల రూపాయల ఎల్ఓసిని మాజీ పార్లమెంటు సభ్యులు పప్పుల చలపతిరావు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ పరిచర్యకులు శ్రీ బోండా జగన్నాథం,రాష్ట్ర కార్యదర్శి రాజన రమేష్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషణ్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, లాలం శ్రీ భరత్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, కాండ్రేగుల సూర్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ దేశం శెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## వోల్ట్రాన్ భాగస్వామ్యంతో టాటా. ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

**అనకాపల్లి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా. ఈవీ, వోల్ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా. ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవాహామీని అందించేలా రూపొందించబడ్డాయన్నారు.



## పేదల ఇళ్ల విషయంలో టీడీపీ కూటమి ప్రభుత్వం రాజకీయం మానుకోవాలి ...

**పాతపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన పేదల ఇళ్లకు సంబంధించిన క్రెడిట్‌ను (ఘనతను) ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కొట్టేయడంపై వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిరుపేదల గృహాల విషయంలో కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం రాజకీయం చేయడం సరికాదని అన్నారు. "జగనన్న హయాంలో లక్షలాది మంది నిరుపేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను, నిర్మించిన ఇళ్లను ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలాలు/ఇళ్లపై కూటమి ప్రభుత్వం పునర్విచారణకు ఆదేశించడం మరియు 'అనర్హులను గుర్తిస్తున్నామనే' పేరుతో వాటిని రద్దు చేసేందుకు ప్రయత్నించడం ఏ మాత్రం సరికాదు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చే గృహాల విషయంలో కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం రాజకీయం చేయడం మానుకోవాలి. జగనన్న పాలనలో ఏ ఒక్కరినీ విస్మరించకుండా, తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలను అందించామని గుర్తు చేశారు. పేదల సంక్షేమానికి అంకితమైన వైఎస్సార్సీపీ ప్రభుత్వ కృషిని వక్రీకరించి, క్రెడిట్‌ను దొంగిలించే ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని అన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**అరకులోయ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతిని పురస్కరించుకుని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు,గిరిజన గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ఎండపల్లివలసలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్‌ఆర్‌ఏ సిఏ) అధ్యక్షురాలు ఉత్సాహంగా, ఉల్లాసంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలు,కళాశాలల్లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు.ఎండపల్లి వలసలో హెచ్ ఆర్ ఏ సి ఏ ఏపీ స్టేట్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ కమ్మిడి. కృష్ణకుమారి కేక్ కట్ చేసి బాలబాలికలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని కె.అరుణ,ఆశ వర్కర్ మణి, పద్మాపురం పంచాయతీ వార్డు మెంబర్ రవి,మహిళా పోలీస్ ఎస్.భవాని తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాల్లో లోతుగెడ్డ

కొత్తూరు నవంబర్ 14(మేజర్ న్యూస్) కొత్తూరు శాఖ గ్రంథాలయం లో శుక్రవారం నిర్వహించిన వారోత్సవాలలో దేశం పార్టీ కి చెందిన మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు పాల్గొన్నారు. గ్రంథాలయాలు పేద బడుగు వర్గాల ప్రజల మేధో సంపత్తిని పెంపొందించడానికి ఉపయోగ పడతాయని అన్నారు.ప్రతీ రోజు పుస్తక పఠనం ద్వారా తమ మేధో సంపత్తిని మెరుగుపరిచడానికి దేవాలయాలు గా నిలుస్తా యన్నారు.ఈ కార్యక్రమంలో దేశం నేత మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు , సమ్మాన ఉదయ్ కుమార్, తెలుగు యువత జనరల్ సెక్రటరీ బూరాడ శంకరరావు, బోర శ్రీరాములు, పడాల వెంకట కృష్ణ, యంపి టి సి ప్రతినిధి గండివలస ఆనందరావు ,యం ఇ ఓ శ్రీనివాసరావు,విజ్ఞాన భారతి ప్రిన్సిపాల్ కలమట శ్రీరాములు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**దుంబ్రిగుడ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** గసభ పంచాయతీ నువ్వగుడలో సీసీరోడ్డు నిర్మాణానికి ఆ పంచాయతీ సర్పంచ్ సునీత కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కంగారుసాల, గసభ గ్రామాల్లో వీధిరోడ్లు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. పంచాయతీ పరిధి గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకే దృష్టిసారించామన్నారు. పంచాయతీ నిధులతోపాటు స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నామని ఆమె తెలిపారు. పంచాయతీ నాయకులు బలరాం, సురేష్ కుమార్, సద్దు, సత్యనారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కన్వీనర్ గా రెడ్డి శంకరరావు..

**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత పదవులు పంపిణీ, ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. నరసన్నపేట నియోజవర్గం బాలసీమ పంచాయితీ బసివలస గ్రామానికి చెందిన రెడ్డి శంకరరావు కు నరసన్నపేట నియోజకవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా,నరసన్నపేట మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీగా రెడ్డి పాపారావును పార్టీ అధిష్టానం నియమించింది. గురువారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ పార్టీ అందించిన బాధ్యతలను క్రమశిక్షణగా నిర్వర్తిస్తూ పార్టీ పటిష్టతకు, పార్టీ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంలో ప్రధాన భూమిక పోషిస్తానని అన్నారు. తమకు అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి శాఖమంత్రి నారా లోకేష్ , కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు , శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి , నియోజవర్గ సమన్వయకర్త బగ్గు అర్చనమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతానికి, కట్టుబడి ఉంటానని అన్నారు. నియోజకవర్గ పార్టీని మరి ఇంత ముందుకి తీసుకువెళ్తానని రెడ్డి శంకర్రావు తెలిపారు.





# ఉత్తమ ఉపాధ్యాయినికి

### : మాజీ ఎమ్మెల్యే సత్కారం

**అరకులోయ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన శెట్టి.రోజారాణికి అరకులోయ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ శెట్టి.పాల్గుణ శుక్రవారం ఘనంగా సత్కరించారు.అరకులోయ మండల కేంద్రంలో గల కంఠాబాంసుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయినిగా విధులు నిర్వర్తిస్తున్న శెట్టి.రోజారాణికి మాజీ ఎమ్మెల్యే బొకేలు అందజేసి శాలువా కప్పి సన్మానించారు. మండలములోని పద్మాపురం గిరిజన గ్రామానికి ఆనుకొని ఉన్న ఓ ప్రైవేటు రిసార్ట్స్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ శాసనసభ్యుడు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినికి సత్కరించి అభినందించారు.ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కారాల్లో భాగంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా శెట్టి. రోజారాణి ఎంపికయ్యారు. భారత విద్యావ్యవస్థ ప్రతిబింబించే బాధ్యత భుజాన వేసుకుంటూ ఈనెల 27వ తేదీ గురువారం నుంచి వచ్చేనెల రెండో తేదీ మంగళవారం వరకు సింగపూర్ విద్యా పర్యటనకు వెళ్ళనున్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన రోజారాణిని సింగపూర్ టూర్ కి తీసుకువెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఈ సందర్భంగా అరకులోయ మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్సీపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ శెట్టి.పాల్గుణ మాట్లాడుతూ ఈ ఏడాది ముగ్గురు గిరిజన ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శెట్టి.రోజారాణి,శెట్టి. రాంబాబు,మొష్య.సత్య రావులను ఈ సందర్భంగా ఆయన అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు,ఆదివాసీ పరిరక్షణ సమితి (ఏపీఎస్) వ్యవస్థాపకుడు చట్టు. మోహన్,ఏపీఎస్ కార్యనిర్వాహక సభ్యులు సమర్థి.నరేష్,కిల్లో.తరుణ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాడి.రమేష్, బలరాం, ఎల్బీ.కిరణ్,పెట్టెలి.సుక్ర, శెట్టి. వెంకట్రావు,బూర్జ. సుందరరావు,బాలకృష్ణ, పట్నాల.రాంబాబు, నాగేశ్వరరావు,భూపతి లెనిన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ మూర్తికి లి గురుబ్రహ్మ అవార్డులి

**నందిగాం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద తామరాపల్లి , ఆంగ్ల భాషోపాధ్యాయుడు మార్పు నారాయణ మూర్తికిలిగురుబ్రహ్మలి రాష్ట్ర అవార్డు వరించింది. విశాఖపట్నం కు చెందిన మదర్ థెరెసా ఫౌండేషన్ వారు ఈ అవార్డును బహూకరించనున్నారు. ఉత్తమబోధన, భక్తిభావం, సమాజసేవలకు గాను ఆయనకు ఈ అవార్డు వరించింది. ఈ నెల 16 వ తేదీన శ్రీకాకుళం బాపూజీ కళామందిర్ లో ఆయనకు ఈ అవార్డు బహూకరించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ కె.కృష్ణమూర్తి గారు తెలియజేశారు. నారాయణ మూర్తికి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## వైభవంగా శాంతిదూత జన్మదిన వేడుకలు



పాతపట్నం మేజర్ న్యూస్: నవంబర్ 14: శాంతిదూత , ఛాఛా జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు విక్టరీ పాఠశాలలో వైభవంగా జరిగాయి. ముందుగా నెహ్రూ చిత్ర పటానికి డైరెక్టర్ అప్పారావు గారు సుమ నివాళి అర్పించి కార్యక్రమం ప్రారంభించారు. మన దేశ మొదటి ప్రధానిగా నెహ్రూ శాస్త్రీయ విజ్ఞానానికి పునాది వేశారని, పిల్లలు చిన్న చిన్న ప్రయోగాలు చేసి విద్య నేర్చుకుంటే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని నెహ్రూ నమ్మేవారని ప్రిన్సిపాల్ శంకర నారాయణ అన్నారు. నెహ్రూ శాంతికాముకులని, చిన్నపిల్లలంటే ఇష్టమని,వారితో ఛాఛా అని పిలిపించుకునేవారని ఏ వో శ్రీనివాస్ అన్నారు. ఆయన శ్రీమంతుడు అయినా దేశం కోసం జైలు జీవితం గడిపారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని డైరెక్టర్ తారకేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, విచిత్ర వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలతో నివాళి

### - 58 వ గ్రంథాలయ వారోత్సవం



**నందిగాం, నవంబర్, మేజర్‌న్యూస్:** శాఖా గ్రంథాలయం నందిగాంలో గ్రంథాలయ అధికారి ఎస్. ఉదయ్ కిరణ్ అధ్యక్షతన బాలల దినోత్సవం జరుపుకున్నారు.ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలల తో నివాళులు అర్పించి నెహ్రూ గారి చరిత్ర కోసం పిల్లలకు వివరించారు.మరియు 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆక్కురాడ చంద్రకళ ,కొన్ని జయరామ్ (నీటి సంఘం అధ్యక్షులు), కొన్ని సతీష్ కుమార్ , మట్టా భవనా కుమార్ , ప్రదీప్ కుమార్ పాణిగ్రహి విచ్చేశారు. అదే విధంగా ఈ దినం జవహర్ లాల్ నెహ్రూ ( భారత దేశపు మొట్టమొదటి ప్రధాని) 136వ జన్మదినోత్సవం సందర్భంగా పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకుంటారు అని తెలిపారు. గ్రంథాలయాధికారి ఎస్.ఉదయ్ కిరణ్ తొలిత విద్యార్థులతో గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకురాలు రాములమ్మ, స్థానికులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల విలీనం యోచన విరమించుకోవాలి

**రావికమతం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయాలన్న ఆలోచన ను విరమించుకోవాలని కన్నంపేట అంగనవాడి టీచర్ సత్యవేణి డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న ప్రీ స్కూల్ పిల్లలు సంఖ్య తగ్గుతుందన్న సాకుతో అంగన్వాడి కేంద్రాలను పాఠశాలల్లో విలీనం చేసేందుకు



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నట్టు సమాచారం అన్నారు దీనిని తమ పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని మండిపడ్డారు. అంగన్వాడి కేంద్రాల్లో సౌకర్యాలు పెంచుతూ ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ తోపాటు తల్లికి వందనం పథకం అమలు చేసి పరిష్కారం చేయాలని ఆమె కోరారు ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి యు సత్తిబాబు కు అందజేశారు.. ఈ వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆమె కోరారు.

# రిలయన్స్ ట్రెండ్స్ సిబ్బంది ఇచ్చా ఫౌండేషన్ లో బాలల దినోత్సవం సంబరాలు



**అచ్యుతాపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** బాలల దినోత్సవం సందర్భంగా రిలయన్స్ ట్రెండ్స్ సిబ్బంది శుక్రవారం ఇచ్చా ఫౌండేషన్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ హెచ్‌ఆర్ మేనేజర్ సతీష్ బేటా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.అచ్చుతాపురం మేనేజర్ రమేష్, చోడవరం మేనేజర్ శివ, అనకాపల్లి మేనేజర్ ధర్మరాజు సహా ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని బాలల కోసం ప్రత్యేకంగా సంబరాలను సాగించారు. అలాగే, మరిన్ని ప్రాంతాల్లో విజయనగరం,( ప్రభుత్వ అంధుల పాఠశాల) అలాగే విశాఖపట్నం( స్ఫూర్తి నిరాధార బాలల ఆశ్రమం), అలాగే శ్రీకాకుళం,( బెహరా మనో వికాస కేంద్రం ) అలాగే కాకినాడ, ( పరివర్తన బాలల సంరక్షణ కేంద్రం) ఈ యొక్క ఆశ్రమంలో రిలయన్స్ ట్రెండ్స్ ఆధ్వర్యంలో స్ఫూర్తితో బాలల ఆశ్రమాల్లో సిబ్బంది వ్యతిరేక కార్యక్రమాలకు తోడు నిలవడం విశేషం.ఈ కార్యక్రమం ద్వారా అనాధాశ్రమంలో ఉన్న పిల్లల సంక్షేమానికి అభిమానాన్ని తెలిపింది. సతీష్ బేటా మేనేజర్ నేతృత్వంలోని సిబ్బంది బాలల కాలేజీ వాతావరణంలో ఆనందాన్నిచ్చే సంబరాలను సక్రమంగా నిర్వహించారు.

# గౌరీ పరమేశ్వరుల సారే ఊరేగింపు



**అనకాపల్లి, నవంబర్, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం శాంతి నగర్ మహిళలు ఆధ్వర్యంలో శుక్రవారం గౌరీ పరమేశ్వరుల సారే ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సారే ఊరేగింపు కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పిండి వంటకాలు, స్వీట్లు తయారు చేసి ఊరేగింపు నిర్వహించారు.

# చినపాచిల హైస్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్‌డే



**రావికమతం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో చిన పాచిల హైస్కూల్లో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు అత్యంత వేడుకుగా నిర్వహించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ, ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు డిబేట్, వ్యాసరచన, డ్రాయింగ్ మ్యూజిక్ చైర్ తదితర పోటీలను నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి డివిజన్ స్థాయి జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన విద్యార్థులను అభినందించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు హెచ్‌ఎం విజయశ్రీ, పేరెంట్స్ కమిటీ సభ్యులు కరణం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



**ఎల్ ఎన్ పేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** లక్ష్మీ నర్సు పేట గ్రామం లోని మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు బాలలను ఉద్దేశించి మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు ను బాలల దినోత్సవం ను నిర్వహిస్తున్నామని,నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని,క్రమశిక్షణ తో చదివి దేశాభివృద్ధికి తోడ్పాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్‌బీ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు, సక్షం జిల్లా కన్వీనర్, సామాజిక వేత్త,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లయన్.డా.ఎం.కె.మిశ్రో, ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి, గ్రామ రెవిన్యూ అధికారి రమణమ్మ, ఉపాధ్యాయులు ఎన్.రామారావు,పి.లక్ష్మణరావు,టి.ఉపేంద్ర, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ,అంగన్వాడీ కార్యకర్తలు, మరియు విద్యార్థి -విద్యార్థినీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.మిశ్రో పాఠశాల లో చదువుతున్న విద్యార్థి -విద్యార్థినీలు కు పర్యావరణహితమైన పౌచ్ లను ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కు ఇద్దరు పిల్లలు నెహ్రూ వేషాధారణ మరియు విద్యార్థినుల ఉపన్యాసం ఎంతగానో ఆ కొట్టుకున్నాయి.

# గ్రంథాలయ జెండా ఆవిష్కరణ

**డుంబ్రిగుడ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** స్థానిక శాఖ గ్రంథాలయ ఆవరణలో 58వ వారోత్సవాలను పురస్కరించుకుని తెదేపా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్ జెండాను ఆవిష్కరించారు. గ్రంథాలయ అధికారిణి సునీత ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో గిరిజన చిన్నారులు గేయలాపానతో వారోత్సవాల ప్రారంభం చేపట్టారు. గ్రంథాలయలు విజ్ఞాన బాండగారలకు వేదికగా నిలుస్తున్నాయని, సద్వినియోగ పరుచుకోవాలని వారు ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ దన్నెరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు భాస్కరరావు, ఓఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి రంగానికి బడ్జెట్ పెంచాలి

: సిఐటియు



**అచ్చుతాపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** అంగన్వాడి సెంటర్లకు ప్రీస్కూల్ పిల్లలతో బలోపేతం చేసి ,అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ పాఠశాల విలీనం ఆపాలని ఈరోజు దిబ్బపాలెం సచివాలయం వద్ద నిరసన తెలియజేసి సచివాలయ కార్యదర్శి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లో ప్రీ స్కూల్ చేసి మూడు నుంచి ఆరు సంవత్సరాలు లోపు పిల్లలను అంగన్వాడి సెంటర్లో ఉండే విధంగా జీవో ఇవ్వాలని ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేసి యూనిఫామ్, టై, బూట్లు, ఇవ్వలని, మెనూ పెంచాలని ఆన్లైన్ పనులు తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు వరలక్ష్మి అరుణ ఆర్ రాము కే సోము నాయుడు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణ మృతి

**– కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్చుతాపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల బీసీ సెల్ అధ్యక్షులు కర్రి వెంకట రమణ శుక్రవారం ఉదయం మరణించారు. వారి భౌతిక శుక్రవారందేహానికి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ నాగేశ్వరరావు సానుభూతి తెలియజేశారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు సెంటర్లలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**నర్సీపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** బాలలదినొశ్చావం సందర్బవం గా శుక్రవారం నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు సెక్టార్లలో ఉన్న అన్ని అంగన్వాడీ సెంటర్స్ లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారని ఐసిడిఎస్ సిడిపిఓ జీవి రమణి తెలిపారు పిల్లలు చే పలు గేమ్స్ నిర్వహించి నిర్వహించి వాళ్లకు బహుమతులు



అందజేశారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్.. కె రామలక్ష్మి.పి అప్పలనర్సా. అంగవాడి.. టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# తెదేపా గూటికి అరుకు ఎంపీటీసీ

డుంబ్రిగుడ, నవంబర్ 14, మేజర్ న్యూస్: అరుకు సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యురాలు లోతుగెడ్డ వరహాలమ్మ తెదేపా గూటికి చేరుకున్నారు అరకులోయ నియోకవర్గ కేంద్రంలో ఆ పార్టీ ఇన్ఛార్జి, ఆర్టీసీ రిజియన్ ఛైర్మెన్ దొన్నుదొర సమక్షంలో ఆమె తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు లోనై పార్టీలో చేరడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యమని ఆమె అన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, అరకు అసెంబ్లీ నియోకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షుడు కొములునాయుడు, నాయకులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలే దేశ భవిష్యత్తు..




**శ్రీకాకుళం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జునైద్ అహ్మద్ మౌలానా, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వారి సూచనల మేరకు గౌరవ కె హరిబాబు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియం నందు మరియు న్యూ సెంట్రల్ హై స్కూల్ నందు న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. పిల్లలకు బాలల దినోత్సవం శు భాకాంక్షలు తెలుపుతూ నేటి బాలలే రేపటి పౌరులని కొనియాడుతూ పిల్లలు సమాజం పట్ల పెద్దవారి పట్ల గురువుల పట్ల భక్తిశ్రద్ధలతో ఉంటూ సమాజం గర్వించదగ్గ పౌరులుగా మెలగాలని పిలుపునిచ్చారు తదుపరి పిల్లలకు అవసరమగు న్యాయపరమైన సలహాలను సూచనలను చెప్పి పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి ఎంతైనా అవగాహన అవసరం అని వాటికి సంబంధించిన చట్టాలను గురించి అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులకు బాలలు స్నేహపూర్వక న్యాయ సేవలు అనే నల్సా వారి స్కీమ్ పై అవగాహన కల్పించారు. అలాగే పిల్లలకు బాల్య వివాహాల చట్టం పైన వచ్చే అసమానతలు గురించి వివరించి వాటిని అరికట్టేందుకు బాల బాలికల నిరాకరణ ఎంతైనా అవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా DSP వివేకానంద, ICDS ప్రాజెక్ట్ ఆఫీసర్, కళాశాల ప్రిన్సిపల్, DCPO రమణ, జి ఇందిరా ప్రసాద్ అద్వకేట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం...



**శ్రీకాకుళం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మధుమేహంపై అవగాహన కల్పిస్తూ ఏటా నవంబర్ 14వ తేదీన ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని నిర్వహిస్తామని ఇంచార్జి వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మేరీ కేథరిన్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శివరంజని జెండా ఊపి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమస్యపై అవగాహన కల్పించేందుకు ఏటా ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు . దీనిద్వారా డయాబెటిస్?పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు .మధుమేహ నివారణ కోసం.. ఓ థీమ్?ని ఫాలో అవుతూ ఉంటారు. అలాగే 2025కు గానూ.."మధుమేహం ముప్పు - అందరికి ఉందని చెప్పు "దీనిలో భాగంగా మధుమేహ సంరక్షణలో అసమానతలను పరిష్కరించడానికి.. అని చెప్పారు. ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు సహకారం అందించడమే లక్ష్యంగా ముందుకు రావాలనేది దీని ఉద్దేశం అని తెలిపారు.ప్యాంక్రియాస్ ద్వారా తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి జరగకపోతే.. లేదా ఇన్సులిన్ ఉత్పత్తిని సమర్థవంతంగా వినియోగించుకోలేకపోవడాన్నే మధుమేహం అంటారు. వైద్యుల సూచనలతో పాటు ఆరోగ్యకరమైన బరువు ఉండడం.. ప్రతిరోజూ అరగటం వ్యాయామం చేయడం, శారీరకంగా చురుకుగా ఉండడం చేయాలి. ఈ సందర్భంగా కార్యాలయంలోని డిప్యూటీ డి. యం.యచ్ .ఓ మేరీ కాథరిన్, షుగర్ పరీక్షా చేయించుకుని షుగర్ పరీక్షలు ప్రారంభించారు ఆ తర్వాత కార్యాలయంలో ఉన్న ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాందాసు,డాక్టర్ రవీంద్ర,డాక్టర్ జి.వి. లక్ష్మి , డాక్టర్ సుజాత, ఎస్ . ఓ రామ్ నాగేశ్వరరావు ,డి.యం.ఓ సత్యనారాయణ డి .పి.ఓ మురళి షుగర్ పరీక్షలు చేయిచుకున్నారు. ఈ కార్యక్రమంలో డి. యం.యచ్ .ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పరీక్షలు చేయించుకున్నారు.

# ధర్మానకు అభివృద్ధి అంటే నచ్చదు..

**- పీ 4 పై ఆయనకు అవగాహన లేదు**

**- శంకర్ ను విమర్శించే స్థాయి ఆయనది కాదు**



**శ్రీకాకుళం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు అభివృద్ధి అంటే నచ్చదని, అందుకే పీ 4 విధానంపై అవగాహన లేని వ్యాఖ్యలు చేస్తున్నారని టిడిపి నాయకులు మండిపడ్డారు. శ్రీకాకుళం నగరం 80 అడుగుల రహదారి టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గొండు శంకర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా ముందుకు వెళుతున్నాయని పేర్కొన్నారు. ఆమదాలవలస, శ్రీకాకుళం ప్రధాన రహదారిని రెవెన్యూ మంత్రిగా ఉండి కూడా ధర్మాన పూర్తి చేయలేకపోయారన్నారు. పీ 4 విధానం అంటే పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం కాదని, ఈ విషయం మంత్రిగా పనిచేసిన ధర్మానకు తెలియదా అని ఎద్దేవా చేశారు. సొంత కుటుంబంలో మనుషులకు పదవులు ఇప్పించుకుంటున్న ధర్మాన సిక్కోలు చరిత్రకారుడైన గొండు శంకర్ ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టిడిపి కోసం ఎన్నికల ముందు పని చేసిన సాధారణ కార్యకర్తలందరికీ పదవులను కట్టబెట్టి గౌరవించిన ఏకైక నాయకుడు శంకర్ అని తెలిపారు. దమ్ముంటే అభివృద్ధి, అవినీతి విషయంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ప్రజల ఆస్తులను తమ ఆస్తులుగా మార్చుకొని కోట్లు కూడబెట్టింది ఎవరో అందరికీ తెలుసునన్నారు. ఇప్పటికైనా ధర్మాన అనవసర విమర్శలు ఆపాలని సూచించారు. లేకుంటే వచ్చే ఎన్నికల నాటికి ఆయన రాజకీయంగా భూస్థాపితం కావడం తధ్యమన్నారు. రథసప్తమిని రాష్ట్ర పండుగ ప్రకటింపజేసి అంగరంగ వైభవంగా నిర్వహించిన ఘనత శంకర్ కు దక్కుతుందన్నారు. శ్రీకాకుళం ఆమదాలవలస రహదారి పనులు ఎవరి హయాంలో పరుగులు పెడుతున్నాయో ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్, విద్య సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎం జె బాబు, చిన్న మరియు మధ్య తరహా కార్పొరేషన్ డైరెక్టర్ ప్రధాన విజయరామ్, నగర పార్టీ అధ్యక్షులు పాండ్రంగి శంకర్, రూరల్ మండల అధ్యక్షులు ముకళ్ళ శ్రీను, అంపోలు పిహెచ్సి చైర్మన్ గొండు వెంకటరమణమూర్తి, పాల్గొన్నారు.

# ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు..



**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్స్ డే, చాచా నెహ్రూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యవరం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు ఒకల రత్నమాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. సత్యవరం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు పాల్గొన్నారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాచాజీ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేసి, భావి భారత పౌరులుగా మంచి బుద్ధులు అలవర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. అనంతరము విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చీడివలస జడ్పీ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు..



**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం చీడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ జన్మదిన వేడుకలను ప్రధానోపాధ్యాయులు డి నరసింగరావు ఆధ్వర్యంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు నెహ్రూ జీవిత విశేషాలను, దేశానికి అందించిన ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు అంటే నెహ్రూ చాలా ఇష్టమని అందుకే బాలల దినోత్సవం నిర్వహిస్తున్నారని విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# బాలలే బావి భారత నిర్మాతలు



నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్: నేటి బాలలే భావి భారత నిర్మాతలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కోడూరు ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మొట్ట మొదటి భారత ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదులలోనే నిర్మించబడుతుందని నెహ్రూ గారి మాటలు అక్షర సత్యమని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, మోహిని, వెంకటరమణ, నారాయణరావు ,శ్రీహరి రావు, శాంతి,హేమలత ,జగన్ , మూల వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, రఫీ ,కళావతి, డోల వసంత రావు, తమరాపు రాంబాబు, సూర్య కుమారి, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అధిక విద్యుత్ బిల్లులు సమస్య పరిష్కరించండి

**- ఐటిడిఏ పీ ఓ కు గిరిజన సంఘం విజ్ఞప్తి**

**కొత్తూరు, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం లో గొట్టిపల్లి, ఇరపాడు గూడ పంచాయతీ ల్లో గిరిజనులకు వస్తున్న అధిక విద్యుత్ బిల్లులు సమస్య తక్షణమే పరిష్కారం చేయాలని సీతంపేట ఐటీడిఏ పీ ఓ స్వప్నిల్ పవర్ జగన్నాద్ కు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న ఆధ్వర్యంలో గిరిజనులు వినతి పత్రం



అందజేశారు. గిరిజనులకు వచ్చిన అధిక బిల్లులు కట్టక పోతే విద్యుత్ లైన్లు కట్ చేస్తామని విద్యుత్ అధికార్లు చెబుతున్నారని వారు పీ ఓ దృష్టికి తీసుకొని వెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు ఉచితం గా ఇస్తామన్న 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కు అర్థం లేదని, గిరిజనులకు వస్తున్న అధిక బిల్లులు సమస్య పరిష్కారం చేసి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయాలనీ వారు కోరారు లేనట్లైతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# టిడిపి కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం

**– టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులుగా చింతకాయల రాజేష్**

**నర్సీపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం నర్సీపట్నం లో స్టార్ హోమ్స్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సుమారు 1800 మంది కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో మండల కమిటీలు, మండల అనుబంధ కమిటీలు, గ్రామ కమిటీలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, మున్సిపాలిటీ వార్డు కమిటీల సభ్యులు ఉన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పార్టీ ప్రెసిడెంట్ గా చింతకాయల రాజేష్, కార్యదర్శిగా లాలం మురళి కృష్ణ, నర్సీపట్నం మండలం సుకల అప్పలనాయుడు, మాకవరపాలెం మండలం అధ్యక్షులుగా ఆర్ వై పాత్రుడు, నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, గొలుగొండ అధ్యక్షులు తారక వేణుగోపాల్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ గారు, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు గారు, జిల్లా జనరల్ కార్యదర్శి లాలం కాశీ నాయుడు గారు పాల్గొన్నారు. కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది: బత్తుల తాతయ్య బాబు ఈ సందర్భంగా బత్తుల తాతయ్య బాబు గారు మాట్లాడుతూ, టీడీపీ కార్యకర్తగా కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ నిజాయితీగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి పనులను గ్రామస్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలందరికీ వివరించాలని కోరారు. మరో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



**– అయ్యన్నకు వెన్నుదన్నుగా నిలిచారు: జ్యోతుల నవీన్**

అనంతరం జ్యోతుల నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు చూపించిన ఆదరణ ఎన్ని జన్మలెత్తినా మర్చిపోలేనని అన్నారు. గత ప్రభుత్వ రాక్షస పాలనలో అయ్యన్న గారికి వెన్నుదన్నుగా ఉన్న మీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎంత పెద్ద వ్యక్తి అయినా తప్పు చేస్తే నేరుగా చెప్పే ఏకైక వ్యక్తి అయ్యన్న గారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు కార్యకర్తల కోసం ఆలోచించే అరుదైన వ్యక్తి విజయ్ అని, రాబోయే రోజుల్లో మీకు నాయకుడిగా వచ్చే వ్యక్తి విజయ్ అని అన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీకి నియోజకవర్గంలో ఎదురుండే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అండగా ఉంటాం: టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ విజయ్ మాట్లాడుతూ, కొంతమందికి పార్టీలో ఒక్కోసారి ప్రాధాన్యత లేకున్నా అందరూ పార్టీకి కట్టుబడుతున్నారని ప్రశంసించారు. తాను సీటు కోసం మూడు దఫాలుగా ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదని, అయినా ఎప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా బయటపడ్డ దాఖలాలు లేవని గుర్తుచేశారు. ప్రస్తుతం పార్టీ పదవులు రాని నాయకులు ఉంటే, వారికి తదుపరి అవకాశం వస్తుందని, ఈ విషయాన్ని అందరూ గమనించుకోవాలని సూచించారు. మన



నాయకులు లోకేష్ గారు ముందుగా కార్యకర్తల గురించే మాట్లాడతారని అన్నారు. గతంలో అయ్యన్నపాత్రుడు గారిని గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టే సమయంలో లోకేష్ గారు తమ కుటుంబానికి భరోసా ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. గత ఎన్నికల్లో కష్టపడ్డ వారందరినీ సత్కరించుకోవాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కలిసి నెలకు ఒక్కసారైనా కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. ఇటీవల పార్టీలో చేరిన నాయకులను కలుపుకు తీసుకెళ్లాలన్నారు. పార్టీలో ఉంటూ వెన్నుపోటు పొడిచిన వారిని క్షమించే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. కార్యకర్తలకు అన్ని విధాల తమ కుటుంబ సభ్యులంతా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. తనకు గత ఎన్నికల్లో ఇతర ప్రాంతంలో పోటీకి అవకాశం వస్తే సున్నితంగా తిరస్కరించానని, మన కార్యకర్తల మీద ఎవరైనా అన్యాయంగా దాడి చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్) పద్ధతికి నిర్ణయిస్తే, దాన్ని ప్రైవేట్‌కు ఇస్తున్నట్టు అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్ ఎమ్ సి అనుమతి లేకుండా మాకవరపాలెం వద్ద నిర్మాణం చేస్తున్న కాలేజీకి, రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన జీవోను చూపించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల నేపథ్యంలో నిర్మాణం ప్రారంభించి మొక్కుబడి తంతు చేశారని విమర్శించారు. కేవలం కార్యక్రమం కోసమే మెడికల్ కాలేజీపై ఆందోళన చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ్ పిలుపునిచ్చారు.

# బిక్ష దాతలకు ఘన సన్మానం



**నక్కపల్లి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన నక్కపల్లి లో అయ్యప్ప, శివయ్య, భవానీ దీక్షాపరులకు శుక్రవారం బిక్ష ఏర్పాటు చేసిన ఆచంట రామకృష్ణ శ్రీమతి కృష్ణవేణి దంపతులు ,రామారావు సహా పి. రామకృష్ణ రాజును ఉపమాక దుర్గా భవానీ పీఠం తరపున ఘనంగా సత్కరించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, మాజీ చైర్మన్ పెంకులరాజు,శ్రీపాద ప్రణవ్ రాం, పండుశర్మ, కోసూరి శ్రీను, డాక్టర్ కిషోర్ కుమార్,గురుభవానీ దవరసింగి రాంబాబు, నరిశే హరి ప్రసాద్ తదితరులు అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించారు.

# ఏబీఎన్ పబ్లిక్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు

**పరవాడ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 85 వ వార్డు ఏ.బి.ఎస్ పబ్లిక్ పాఠశాల లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు విచిత్ర వేషధారణ, క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు పి.ఎం కొండయ్య తిరుపతమ్మ మాట్లాడుతూ భారతదేశ



తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజుగా, ఆయన పిల్లల పట్ల చూపిన ప్రేమ, విద్య మరియు సంక్షేమం కోసం చేసిన కృషికి గుర్తుగా జరుపుకుంటారు అని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపల్ యు. పద్మజ పాఠశాల డైరెక్టర్ యు దీపక్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ ఆర్ ఎస్ ఈశ్వరరావు మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# చిరు ధాన్యాలు పై మొగ్గు చూపుతున్న పల్లె వాసులు

**– పాత ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలి**

**– వెలుగు ఏ పీ ఎం మంగ**



**నర్సీపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం తామరం నందు అరుణోదయ చిరు ధాన్యాల ప్రొడక్ట్స్ షాపును యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రారంభించడం జరిగింది. వెలుగు ఏ పి ఎం .మంగ మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, మన పెద్దలు 90 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల వరకు బ్రతికారంటే ఈ చిరు ధాన్యాలే కారణమని, రసాయనక ఎరువులు కాకుండా సేంద్రీయ ఎరువులతో పండించిన పంటను పూర్వీకులు తినేవారని, ప్రస్తుతం అందరూ ఫాస్ట్ ఫుడ్ తినడానికి అలవాటు పడ్డారని, అందులో పల్లె వాసులు కూడా అలవాటు పడ్డారని ,ఈ అలవాట్లను మార్చుకుంటే ఆరోగ్యం మన సొంతమవుతుందని తెలిపారు. మాకవరపాలెం ఎఫ్ పి ఓ సీఈఓ సూరిబాబు మాట్లాడుతూ కరోనా వచ్చిన తర్వాత ప్రజలందరికీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలనే ఆలోచన వచ్చిందని, పాత ఆహారపు అలవాట్లను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలుసుకున్నప్పటికీ ఎలా ఉపయోగించాలో తెలియక సతమతమవు తున్నారని, ఈ తరుణంలో అరుణోదయ చిరుధాన్యాల ప్రొడక్ట్స్ ద్వారా చిరు ధాన్యాలతో అనేక రకాల వంటలు చేసుకునే పరిస్థితులలో లేనందువల్ల ఈ మాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, నూటికి 20 శాతం మంది ప్రజలు ఆసుపత్రికి వెళుతున్నారని, 80 నుండి 90 శాతం ప్రజలు ఆరోగ్యంగా జీవించాలంటే ఇటువంటి చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను తినాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హరిబాబు, వెంకునాయుడు , శ్రీను, ఆడారి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసేందుకు 52 మందితో మత్స్యకారులు కమిటీ



**నక్కపల్లి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** బల్క్ డ్రగ్ పార్క్ గురించి ముఖ్యమంత్రిని కలిసేందుకు మత్స్యకారులంతా 52 మందితో ఒక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. బల్క్ డ్రగ్ పార్క్ నిరవధిక రిలే ధీక్ష 62 రోజులకు చేరికుంధి.శుక్రవారం గ్రామం లో మత్స్యకారులందరు సమావేషమై బల్క్ డ్రగ్ పార్క్ కొరకు, ఇప్పటి వరకు మత్స్యకారుల పై నమోదు చేసిన కేసులు గురించి ప్రభుత్వము తో చర్చించు టకు కమిటి ఎర్పాటు చేసామ ని వారు తెలిపారు. ఈ జాబితాను ఆర్డీవో రమణ,తహశీల్దార్ నరసింహంహ మూర్తి సమక్షం లో అందజేశారు. హోం మంత్రి అనిత, కలెక్టర్కు తెలియజేసి, సీఎం చంద్రబాబును కలిసేందుకు అపాయింట్మెంట్ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమ%శీ% లో వైసీపీ నేత వీసం రామకృష్ణ,జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, పిక్కితాతీలు, సీఐలు జే.మురళి, అప్పన్న తదితరులు ఉన్నారు.

# ఐవిఆర్ఎస్ కాల్స్ పై అవగాహన

**మెలియాపుట్టి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలం గొప్పిలి గ్రామంలో ఐవిఆర్ఎస్ కాల్స్ పై డిఎల్పిఓ ఐ.వి రమణ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఇంటింటికీ వెళ్లి ఐవిఆర్ఎస్ కాల్స్, ఫ్రైడ్ డ్రై డే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రతి



ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వాడుకనీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తి స్వరూపాలు



**- ఘనంగా శాఖా గ్రంధాలయంలో ప్రారంభమైన వారోత్సవాలు**

**టెక్కలి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తి స్వరూపాలని కూటమి నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సంభాన వీధి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని బి రూపవతి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ భారత దేశ తొలి ప్రధాని నెహ్రూ దేశానికి చేసిన సేవలను గురించి పిల్లలకు వివరించారు. నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తులని అన్నారు. గ్రంథాలయాలను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారు. గ్రంథాలయ సేవలను యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించి విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ, టిడిపి నాయకులు దల్లి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి రెయ్య ప్రీతేష్ చంద్ర, కార్యదర్శి పీపుల్ పరిదా, బిజెపి నాయకులు బూరి నరేంద్ర చక్రవర్తి, శాసనపురి శీను, హెచ్‌ఎం జి మోహన్, లైబ్రేరియన్ జి ప్రసాద్ మాస్టర్, పీజీ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ ఎస్ కిరణ్, జనసేన కార్యకర్త అట్టాడ శ్రీధర్, ఆర్టీసీ సూపర్వైజర్ ఆర్ ప్రసాద్, గ్రంథాలయ సహాయకరాలు అమ్మనమ్మ, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఫలితాలతో ప్రజా అభిప్రాయం తేటతెల్లం..

**- డబుల్ ఇంజన్ సర్కారుపై నమ్మకం**

**- 2029 ఎన్నికల్లో దేశం మొత్తం ఇలాంటి ఫలితాలే**

**- వైఎంసిఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు**



**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ కు చెందిన శిమ్మ సాత్విక్ అండర్ 14 జిల్లా స్థాయి టీం లో పాల్గొని తూర్పుగోదావరి జిల్లా జట్టుపై శుక్రవారం జరిగిన మ్యాచ్లో 71 బాల్స్ ఆడి సెంచరీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా నరసన్నపేట వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు అభినందనలు తెలియజేశారు. శిమ్మ సాత్విక్ అత్యుత్తమ క్రికెట్ క్రీడాకారుడుగా రాణిస్తున్నాడని, ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తనదైనశైలి లో ముందుకు దూసుకుపోతున్నారని చిట్టిబాబు వ్యాఖ్యానించారు..

**- బీహార్ ఎన్డీఏ కూటమి విజయం అభినందనీయం**

బీహార్ ఎన్నికల ఫలితాలుపై గొద్దు చిట్టిబాబు మాట్లాడుతూ ఎన్డీఏ సర్కార్ అనుకూలంగా ప్రజా తీర్పు ఇవ్వడం డబల్ ఇంజను సర్కారుపై మోదీ నాయకత్వంపై ప్రజా విశ్వాసం బయటపడిందని, రాబోయే ఎన్నికల్లో కూడా ఎన్డీఏ కూటమి పక్షాలే విజయం సాధిస్తాయనే నమ్మకాన్ని ఈ ఫలితాలు సూచిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర కూడా పోషించలేక దేశంలో తుడిచిపెట్టుకుపోయింది అని ఆయన అన్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రజా పోరాటాలతో విశ్వాసాన్ని పొందాలి గాని, లేనిపోని ఆరోపణలతో నిందలు వేసి ప్రజా విశ్వాసాన్ని కోల్పోరాదని సూచించారు. విశాఖ సమ్మెట్ ఫలితముగా రాష్ట్రంలో అనేక పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని యువత భవిష్యత్తుకు రాష్ట్ర అభివృద్ధికి మూలాధారమైన పరిశ్రమలు డబుల్ ఇంజన్ సర్కార్ పై నమ్మకముతో, మోడీ చంద్రబాబు నాయకత్వం పై ఉన్న విశ్వాసముతో వస్తున్నాయని, నిరుద్యోగ యువతకి ఉపాధి కలుగుతుందని చిట్టి బాబు అన్నారు. 2029 ఎన్నికల్లో కూడా ఎన్డీఏ భాగస్వామి పార్టీలకు ప్రజలు ఘనవిజయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రస్తుత పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయని చిట్టిబాబు అన్నారు.

# జ్ఞాన జ్యోతిలో ఘనంగా బాలల దినోత్సవం..



**నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞానజ్యోతి పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణలతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో సందడిగా బాలల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. అందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# త్రాగునీటికై మరో రోజు ఆగండి..!

**- పట్టణ ప్రజలకు తప్పని దాహార్తి..**

నరసన్నపేట, నవంబర్ 14, మేజర్‌న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు ఆదివారం వరకు తప్పేటట్లు లేదు. దేవాది పంప్ హౌస్ వద్ద మెయిన్ పైప్ లైన్ లీక్ అవ్వడంతో స్థానిక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామపంచాయతీ పైప్లైన్ మరమ్మతు పనులను నిర్వహిస్తున్నారు.



గ్రామపంచాయతీ సిబ్బంది ఈ పనులు శనివారం కూడా నిర్వహించి, పనులు పూర్తయితే ఆదివారం నాటికి నీటి సరఫరా పునరుద్ధరిస్తామని ఈవో పల్లి. ద్రాక్షాయిని తెలియజేశారు. గ్రామపంచాయతీ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయి. దేవాది నుండి నరసన్నపేట పట్టణానికి నీటి సరఫరా చేసే పైప్ లైన్ మరమ్మత్తులకు గురికావడం సదా మామూలుగానే మారింది. మూడు రోజులపాటు గ్రామపంచాయతీ ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయకపోవడం ప్రజలు తీవ్ర ఆవేదన గురవుతున్నారు. త్రాగునీటిని కూడా సరఫరా చేయలేని గ్రామపంచాయతీ, పారిశుధ్య నిర్వహణలో కూడా చేతులెత్తేసిందని పట్టణ ప్రజలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. గాంధీనగర్ నాలుగు ప్రాంతంలో వారానికి మూడు రోజులు మాత్రమే చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజలు తెలియజేశారు.

# వైభవముగా అయ్యప్ప స్వామి పడిపూజ



**మెలియాపుట్టి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని పెద్ద లక్ష్మీపురం గ్రామంలో కన్నె స్వామి బైపోతు ఉదయ్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ శుక్రవారం ఘనముగా నిర్వహించారు. కన్నె స్వామి బైపోతు ఉదయ్ కుమార్ స్వామి ప్రత్యేకంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం వందలాదిమంది అయ్యప్ప స్వాములకు ,భవాని మాతలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి గురు స్వామి తామాడ భాస్కరరావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అంబలం పూజలులో అయ్యప్ప స్వాములు,భవాని మాతలు, భక్తులు అయ్యప్ప స్వామి పూజలతోపాటు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ భారత్ ప్రతి ఇంట స్వదేశీ - ఇంటింటా స్వదేశీ



**టెక్కలి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ టెక్కలి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ ఆధ్వర్యంలో స్థానిక ఒక ప్రైవేట్ కళాశాలలో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంట స్వదేశీ... ఇంటింటా స్వదేశీ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ స్థానిక వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉద్యమంలో భాగస్వాములు అయ్యేవిధంగా ఆలోచన చేయాలి. అదేవిధంగా స్థానిక ఉత్పత్తులను వినియోగించి నట్లయితే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతాయి. స్థానిక అంకురాలను ప్రోత్సహిస్తూ యువత ముందుకు అడుగులు వేయాలని భారతీయ జనతా పార్టీ ఈ స్వదేశీ ఉద్యమాన్ని మరల ప్రారంభించడం జరిగిందని, ఈ ఉద్యమంలో యువత మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాలుపంచుకొని ముందుకు సాగాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వదేశీ కార్యక్రమం కో ఇన్చార్జ్ బైబిల్ రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు నడుపురి లక్ష్మీనారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీ బూరె నరేంద్ర చక్రవర్తి, పెద్ద లక్షిపురం సర్పంచ్ అభ్యర్థి అన్నేపు ఉమామహేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, రాజారావు, జగన్నాథం, శ్రీను, చిరంజీవి, కిషోర్, నాగేంద్ర, శ్రీను, వంశీ, లక్కీ, తదితరులు పాల్గొన్నారు .

# మృతి చెందిన జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి




**- ఏజీపీ డివి వివేకానంద**

**- సీనియర్ జర్నలిస్ట్ మృతికి టెక్కలి ప్రెస్ క్లబ్ ఘన నివాళులు**

**టెక్కలి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని సీనియర్ న్యాయవాది ఏజీపీ డివి వివేకానంద వ్యక్తపరిచారు. ఇటీవల సీనియర్ జర్నలిస్ట్ పలు సంస్థలలో పనిచేసిన చౌదరి లక్ష్మణరావు మృతి పట్ల టెక్కలి ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే టెక్కలి శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మరియు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీపీ వివేకానంద మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రజా సమస్యలను తెలియజేస్తూ ప్రభుత్వానికి వారధిగా నిలుచున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఈ సమావేశంలో ముందుగా చౌదరి లక్ష్మణరావు చిత్రపటానికి ఏజీపీ వివేకానంద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులందరూ పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ లక్ష్మణరావు లాంటి సీనియర్ పాత్రికేయులు మృతి చెందడం పాత్రికేయ లోకానికి తీరని లోటని అన్నారు. ఆయన మృతికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి నర్సిపురం శేఖర్, సుంకు గోపీనాథ్, అట్టాడ శ్రీధర్, రఘురాం, జర్జన రాంజీ, దుప్పల శ్రీనివాసరావు, రంగబాబు, రాజశేఖర్, చంద్ర, బుజ్జి, రామారావు, రమేష్, తేజ, హరి, పాపారావు, భాస్కరరావు, సంజయ్, ఈశ్వరరావు మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ బాలలకు గీతంలో ఉచిత దంత పరీక్షలు



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** బాలల దినోత్సవ సందర్భంగా నగరంలోని వేపగుంట వద్దగల గ్రేషియస్ జస్ట్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ అనాధ పాఠశాలల బాలలకు గీతం దంత కళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం దంత సంరక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, దంతాల ప్రాధాన్యతపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దంత వైద్యులు సమక్షంలో బాలల దినోత్సవ వేడుకలలను జరిపి పండ్లు, కేక్‌లను పంచారు. ఈ సందర్భంగా దంతవైద్యులు బాలలకు నోటి ఆరోగ్యం ప్రాధాన్యతను, ఆహారం తీసుకున్న అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తలను వివిధ ఛార్టులు, వీడియో చిత్రాలు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నరసింహారావు మాట్లాడుతూ నగరంలోని పాఠశాలలో ఏడాది పొడవునా "శిశు గీతం" పేరిట ప్రత్యేక దంత వైద్యశిభిరాలను నిర్వహిస్తూ వస్తున్నామని, బాలల దినోత్సవం రోజున అనాధ బాలలకు గీతం దంతకళాశాలకు ఆహ్వానించి వారి సమక్షంలో దంత సంరక్షణ, బాలల దినోత్సవం జరపడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో చిన్నపిల్లల దంత వైద్య విభాగం (పెడోడాంటిక్స్) అధిపతి డాక్టర్ సి.శ్రీనివాస కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ పి.జయలక్ష్మి, డాక్టర్ బి.నళిని, డాక్టర్ పి.కోమలి, డాక్టర్ సి.హెచ్.పద్మజ, డాక్టర్ బి.శాంతి తదితరులుతో పాటు పి.జి వైద్య విద్యార్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలలకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

# ఏయూతో సైయంట్ సంస్థ ఎంఓయూ



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం తో సైయంట్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, సైయంట్ సంస్థ ప్రెసిడెంట్- హెడ్, కార్పొరేట్ పంక్షన్స్ డాక్టర్ పి.ఎన్.ఎస్.వి నరసింహం సంతకాలు చేశారు. అనంతరం ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా తమ విశాఖపట్నం కేంద్రంలో సైయంట్ సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ (సీఓఈ), ఇన్నోవేషన్ లాబ్ని ఏర్పాటు చేయనుంది. దీనిలో భాగంగా ఏయూతో సైయంట్ కలసి పనిచేయాలని నిర్ణయించింది. ఏయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, జియో ఇంజనీరింగ్ విభాగాలతో వివిద అంశాలలో కలసి పనిచేయనుంది. ఏయూలో ప్రతిభావంతులైన విద్యార్థులకు పెయిడ్ ఇంటర్న్ షిప్లను సైయంట్ సంస్థ తమ ఇన్నోవేషన్ లాబ్లలో అందిస్తుంది. సైయంట్ సంస్థ ప్రత్యేక నిపుణుల ప్రసంగాలను ఏర్పాటు చేసి అత్యాధునిక సాంకేతికతలపై అవగాహన కల్పిస్తుంది. అవసరమైన అంశాలలో ఏయూ పరిశోదకులు, ఆచార్యుల సహకారాన్ని స్వీకరిస్తారు. సైయంట్ సంస్థ నిర్వహించే హ్యాకథాన్లలో ఏయూ విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో సైయంట్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సిపి ఆరో వార్డు అధ్యక్షుడుగా పోతిన ప్రసాద్ నియామకం

**- భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి చిన్న శ్రీను రాకతో పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు.**

**- అనతికాలంలోనే వైసిపిలో తనకంటూ ఒక ప్రత్యేకతను పొంది పార్టీని బలోపేతం చేస్తున్న పోతిన ప్రసాద్**

**- పార్టీ ఇచ్చిన గుర్తింపుతో వార్డులో వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై గళమెత్తే అవకాశం లభించింది - పోతిన ప్రసాద్**





**మధురవాడ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం జివిఎంసి ఆరో వార్డు వై ఎస్ ఆర్ సి పి అధ్యక్షుడు గా అనూష క్యాటరింగ్ అధినేత పోతిన ప్రసాద్ ను నియమించినట్లు వై ఎస్ ఆర్ సి పి కేంద్ర కార్యాలయం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల జారీ చేశారు. ఈ సందర్భంగా పోతిన ప్రసాద్ మాట్లాడుతూ వైసిపిలో ఆరో వార్డు అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పజెప్పినందుకు ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి చిన్న శ్రీను కి, ఆయన తనయురాలు సిరమ్మకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ అప్పజెప్పిన బాధ్యతకి కట్టుబడి ఉంటానని పార్టీ గెలుపు కొరకు ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా మజ్జి చిన్న శ్రీను రాకతో భీమిలి నియోజకవర్గం వైసీపీ క్యాడర్లో మంచి జోష్ నింపుకుందని ఆయన పేర్కొన్నారు. ఇదే జోష్ తో ఆయనతో కలిసి ముందడుగు వేసేందుకు వార్డు అధ్యక్షులు పదవి తో మరింత ఉత్సాహాన్ని తమలో నింపిందని తెలిపారు. పార్టీ గెలుపు కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందనీ తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కొరకు వార్డులో నిరంతరం పార్టీని బలోపేతం చేసి గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఆరో వార్డులో వైసిపి గెలుపు కొరకు ఏ విధమైన కృషి చేశామో అంతకు రెట్టింపు అంతకు రెట్టింపు ఉత్సాహంతో పార్టీ గెలుపు కొరకు పాటుపడతానని పోతిన ప్రసాద్ తెలిపారు. ఆరో వార్డు అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు వార్డు సహచర నాయకులు అందరికీ అభినందనలు తెలియజేస్తూ వార్డులో ఏ వైసీపీ నాయకులకి కష్టం వచ్చినా తక్షణమే ముందుంటానని పోతిన ప్రసాద్ తెలిపారు.

# భీమిలి లో కాంగ్రెస్ నేత ఎం.వి.వి. సత్యనారాయణకు ఘన సన్మానం



**భీమునిపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** భీమిలి బ్యాంకు కాలనీలో 'వోట్ చోర్ గద్దీ చోడ్ ' అనే కార్యక్రమం లో సంతకాల సేకరణలో అత్యధిక సంఖ్యలో సంతకాలు సేకరించిన కాంగ్రెస్ నాయకుడు పద్మనాభం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.వి.వి. సత్యనారాయణను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా భీమిలి ఇంచార్జ్ సవరవిల్లి రామకృష్ణ మాట్లాడుతూ, భీమిలి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకొచ్చి సహకరించడంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని, పార్టీ బలోపేతం దిశగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీకాకుళం ఇంచార్జ్ మరియు ఏపీసీసీ జనరల్ సెక్రటరీ గాదం. మహేష్ మాట్లాడుతూ కార్యకర్తల సమిష్టి కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. భీమిలిలో పార్టీని మరింత శక్తివంతం చేసేందుకు అందరూ ఏకతాటిపై కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు లయన్ హాసిని వర్మ సమక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై సమావేశం జరిగింది. రామకృష్ణను పార్టీ తరపున శాలువాతో ఆయన ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రెడ్డి మధుసూదన్, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతమ్, భీమిలి మత్స్యకార చైర్మన్ పొట్టి రజనీకాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లా మహిళా విభాగం ఉపాధక్షురాలుగా చేకూరి రజని నియామకం



**మధురవాడ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లాలో వైస్సార్సీపీ జిల్లా కమిటీ సభ్యుల జాబితాను వెల్లడించారు. ఈ జాబితాలో మధురవాడ కు చెందిన 7వవార్డ్ మహిళా అధ్యక్షురాలుగా సక్రమంగా భాద్యతలు నిర్వహించిన చేకూరి రజని విశాఖ జిల్లా మహిళా విభాగం ఉపాధక్షురాలుగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేకూరి రజని అనే నాకు విశాఖ జిల్లా మహిళా విభాగం ఉపాధక్షురాలుగా పార్టీ పదవి ఇచ్చినందుకు ముందుగా వైస్సార్సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైస్ జగన్మోహన్ రెడ్డికి, నాపై నమ్మకం వుంచి ఈ పదవికి నా పేరును ప్రతిపాదించిన భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను)కి, ప్రతిపాదనను అమోదించిన విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజుకి, నన్ను ప్రోత్సహించిన రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణికి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పెడాడ రమణి కుమారికి మరియు 7 వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావుకి, వైస్సార్సీపీ పార్టీలోకి నన్ను తీసుకువచ్చిన ఎస్ ఈ సి మెంబెర్ పోతిన హనుమంత రావుకి మరియు నన్ను అభిమానించి ఆశీర్వదించే నా వైస్సార్సీపీ కుటుంబ సభ్యులకు పేరు పేరునా నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. నేటినుండి నాకు ఇచ్చిన ఈ పదవితో పార్టీ పట్ల నా బాధ్యతను మరింత పెంచింది. పార్టీ బలోపేతానికి విధేయతతో శక్తీవంచన లేకుండా కృషి చేస్తాను అని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను అని ఆమె అన్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన బిజెపి అధ్యక్షురాలు



**పద్మనాభం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని జిల్లా బిజెపి అధ్యక్షులు పరశు రామరాజు నాయకత్వంలో, పద్మనాభం మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నం వచ్చిన కిరణ్ కుమార్ రెడ్డిని శుక్రవారం విశాఖ జిల్లా బిజెపి కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం బహుకరించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా బిజెపి అధ్యక్షులు పరశురామరాజు, జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శీరపు రామలక్ష్మి, పద్మనాభం మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి, ఆనందపురం మండల బిజెపి అధ్యక్షురాలు పిల్లా విజయ, మండల పార్టీ సీనియర్ నాయకుడు పిల్ల సూర్యనారాయణ, పద్మనాభం మండల బిజెపి ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సిరపురపు వెంకటరావు, ట్రెజరర్ చప్ప నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఏం పీ పీ స్కూల్ ఆనందపురం లో చైల్డ్రెన్స్ డే సంబరాలు



**ఆనందపురం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ఆనందపురం గ్రామం ఏం పీ పీ స్కూల్ లో చైల్డ్రెన్స్ డే పురస్కరించుకొని స్కూల్ లో ఛ ఛ నెహ్యూరు చిత్ర పటానికి పుల మల వేసి నివాళులు అర్పించారు అదే విధంగా పిల్లలకు మ్యూజికల్ చైర్ స్కేపింగ్ తదితర ఆటల పోటీలు సంస్కృత కార్యక్రమంలో విద్యార్దులు అందరూ ఆనందంగా పాల్గోన్నారు ఈ యొక్క కార్యక్రమంలో హెచ్ఎం పి పైడిరాజు టీచర్స్ కె సుబ్బలక్ష్మి జి ఏ ప్రవీణ యు ఉదయ రాణి పి వరలక్ష్మి పాల్గోన్నారు.

## ఋషికొండ టీటీడీ దేవాలయంలో వైభవంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు



**మధురవాడ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం (టిటిడి)లో తృతీయ పవిత్రోత్సవాలు శ క్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులు పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా శ క్రవారం సాయంత్రం అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. సఖల దేవతలను ఈ పవిత్రోత్సవాలకు ఆహ్వానం పలికే క్రమంలో ముంద ఎగా విశ్వక్షేణునికి పూజలు నిర్వహించారు. తదుపరి అంకురార్పణ కా ర్యక్రమం నిర్వహించారు. అదే విధంగా శనివారం పవిత్ర ప్రతిష్ఠ. శ్నపన తిరుమంజనం, ఆదివారం మద్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకు పవిత్ర సమర్పణ. సోమవారం సాయంత్రం 6గుల న ఎండి. 8. గం.ల వరకు పూర్ణాహుతి, నిర్వహించనున్నామని, అదే విధంగా మూడు రోజులు పాటు ఉదయం 10:30 ని.ల నుండి 11.30 నిల వరకు శ్నపన తిరుమంజనం నిర్వహించనున్నామని ఆలయ ఏఈఓ జగన్మోహనాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ అడ్వైజర్లు, టిటిడి లోకల్ బాడీ సలహాదారుడు పట్టాభిరామ్, సూపరిన్టెండెంట్ వెంకటరమణ, వేద పండితులు,ఇనిస్పెక్టర్లు శివకుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన పరీక్షలు లో ప్రతిభ కనబరిచిన సాయి రవీంద్ర స్కూల్ విద్యార్థులు..



**భీమునిపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ, హిందీ పరిచయ్, ప్రాథమిక, మధ్యమ పరీక్షలు లో సాయి రవీంద్ర స్కూల్ విద్యార్థులు 32 మంది ప్రధమ శ్రేణి లో ప్రతిభ కనబరిచారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పరీక్షలుకి శిక్షణ ఇచ్చిన హిందీ టీచర్ చిప్పాడ.పార్వతి ని స్కూల్ కరెస్పాండంట్ బోగేల. కృష్ణ, ప్రిన్సిపాల్ వాండ్రసి. సతీష్ లు అభినందించారు. అనంతరం స్కూల్ కరెస్పాండంట్ బోగేల కృష్ణ, ప్రిన్సిపాల్ వాండ్రసి సతీష్, హిందీ టీచర్ పార్వతి చేతులు మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ స్కూల్లో బాలల దినోత్సవం



**ఆరిలోవ, నవంబర్ 14, మేజర్ న్యూస్:** స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పుర స్కరించుకొని జీవీఎం సీ, 10 వ వార్డు లో గల ప్రభుత్వ ఎంపీ పీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి హెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి హెచ్ రామకృష్ణ మాట్లాడుతూ బాల బాలికలు ఉన్నత స్థితిలోకి వచ్చి తల్లి దండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలన్నారు. చదువుని అశ్రద్ధ చేయవద్దని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇ. త్రివేణి, డీ.కే దుర్గ, కె. సూర్య, కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఐఐ సదస్సు పేరుతో మండలంలో అధికారులు మాయం

➢వారం రోజులుగా ఎక్కడి ఫైల్స్ అక్కడే పెండింగ్

➢అధికారులు లేక నత్తనడకన సాగుతున్న అనంతుని దీపోత్సవం ఏర్పాట్లు



**పద్మనాభం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** పెట్టుబడులే లక్ష్యంగా సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్-2025 ను నవంబర్ 14, 15వ తేదీలలో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సందర్భంగా పద్మనాభం మండలంలో ఉన్న ముఖ్య అధికారులతో సహా గ్రామ సచివాలయాలలో ఉన్న అధికారులను కూడా ఈ సమ్మిట్ పేరుతో ప్రజలకు అందుబాటులో లేకుండా చేశారు.మండల కేంద్రంలో ఉన్న అన్ని శాఖల అధికారులను ఇటువంటి సదస్సులు నిర్వహించే సమయంలో,అధికారులను ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారనే విమర్శలు వెల్లు వెతుతున్నాయి. అధికారులు అందుబాటులో లేకపోవడంతో వారం రోజులుగా ఎక్కడి ఫైల్స్ అక్కడే పెండింగ్ లో ఉండిపోయాయి. ముఖ్య అధికారులు కార్యాలయాలలో ఉన్న సమయంలోనే క్రిందిస్థాయి ఉద్యోగులు సమయపాలన పాటించలేని పరిస్థితి ఉంది. అలాంటిది అధికారులు లేని సమయంలో చాలామంది క్రింది స్థాయి ఉద్యోగులు విధులకు దుమ్మా కొట్టే పరిస్థితి నెలకొంది. వాళ్లకి నచ్చిన సమయంలో వచ్చి, నచ్చిన సమయంలో వెళుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వాళ్ల అవసరాలు నిమిత్తం వచ్చిన సమయంలో అధికారులు ఎవరూ అందుబాటులో లేరని, వైజాగ్ సమ్మిట్ లో ఉన్నారని క్రింది స్థాయి ఉద్యోగులు ప్రజలకు వివరణ ఇస్తున్నారు. మరీ ముఖ్యంగా నవంబర్ 19వ తేదీన శ్రీ అనంత పద్మనాభస్వామి దీపోత్సవంను పురస్కరించుకొని భారీగా ఏర్పాట్లు కొనసాగుతున్న సమయంలో, ఆ ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిన అధికారులు అందుబాటులో లేకపోవడంతో పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. దీపోత్సవం నిర్వహణకు చాలా తక్కువ సమయం ఉండడంతో,ఎక్కడి పనులు అక్కడ తిష్ట వేసాయి. ఇటువంటి తరుణంలో అధికారులెవరు అందుబాటులో లేకపోవటంతో స్థానిక ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొంది.నవంబర్ 17 వ తేదీ నుండి వర్షాలు కూడా పడే అవకాశం ఉండటం తో, అనంతుని దీపోత్సవం కు



మరిన్ని ఏర్పాట్లు చెయ్యవలసిన అవసరం ఉందని, అధికారులెవరు అందుబాటులో లేకపోవడంతో ఏర్పాట్లు అన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయినట్లు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో సదస్సుల పేరుతో అధికారులును మండలంలో అందుబాటులో

# మోడ్రన్ లైటింగ్ ను ప్రారంభించిన మేయర్



**విశాఖపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రతి వీధిలైటు వెలిగేలా చర్యలు చేపట్టడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన భీమిలి నియోజకవర్గం 98 వ వార్డు లోని పాత గోశాల జంక్షన్ నుండి అడివివరం జంక్షన్ వరకు ఏర్పాటు చేసిన ఆధునిక విద్యుత్ దీపాలను భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ పీ.వీ. నరసింహం లతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి విశాఖను అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. 8వ జోన్ లో 98 వ వార్డులో పాత గోశాల జంక్షన్ నుండి అడివివరం జంక్షన్ వరకు సుమారు రూ. 137.4 లక్షల జీవీఎంసీ నిధులతో ఏర్పాటు చేసిన ఆధునిక విద్యుత్తు దీపాలను ప్రారంభించామన్నారు. అనంతరం భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని, భీమిలి నియోజకవర్గం లోని ప్రతి వార్డును ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసేందుకు నిరంతర చర్యలు చేపడుతున్నామన్నారు, 98 వ వార్డులో సుమారు రూ. 137.4 లక్షల వ్యయంతో మోడ్రన్ లైటింగ్ ను ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలకు చేరాలంటే క్రమశిక్షణ విద్య కావాలి



**విశాఖ సిటీ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** క్రమ శిక్షణ గల విద్యను నేర్చుకుంటేనే ఉన్నత శిఖరాలకు చెరగలమని ఐపిఎస్ అధికారి మోకా సత్తిబాబు పేర్కొన్నారు. ఎండాడలో ఉన్న అంబెద్కర్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (యాక్ట్స్ కాలేజ్) ను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. కళాశాల సెమినార్ హాల్లో విధ్యర్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్థి కష్టపడి చదవాలని అవకాశాలు వాటి అంతట అవిరావని కష్టపడి చదివితే అవే మన దగ్గరకు వస్తాయని అందుకు తన జీవితమే ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఇంటర్మీడియట్ చదివేటప్పుడు కాలేజీకి రోజు 11 కిలోమీటర్ల దూరం నడిచివెళ్ళేవాడినని ఆ తర్వాత సెకండ్ ఇయర్ లో స్కాలర్షిప్ డబ్బులతో సైకిల్ కొనుక్కున్నానని చెప్పారు. తను పేద కుటుంబం నుండి వచ్చానని బాబా సాహెబ్ అంబెద్కర్ దయవల్ల ఇప్పుడు ఉన్నత హోదా గల ఉద్యోగం లో వున్నానని చెప్పారు .విద్యార్థులు తమ తల్లిదండ్రులనే నిజమైన హీరోలుగా భావించాలని సూచించారు. వారు పడుతున్న కష్టాన్ని గుర్తించి మీరు కూడా మంచి ఉద్యోగాలలో స్థిరపడి వారికి ,కాలేజి కి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నేత్ర శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ తెన్నేటి జయరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిరంతరం చదువుతూ ఉండాలని ,కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉండాలని అలా అయితేనే ఈ పోటీ ప్రపంచంలో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. తాను రాసిన" విజయం కోసం పయనం " అనే పుస్తకాన్ని విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ బి.రాజారావు ,సెక్రటరీ జె.వి.ప్రభాకర రావు,వైస్ ప్రెసిడెంట్ గారా. సత్యనారాయణ, కాలేజి ప్రిన్సిపాల్ ఎం. పద్మారావు, వైస్ ప్రిన్సిపాల్ పి.అప్పల రాజు,లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్పాడ వెంకట రమణ ,కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగడ రాజారావు కు అభినందనలు



**ఆరిలోవ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పు నియోజకవర్గం 11వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముగడ రాజారావు కు "ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ "గా నియమితులైన సందర్భంగా 11వ వార్డ్ ముస్తఫా కాలనీ ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె. కలిశా, కమిటీ కమల్ భాష, యాసీన్ బాబా, జానీ, మీరా మొహద్దీన్, ఫిరోజ్, ఎం.డి.ఆలీ, ఎస్.కె. సర్దార్, షానూర్, వచ్చి ముగడ రాజారావు ని కలిసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి,ఇలాంటి మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**మెలియాపుట్టి, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ గ్రంథా లయాలకు వెళ్లి పుస్తకాలు చదివి సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రమేష్ బాబు, ఎంఈఓ లు. ఎస్ దేవేంద్రరావు, ఎం .పద్మనాభరావు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం మెలియాపుట్టి శాఖా గ్రంథాలయంలో వారు ప్రారంభించారు. ముందుగా బాలల దినోత్సవ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ...యువత ,విద్యార్థులు సెల్ ఫోన్లోకి అతుక్కుపోతున్నారని, దానివల్ల చెడు ప్రభావం జరుగు తుందన్నారు. పుస్తకపఠనం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుం దని, విజ్ఞానం కూడా సంపాదించుకోవచ్చని అన్నారు. గ్రంథా లయాధికారి అనురాధ విద్యార్థులతో గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ నెల 19వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని, 20వ తేదీన ముగింపు సభలో విద్యా ర్థులకు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. గ్రంథాలయంలో విలువైన పుస్తకాలు న్నాయని ..కానీ గ్రంథాలయంలో గల పుస్తకాలు వర్షానికి తడుస్తూ ఉన్నయని గ్రంథాలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని లైబ్రేరియన్ అనురాధ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ కుమార్, సహయాకురాలు హేమలత, పాఠకులు గణేశు, ప్రియాంక, ఆర్ స్వాతి, తదితరులు. పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**కోటబొమ్మాళి, నవంబరు 14, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఫుల్ అడిషనల్ సివిల్ జడ్జి కుమారి ఎం.రోషిణి ఆదేశాలు మేరకు కోటబొమ్మాళి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు అధ్యక్షతన బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు బహుమతులను పంపిణీచేశారు. మొదటి బహుమతి కుమారి పట్నాన కీర్తి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి కుమారి సైనా లావణ్య, తృతీయ బహుమతి కుమారి అనపన ధరణీ, కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయం. అలాగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు మిఠాయిలు మరియు కలములను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నెహ్రూని ముద్దుగా చాచా నెహ్రూ లేదా చాచాజీ అని పిలిచే ఆయన పుట్టినరోజున నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. నెహ్రూ పిల్లలను ఎంతో ప్రేమించేవారు కాబట్టి ఆయన పుట్టినరోజున బాలల దినోత్సవంగా నిర్వహిస్తారు అని తెలియజేసారు.

# ఏపీ అభివృద్ధిలో పెట్టుబడిదారుల భాగస్వామ్యం

**- ఏపీ యువతలో నైపుణ్యం పెంచి ఉద్యోగాలిస్తాం**

**- సీఎం చంద్రబాబు విజన్ అద్భుతం**

**- భాగస్వామ్య సదస్సులో పారిశ్రామిక వేత్తలు వెల్లడి**



**విశాఖ సిటీ, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖలో ప్రారంభమైన రెండు రోజుల భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న వివిధ ప్రముఖ సంస్థలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం తెచ్చిన పాలసీల గురించి మాట్లాడారు. అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందన్నారు. భారత దేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని కరణ్ అదానీ అభిప్రాయపడ్డారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ సంస్థ పనిచేస్తోందని వివరించారు. ఏపీ వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని స్పష్టం చేశారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏపీని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ కితాబిచ్చారు. ఇక జీఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లిఖార్జున రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఏపీలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని జీఎమ్మార్ అధినేత చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకో సిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామన్నారు. మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ సెంటర్ కూడా భోగాపురం ఎయిర్ పోర్టులో వస్తుందని జీఎమ్మార్ సంస్థ అధినేత ప్రకటించారు.

**సీబీఎన్ ఏర్పాటు చేసిన జినోమ్ వ్యాలీ నుంచే కోవిడ్ టీకాలు**

ఈ సదస్సులో పాల్గొన్న భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకువెళ్తోందన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని చెప్పారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతుందని అభిప్రాయపడ్డారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారన్నారు. అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సీన్ తయారు చేసి అందించిందని సుచిత్రా ఎల్లా వివరించారు. అలాగే

బజాజ్ ఫిన్ సర్వ్ చైర్మన్, ఎండీ సంజీవ్ బజాజ్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి గ్రోత్ ఇంజిన్‌లా ముందుందని అన్నారు. వెయ్యి కిలోమీటర్ల తీరం కలిగిన ఏపీ ట్రేడ్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌కు గేట్ వే గా ఉంటోందన్నారు. యువతకు అండగా ఉండేలా రాహుల్ బజాజ్ స్కిల్లింగ్ సెంటర్లు విజయవాడ, విశాఖ, రాజమండ్రి, శ్రీసిటీ, తిరుపతిలో ఏర్పాటు చేస్తామని సంజీవ్ బజాజ్ ప్రకటించారు. భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని అన్నారు. ఏపీ వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వెల్లడించారు. నౌకా నిర్మాణం, పర్యాటకం లాంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని చెప్పారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఏపీలో పనిచేస్తున్నామని... రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి వివరించారు. లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీ మాట్లాడుతూ ఏపీ ప్రజలు, ముఖ్యమంత్రి చంద్రబాబు కలలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని... రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో లులూ గ్రూప్ అత్యాధునిక మాల్స్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తోందని అలీ చెప్పారు.

# సిడార్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...

**భీమునిపట్నం, నవంబర్ 14, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం సిడార్ స్కూల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.పల్లవి ముందుగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజున బాలలదినోత్సవం వేడుకలుగా జరపుటకు గల ప్రాధాన్యాన్ని ఆమె విద్యార్థులకు వివరించారు. సిడార్ పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థుల మానసిక వికాసానికి ఆటలు పోటీలను ప్రాధాన్య ఇస్తారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి,విద్యార్థులను ఉపాధ్యాయ బృందం పాటలతో నృత్య ప్రదర్శనతో అలరింప చేశారు. ఆటల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిడర్ స్కూల్స్ పాఠశాల డైరెక్టర్ సెరీన్



వివేక కంటి మోహంతి , డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ సునీత కౌమన్, పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ప్రతిభకు కొదవ లేదు




**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

ఏపీలో ప్రతిభకు కొదవ లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారతదేశంలోని టైర్ –2 నగరాల్లో ఐటి, జిసిసిల ఏర్పాటు – ప్రతిబంధకాలు అధిగమిస్తున్నామా...ఈ వెబ్ సైట్ భ్రమలు కల్పిస్తున్నామా? అనే అంశంపై జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఫ్రైమస్ పార్టనర్స్ లిమిటెడ్ సిఇఓ నిలయవర్మ హెూస్ట్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఏపీనే ఎందుకు పరిగణనలోకి తీసుకోవాలన్న ప్రశ్నకు ఒకే ఒక కారణం ఉంది. ఇక్కడ ప్రతిభ ఉంది. రెండో ముఖ్య విషయం.. ఇతర ప్రధాన నగరాలతో పోలిస్తే.. విశాఖ ఖర్చు పరంగా పెద్ద ప్రయోజనం ఇస్తుంది. జీసీసీల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నాం. మూడో కారణం.. ఏపీలో ప్రతిభ మాత్రమే కాదు.. యువతను జీవితాంతం నేర్చుకునేలా చేసే మెకానిజాన్ని కూడా నిర్మిస్తున్నాం. రేపు నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించబోతున్నాం. ఈ తరహా ప్రాజెక్ట్ దేశంలోనే మొదటిది. స్కిల్ సెన్సెస్ కూడా చేయబోతున్నాం. కార్పెంటర్ నుండి ఏఐ ఇంజనీర్ వరకు ప్రతి ఒక్కరి స్కిల్స్‌ను అంచనా వేసి, వారి బలం, బలహీనతలను గుర్తించి, అనుకూలమైన స్కిల్ పార్ట్‌నర్లు వచ్చి వారికి సరైన శిక్షణ ఇవ్వడానికి ఒక వ్యవస్థని ఏర్పాటుచేస్తున్నాం. ఈ మూడు కారణాలు ఏపీనే ఎందుకు ఎంచుకోవాలి అనేందుకు నిదర్శనంగా నిలుస్తాయి.

**ఇది చరిత్ర సృష్టించే సమయం...**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా విధానం. వేగవంతమైన సౌకర్యాల కల్పన కోసం పెట్టుబడిదారులు ఏపీని ఎంచుకుంటారు. అందుకు మేం కూడా సిద్ధంగా ఉన్నాం. కార్పోరేట్లు ఎంత వేగంగా పనిచేస్తారో, దాని కంటే వేగంగా మేం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఇది చరిత్ర సృష్టించే సమయం. అందరం కలిసి రాష్ట్రంతో పాటు దేశం గర్వపడే విధంగా చేయాలి. ప్రస్తుతం విశాఖపట్నం కేవలం సముద్రతీర పారిశ్రామిక నగరంగానే కాకుండా భారతదేశ ప్రతిష్టాత్మక డిజిటల్ డెస్టినేషన్ గా తయారైంది. ఇప్పటికే ఆర్థిక సేవలు, ఆరోగ్య విశ్లేషణలు, ఇంజనీరింగ్ డిజైన్, ఏఐ ఆధారిత ప్రొడక్షన్ డెవలప్ మెంట్ వంటి విభాగాల్లో అనేక ప్రముఖ ఐటి, జిసిసి కార్యకలాపాలకు విశాఖనగరం వేదికగా నిలుస్తోంది.